VIJAYAWADA PHONE No 376

701269

* 6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టరు నెం. 203 A

విశాలాంధ్ర

విశాలాంధ్ర పత్రిక
చందా వివరాలు

	విజయవాడద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం ...	28 00 ...	30 00
ఆరు మాసాలు ...	14 00 ...	15 00
మూడు మాసాలు ..	7 00 ...	7 75
ఒక మాసం ...	2 40 ...	2 60

సంపుటి 12 | విజయవాడ • 29 ఆగస్టు 1962 • బుధవారం [సంచిక 144

గుణము [illegible]
లక్షలాదులు ఉపయోగించు
సాధారణము పాకెట్టు [illegible]
సంజీవి గూడు పంచపాది
I.D.L. ఆరోగ్యప్రదయుక్తమైనది: పంచసంకటహారిణి [illegible]
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
ఆల్‌మంత్రిన్ ≡ నరముల బలవర్ధక టానిక్
ఓజోన్ ≡ ఆరోగ్యమును వృద్ధిపరచును
బ్రింగామలక తైలము
సోల్ ఏజంట్లు: యునైటెడ్ కెమికల్స్, మదరాసు, హైదరాబాద్, విజయవాడ, [illegible]
మా స్టాకిస్టులుగా నుండుటకు మీ కిష్టమేనా ?

ప్రత్యేక రైల్వేమండలం ఏర్పర్చడానికి రైల్వేబోర్డు సమ్మతి?

ఆంధ్రప్రాంతం, మహారాష్ట్రలో మరికొంత భాగం కలిపి నిర్మించవచ్చునని వార్తలు

చిత్తూరు ఉపఎన్నికలో ఆచార్య రంగా గెల్పు

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ విశ్వనాధరెడ్డి మీద 1553 ఓట్ల మెజారిటీ

చిత్తూరు, ఆగస్టు 27

లోక్‌సభకు చిత్తూరు పార్లమెంటరీ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య యన్ జి రంగా గెలుపొందారు

ఆగస్టు 26వ తేదీన జరిగిన ఉపఎన్నికలో ఆచార్య రంగాకు, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ టి ఎన్ విశ్వనాథరెడ్డి కంటె 1553 ఓట్లు మెజారిటీ వచ్చింది.

ఆచార్య రంగాకు 1,82,209 ఓట్లు రాగా శ్రీ విశ్వనాధరెడ్డికి 1,80,656 ఓట్లు వచ్చాయి.

భారతదేశం రిపబ్లిక్‌గా అవతరించిన పిదప జరిగిన మూడు సాధారణ ఎన్నికలలోను గెలుచుకొన్న స్థానాన్ని కాంగ్రెసు ఇప్పుడు కోల్పోయింది.

గత ఎన్నికల్లో గెలిచిన శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ బీహారు గవర్నరుగా నియమితులైనందున ఆయన రాజీనామాతో యీ స్థానానికి ఉపఎన్నిక అవసరం వచ్చింది ~~ఆ నాటి ఎన్నికలలో తన సమీప స్వతంత్రపార్టీ~~ ప్రత్యర్థి డా॥ పి. వి. ఎల్. నారాయణ మీద శ్రీ అయ్యంగార్ దాదాపు 24,000 ఓట్ల మెజారిటీతో గెలిచారు

మదనపల్లి అసెంబ్లీ స్థానంలో ఓట్లు మాత్రమే యింకా లెక్కించవలసి వుండగా ఆచార్య రంగా 18,057 ఓట్ల మెజారిటీతో వున్నారు. మదనపల్లి ఓట్లనుకూడ లెక్కించిన తర్వాత స్వతంత్రపార్టీ ఓట్ల మెజారిటీ ఒక్కసారిగా దిగజారిపోయింది. మొత్తం మీద 10,658 ఓట్లు చెల్లనివి వున్నాయి

చిత్తూరు ఎన్నికల ఫలితాలపై శ్రీ రంగా వ్యాఖ్య

చిత్తూరు, ఆగస్టు 27

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల ఫలితాలకూ, భారత - చైనా సరిహద్దుపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికీ ముడిపెడుతూ శ్రీ రంగా నేడొక ప్రకటన చేశారు.

ఉపఎన్నికల్లో గెల్చిన స్వతంత్ర పార్టీ నాయకుడు ఎన్నికల ఫలితాలపై నేడొక ప్రకటన చేశారు. అందులో ఇలా వుంది

"ప్రజలకూ, ప్రభుత్వానికీ మధ్య జరిగిన ఈ ప్రకటనలో దేవుడు ప్రజల విజయానికి తోడ్పడ్డాడు

"ద్రవ్యోల్బణం లోటు బడ్జెట్ విధానం, విపరీతమైన పన్నుల విధింపు, ఇటీవలి భూమిశిస్తు హెచ్చింపు, చైనా దురాక్రమణయెడ భారత ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్బల రక్షణ, విదేశాంగ విధానాలు - వీటిన్నిటిపైన ప్రజలిచ్చిన ఈ హెచ్చరికను ప్రభుత్వం గమనించాలి."

అధికారంలోవున్న పార్టీపట్ల దాని దుష్పరిపాలనపట్ల, ప్రజలు తమ సంతృప్తినీ, అసహ్యాన్ని వ్యక్తీకరించకుండా అనేక రాష్ట్రాలలోని కాంగ్రెసు ప్రభుత్వాలూ, కేంద్ర ప్రభుత్వమూ బహు తెలివితో పెడుతున్న ఆటంకాలు చూస్తే నాకు విస్మయం కలుగుతున్నది

ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం యిటువంటి ప్రజాతంత్ర విరుద్ధమైన అక్రమమయిన పద్ధతులు వినియోగిస్తే మన ప్రజాస్వామ్య వ్యవస్థ యెన్నిరోజులు మనగలుగుతుందనే సంశయం నాకు కలుగుతూవుంది"

బ్రిటిష్ హయంలోలాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఎన్నికలలో ప్రజలపై విరుచుకుపడిందని శ్రీ రంగా అన్నారు.

రంగాకు సంజీవరెడ్డి అభినందనలు

హైదరాబాద్, ఆగస్టు 27

చిత్తూరు ఉపఎన్నికలలో శ్రీరంగా గెలారనే వార్త అందగానే పత్రికా విలేకరులు ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డిని కలుసుకొని ఫలితాలపై మీ అభిప్రాయమేమని ప్రశ్నించగా ఆయన "విజయం పొందినందుకు శ్రీ రంగాకు అభినందనలు తెలియజేయడం తప్ప నేను చెప్పేదేమీ లేదు" అని అన్నారు.

ఒక రాయల్ నేపాల్ ఏర్ లైన్స్ విమానం జాడ తెలియలేదు దీనికోసం వెదుకుతున్నారు.

లావోస్‌లో మిశ్రమ మంత్రివర్గానికి అధికారం దఖలు

వియంటియాన్, ఆగస్టు 27

లావోస్ ప్రధాని సౌవన్నాఫౌమా కొత్తగా ఏర్పాటు చేసిన మిశ్రమ ప్రభుత్వంలోని మంత్రులు బోనం మాజీ మంత్రివర్గ సభ్యులనుండి ఛార్జి పుచ్చుకొని తమ విధులను నిర్వర్తించడం ప్రారంభించారు

బోనోం మంత్రివర్గ సభ్యులు గత రెండు నెలలుగా తాత్కాలికంగా ఈ విధులను నిర్వర్తించేవారు. ఈమార్పుతో సౌవన్నాఫౌమా తను ఏర్పరచిన మిశ్రమ మంత్రివర్గాన్ని దేశంలో నిజమైన అధికారం చలాయించే సంస్థగా రూపొందించగలిగారు.

తాను రేపు లువాంగ్ ప్రబాంగ్‌కు వెళ్ళి లావోస్‌లోని రాజకీయ పరిస్థితిని రాజుకు నివేదిస్తాననీ, తమకు అనుకూలమైనరోజు వియంటియాన్‌కు వచ్చి మంత్రివర్గ సమావేశానికి అధ్యక్షత వహించవలసిందిగా రాజును అడుగుతాననీ సౌవన్నాఫౌమా నేడు విలేకరులతో అన్నారు.

అధికారం మిశ్రమ మంత్రివర్గానికి దఖలుపడినా, ప్రాంతీయ పాలనాధికారం మాత్రం ఆయా ప్రాంతాలలో ఏవర్గంవారి చేతిలో వున్నాయో వారే చలాయిస్తూ వుంటారు

అయితే నేటినుండి లావోస్‌లో జాతీయ ప్రభుత్వోద్యోగులు స్వేచ్ఛగా ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతానికి వెళ్ళవచ్చు.

దయచేసి ఆ అగాధంలోకి ఉరకండి



"ప్రణాళికా సంక్షోభం" తప్పించుకొడానికి ప్రభుత్వానికి అఖిలభారత వాణిజ్యమండలి చేసినసూచన

జీవితావసర వస్తువుల ధరలు నిరుటికంటే ఈయేడు పెరుగుదల

ప్రణాళికా వనరులపై చర్చను ముగిస్తూ లోక్ సభలో శ్రీ నందా ఒప్పుకోలు

న్యూఢిల్లీ, ఆగస్టు 27

మూడవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో వాడకపు వస్తువుల ధరలు కొద్దిగా తగ్గగా, యీ సంవత్సరం ఆగస్టు నెల ఆరంభంలో వాటి ధరలు బాగా పెరిగిన విషయం గమనించవలసి వుంటుందని ప్రణాళికా శాఖా మంత్రి శ్రీ నందా లోక్‌సభలో వనరులపై జరిగిన చర్చను ముగిస్తూ ప్రసంగించారు

మూడవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో టోకుధరలసూచి 3 పాయింట్ 6 శాతం పడిపోయింది కాని ఈ సంవత్సరం ఆగస్టు ప్రారంభంలో టోకుధరల సూచి 1?1 8 వద్ద నిలిచింది. గత సంవత్సరం అదే సమయంలో టోకుధరల సూచి 1 8 పాయింట్ 77వద్ద ఉంది. ఈ పెరుగుదలను ప్రభుత్వం, సభవారు గమనించక తప్పదు. బియ్యం, జొన్నలు, ఉపాహారాలు, పంచదార, బెల్లం వాడకపు వస్తువుల ధరలు వివిధ మోతాదుల్లో పెరిగాయి

విదేశ మారక పరిస్థితి ఇంకా చాలా సంవత్సరాలవరకు క్లిష్టంగానే ఉంటుంది. ఈ సమస్యను ఎదుర్కొనడానికి దిగుమతులను తగ్గించడం ఎగుమతులను పెంచడం లాంటి చర్యలను తీసుకోవాలి. ప్రపంచ వర్తకంలో అభివృద్ధి చెందిన దేశాలకు పెద్దవాటా ఉన్న మాట నిజమే అయినప్పటికీ, అభివృద్ధి పథంలో ఉన్న భారత దేశంవంటి దేశాల ఎగుమతులను పెంచనివ్వాలనే అభిప్రాయం క్రమంగా నెలకొంటూ ఉన్నది. కాని ఆచరణలో ఈ అభిప్రాయం ఫలితాల నివ్వడం లేదు.

ఎగుమతులను పెంచడానికి భారత ప్రభుత్వం చాలా ముఖ్యమైన నిర్ణయాలను చేసింది. ప్రభుత్వరంగం పరిశ్రమలన్నీ తమ ఉత్పత్తిలో కొంతభాగాన్ని ఎగుమతికి కేటాయించాలని ఆదేశించ

విదేశీ సహాయం

ప్రణాళికలు ఒకదానికంటే మరొకటి విదేశీసాయంపై యెక్కువగా ఆధారపడుతున్నాయని సభ్యులు చేసిన విమర్శను ప్రస్తావించి ఆయన ఇలా అన్నారు: "భారతదేశం బదులు చెల్లించగలదనే విషయాన్ని సభ్యులు విస్మరించరాదు. మూడవ ప్రణాళికలో పరిశ్రమలు, ఖనిజాలకు రెండవ ప్రణాళికలోకంటే అధికంగా కేటాయింపు జరిగింది. ఈ రెండు రంగాలలో

(మిగతా 6వ పేజీలో)

మన చిత్తూరు రాజస్తాన్ చిత్తోర్ మధ్య గందరగోళం

ఉప ఎన్నికల్లో పోస్టల్ అధికారుల పొరపాటు

చిత్తూరు, ఆగస్టు 27

ఇటీవల చిత్తూరు ఉప ఎన్నికలలో చిత్తూరు జిల్లా కలెక్టరుకు పంపించిన పోస్టల్ బ్యాలట్ పత్రాన్ని పోస్టల్ అధికారులు రాజస్తాన్‌లోని చిత్తోర్ (చితోర్ ఘడ్)కు పంపించారు.

అక్కడి నుండి అది ఆంధ్ర ప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా కలెక్టరుకు వచ్చింది. కాని, సకాలములో అందనందువల్ల ఆ బ్యాలట్ పత్రం నిరాకరింపబడింది.

ఈ విషయం జిల్లా కలెక్టరూ, ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసరూ అయిన శ్రీ బి కె రావు నేడు విలేకరులకు తెలియజేశారు.

రెండు బ్యాలట్ పెట్టెల్లో శ్రీ వెంకటేశ్వరుల చిత్రపటాలు దొరికాయి

బ్యాలట్ పత్రాన్ని లోపలికి తోయడానికై ఒక వోటరు తన సైకిల్ తాళం చెవిని వినియోగించగా పొరపాటున ఆ తాళం చెవి జారి బ్యాలట్ పత్రంతో పడిపోయింది. ఓట్ల లెక్కింపు సందర్భంలో ఆ ఓటరు వచ్చి తన తాళం చెవి తీసుకొని పోయారు.

మంగుళూరు, ఉడిపి మున్సిపల్ ఎన్నికలు

ఐక్యకూటమికి ద. కెనరాజిల్లా కమ్యూనిస్టు కమిటీ పిలుపు

మంగుళూరు, ఆగస్టు 28

రాబోయే మున్సిపల్ ఎన్నికలలో మంగుళూరు, ఉడిపి పట్టణాలకు సక్రమ పరిపాలన ఏర్పాటుచేయడానికీ, అదనపు పన్నుల భారం లేకుండా ప్రజలకు సౌకర్యాలు సమకూర్చడానికి, ఐక్యకూటమి నిర్మించేందుకుగాను దక్షిణ కెనరా జిల్లా కమ్యూనిస్టు కమిటీ, కాంగ్రెసు, తదితర అభ్యుదయభావాలు గల వ్యక్తులకు నేడొక విజ్ఞప్తి చేసింది.

ఐరాస సమస్యలపై గ్రోమికోతో యూథాంట్ చర్చలు

మాస్కో, ఆగస్టు 28

ఐరాస ప్రధాన కార్యదర్శి యుథాంట్ సోవియట్ విదేశాంగ మంత్రి గ్రోమికోతో నిన్న రెండు గంటలపాటు ఐరాస ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గూర్చి చర్చించారు.

బర్మా దౌత్య కార్యాలయంలో యుథాంట్ గౌరవార్థం జరిగిన విందులో విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్తూ "సోవియట్ ప్రధాని కృశ్చేవ్ వచ్చే ఐరాస సమావేశంలో పాల్గొనే అవకాశాలున్నవి లేనిదీ నేను గ్రోమికోను అడగలేదు"ని అన్నారు.

బెర్లిన్ సమస్యనుగూర్చిచర్చించారా అని ప్రశ్నించగా యుథాంట్ కొంత తటపటాయించి "లేదు" అని సమాధానమిచ్చారు.

చర్చలు స్నేహభావంతోను, ఫలప్రదంగాను జరిగాయని అన్నారు

అంతకుముందు యుథాంట్ సోవియట్ అధ్యక్షుడు బ్రెజ్నెవ్‌తో కలిసి మాట్లాడారు.

ఐరాస సంస్థలో తన భవిష్యత్తును గూర్చి చర్చించడానికి తాను మాస్కో రాలేదని యుథాంట్ కొందరు విలేకరుల ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

యుథాంట్ కార్యదర్శి పదవి గడువు వచ్చే ఏప్రిల్‌తో ముగుస్తుంది. ఆతరువాత ఆయన మళ్ళీ ఆ పదవికి పోటీచేసేది లేనిది తెలియదు. ఈ విషయం ఆయన యింకా నిర్ణయించుకో లేదని తెలుస్తున్నది.

మద్రాసు, బొంబాయిలనుండి ఆంధ్రప్రాంత రైల్వేరవాణా నిర్వహణ, సమన్వయం దుస్సాధ్యమని గుర్తింపు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 28

ఆంధ్రప్రదేశకు ప్రత్యేక రైల్వేమండలం ఏర్పాటుచేయాలని ఆంధ్ర ప్రజలు, ప్రభుత్వము చేస్తున్న అభ్యర్థనను రైల్వేబోర్డు అత్యంతశ్రద్ధతో పరిశీలించుతున్నదని, దీనికి ప్రధాన కేంద్రం ఎక్కడ అన్నది ఇంకా తేలకపోయినప్పటికీ ప్రత్యేక రైల్వే మండలం ఏర్పర్చడం మాత్రం ఖాయమనీ తెలుస్తూంది

అయితే ఈ ప్రత్యేక మండలం భాషా ప్రాతిపదికపై కాకపోయినప్పటి, రైల్వేల నిర్వహణ, సౌకర్యాల దృష్ట్యా మాత్రమే ఈ ఏర్పాటు చేస్తారనీ తెలుస్తూంది.

కొంతకాలంగా సెంట్రల్, సదరన్ రైల్వేలు తమ నిర్వహణ బాధ్యతలు ఏవిధంగా అతి క్లిష్టంగా తయారవుతున్నదీ, వివిధ రాష్ట్రాలకు విస్తరించి ఉన్న ఈ రెండు మండలాల అజమాయిషీ ఏవిధంగా కష్టతరం అవుతున్నదీ రైల్వేబోర్డుకు తెలుపుతూ వస్తున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో బొగ్గు, బియ్యం, మామిడిపళ్లు ఎగుమతి చేయడం ఏవిధంగా దుర్ఘటమవుతున్నదీ విజయవాడ, కాజీపేటలలో రవాణాకు తీవ్రఆటంకం ఏవిధంగా వాటిల్లుతున్నదీ తెలుపుతూ వచ్చారు. ఈ రవాణా సమస్యలను ~~మద్రాసునుండి కాని లేక బొంబాయి~~ నుండి కాని పరిష్కరించడం దాదాపు అవాస్తవికం అవుతూంది. సమన్వయపరచడం దుస్సాధ్యమవుతూంది.

ఈ అన్ని కారణాలదృష్ట్యానే ఇటీవల కేంద్ర రైల్వే మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ పార్లమెంటులో మాట్లాడుతూ ప్రస్తుత రైల్వే మండలాల పునర్వ్యవస్థీకరణకు తాను విముఖుణ్ణి కానని ప్రకటించినట్లు భావించబడుతూంది

అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రైల్వే మంత్రి చేసిన ఈ ప్రకటనను పురస్కరించుకొని తన కోర్కెను మరింతబలంగా చెప్పకపోతే, ఈ ప్రత్యేక రైల్వేమండల నిర్మాణం మందకొడిగా జరగవచ్చు.

సికింద్రాబాద్ ప్రధాన కార్యస్థానంగా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రాంతం, మరికొంత మహారాష్ట్ర ప్రాంతం కలిపి ఈ రైల్వే మండలాన్నిగా ఏర్పాటు చేయవచ్చునని భావించుతున్నారు. ప్రధాన కేంద్రం విశాఖపట్నంలో నెలకొల్పేయోచనకూడా ఒకటి ఉన్నట్లు కనబడుతూంది. ప్రధాన కేంద్రం ఎక్కడ అనే విషయం ఇంకా అప్పుడే నిర్ధారణ కానప్పటికీ, ప్రత్యేక రైల్వే మండలం ఆంధ్రకుమాత్రం ఏర్పరచబడం ~~ఖాయమని భావించబడుతున్నది.~~

తూర్పు పశ్చిమ పాకిస్తాన్ల మధ్య రైలు ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో భారతదేశం జాప్యం చేస్తున్నదని పాకిస్తాన్ మంత్రి అబ్దుల్ సబీర్ ఆరోపించారు

మద్రాసు మేయరు, డిప్యూటీ మేయర్లకు శిక్ష

ద్రవిడమున్నేట్రకజగం ఆందోళన సందర్భంగా

మద్రాసు, ఆగస్టు 28

మద్రాసు మేయర్ శ్రీ కుబేలర్, డిప్యూటీ మేయరు శ్రీ వేదాచలంలకు నేడు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ మూడు నెలల విడి ఖైదు విధించారు. జూలై 19న అధిక ధరలకు వ్యతిరేకంగా ద్రవిడ మున్నేట్రకజగం సాగించిన ఆందోళనలో వీరు పాల్గొన్నారు. ఇదే సందర్భంలో పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. శివశంకరన్‌కు, శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి ఆర్ నెడుంచెళియన్‌కు, మరి ముగ్గురు డి.యం.కె. శాసనసభ్యులకు మూడేసి నెలలవిడిఖైదు శిక్షవిధించారు.

రాజకీయ బ్యూరో

ఆల్జీరియా, ఆగస్టు 28

ఆల్జీరియా రాజకీయ బ్యూరోకు, ఆల్జీరియాలోని నాల్గవమండల సైనికాధికారులకు మధ్య వచ్చిన వివాదంలో రాజకీయ బ్యూరోను బలపరుస్తూ ఆల్జీరియా కమ్యూనిస్టుపార్టీ నేడొక ప్రకటన చేసింది.



వర్జీనియా పొగాకు విదేశ సరకు, నర్వరా భారత దేశంలోకి దిగుమతి చేయబడుచున్నది అని సామాన్యంగా నమ్మకం. వర్జీనియా దిగుమతి చేయబడుచున్న పొగాకు కాదు అనుకూల భూసారమున్న శీతోష్ణ స్థితియున్న గలదోట్ల పండించబడే వేరే రకపు పొగాకు. విదేశ సిగరెట్ నిర్మాతల వల్ల భారతీయ వర్జీనియా పొగాకు అపారంగా ఎగుమతి చేయబడుచుండు అను ఇట్టి భారతదేశం అత్యుత్తమ రకమును పండించు తున్నదని ఋజువగుచున్నది

వర్జీనియా దిగుమతైన పొగాకు కాదు !

స్థాపితం-57
భారతదేశమందు
ఇట్టి పరిశ్రమల్లో
గొప్ప జాతీయ సంస్థ

పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్మువరకూ మంచిది

GT 706-A TEL
Greens Advtg

విశాలాంధ్ర

చిత్తూరు ఉప ఎన్నిక

చిత్తూరులో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి పరాజయం చెందగా స్వతంత్రపార్టీ నాయకుడు ఆచార్య రంగా విజయం పొందారు

కాంగ్రెసు లోపలా వెలుపలా వున్న అభ్యుదయ కాముకులకు ఇది ఓటమి కాగా కరడుగట్టిన అభివృద్ధి నిరోధక విధానాలకు ప్రాతినిధ్యం వహించిన ఆచార్య రంగా గెలవడం యీ ఎన్నికలో విశేషం అయినా ఆచార్యరంగా విజయాన్ని అభివృద్ధినిరోధక విధానాలకు ప్రజల ఆమోదంగా భావించడం పొరపాటు కాంగ్రెసు ప్రభుత్వమంటే ప్రజలో నానాట ప్రబలుతున్న వ్యతిరేకతకు ఇది సూచన

కాంగ్రెసు అభ్యర్థిని కమ్యూనిస్టుపార్టీ బలపరిచినమాట వాస్తవం మొత్తం 7 శాసనసభా నియోజక వర్గాలలోనూ కమ్యూనిసు అభ్యర్థులు సాధారణ ఎన్నికల్లో నెగ్గినదిమదనపల్లి, కుప్పం నియోజక వర్గాల్లోనే ఇప్పుడు కాంగ్రెసు అభ్యర్థి మెజారిటీ సాధించిన 3 నియోజకవర్గాలలో యీ రెండూ వున్నాయి గత సాధారణ ఎన్నికలో కమ్యూనిస్టుపార్టీ ఇక్కడ పోటీ చేసినది యీ రెండు నియోజక వర్గాల్లో కనుక, కమ్యూనిస్టుపార్టీకి యీ నియోజకవర్గం మొత్తంలో వున్న పలుకుబడి పరిమితమైనదే కాని యీ రెండు నియోజక వర్గాలలోనూ గతంలో కాంగ్రెసు-కమ్యూనిస్టు అభ్యర్థుల మధ్యనే ప్రధానంగా పోటీ జరిగింది కాంగ్రెసు-కమ్యూనిస్టు అభ్యర్థులకు మొత్తంగా యీరెండు శాసనసభా నియోజక వర్గాలలోనూ వచ్చిన ఓట్లు 65 వేలు కాగా అప్పుడు స్వతంత్ర పార్టీ అభ్యర్థులకు వచ్చిన ఓట్లు 6 వేల 300 మాత్రమే స్వతంత్ర పార్టీ కంటే ఆనాడు కాంగ్రెసు-కమ్యూనిస్టు పార్టీలకు 58 వేలకు పైగాఎక్కువఓట్లువచ్చాయి కాని యీనాడు ఆ నియోజక వర్గాలలో కాంగ్రెసు అభ్యర్థికి వచ్చిన మెజారిటీ 15 వేల వరకూ మాత్రమే

తవనంపల్లి నియోజక వర్గంలో స్వతంత్రపార్టీ అభ్యర్థికి ఆనాడు 7 వేలు మెజారిటీరాగా ఇప్పుడు అక్కడ కొద్దిగా కాంగెను అభ్యర్థికి మెజారిటీవచ్చింది కాంగ్రెసు అభ్యర్థి గెలిచిన పలమనేరు నియోజక వర్గంలో ఇప్పుడు ఆచార్య రంగాకు 13 వేల ఓట్లు అధికంగా వచ్చాయి అయితే అప్పుడు కాంగ్రెసు అభ్యర్థికి మొత్తం వచ్చినవి 11 వేల 700 మాత్రమే కాగా, 13000 కు పైగా ఓట్లు ప్రత్యర్థులు, 4 గురి మధ్య చీలాయి అందువల్లనే ఆనాడు కాంగ్రెసుకు విజయం లభించింది

ఏమైనా గతసాధారణ ఎన్నికల్లో యీలోక్‌సభా స్థానంలో గల 7 శాసనసభా నియోజక వర్గాల్లోనూ కాంగ్రెసుకూ కమ్యూనిస్టు పార్టీకి కలిపి స్వతంత్రపార్టీ అభ్యర్థులూ తదితరులూ కలిసి సంపాదించిన ఓట్లకంటె 36 వేల ఓట్లు అదనంగా వచ్చాయి అప్పుడు లోకసభా స్థానానికి పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థికి స్వతంత్రపార్టీ అభ్యర్థి మీద 24 వేల మెజారిటీ వచ్చింది కాగా ఇప్పుడు కాంగ్రెసు అభ్యర్థికంటె స్వతంత్ర పార్టీ అభ్యర్థికి 1500 ఓట్ల మెజారిటీ వచ్చింది

కాంగ్రెసు అభ్యర్థి ఓటమికి ప్రధాన కారణం కాంగ్రెసు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్లో ప్రబలుతున్న అసంతృప్తే జరిగిన పోటీ లోకసభా స్థానానికే అయినా అక్కడ ప్రభుత్వ విదేశాంగ విధానంగాని, దేశీయ విధానాలు గాని ప్రాముఖ్యతకు రాలేదు ప్రధానంగా ప్రజల నెదుర్కొంటున్నయీతిబాధలూ, ముఖ్యంగా యీమధ్య అదనపు శిస్తు చట్టాన్ని కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలపై రుద్దడం కాంగ్రెసు యెడ ప్రజలకు మరింత విముఖత కలగడానికి కారణమైనాయి

ఈ పరిస్థితిని అభివృద్ధి నిరోధకశక్తులు బాగా వినియోగించుకో కలిగాయి. అభ్యుదయ శక్తులు బలహీనంగా వున్న కారణాన స్వతంత్రపార్టీ అభివృద్ధి నిరోధక వైఖరిని అవి తగినంతగా ప్రజల్లో విదితం చేయలేకపోయాయి

స్వతంత్రపార్టీ ప్రచారం అనేక విధాలుగా అభ్యంతకరమైన ధోరణిలో సాగగా కాంగ్రెసు పార్టీ ప్రచారం కూడా కొన్ని సందర్భాల్లో అటువంటి అభ్యంతరకరమైన ధోరణినేసాగింది ముఖ్యమంత్రి వెనకటి రాజధాని రగడను ప్రచారంలోకి తెచ్చి రాయలసీమ తత్వాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నించడం శోచనీయం అలాగేమంత్రుల పర్యటనలు, వాగ్దానాలూ జోరుగా సాగిపోయాయి అదనపు శిస్తుబిలువల్ల 'రాయలసీమలో రైతులకు అసలు శిస్తులు పెరగవు సరికదా రూపాయికి పావలా వంతున తగ్గుతాయని' కాంగ్రెసుపార్టీ కరపత్రం వేయడం మరీ ఆశ్చర్యకరమైన అసత్య ప్రచారం

ప్రజలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చకుండా ఎన్ని కుయుక్తులను అనుసరించినా పరిస్థితులు దిగజారక తప్పవని, ప్రమాదం హెచ్చక తీరదనీ యీ అనుభవం చాటిచెబుతోంది

కాంగ్రెసులో నున్న అభ్యుదయ వాదులు అభివృద్ధికరమైన విధానాలకోసం కాంగ్రెసు లోపల పోరాడి వాటిని నెగ్గించుకునేందుకు తీవ్రప్రయత్నం చేయక పోతే కాంగ్రెసు ప్రతిష్ఠను వారేమాత్రం కాపాడ జాలరని కూడా యీ ఎన్నికల వల్ల విదితమవుతోంది

సాధారణ ఎన్నికల అనంతరం దక్షిణాదిని లోక్‌సభా నియోజక వర్గాలైన తిరుచంగోడులోనూ, చిత్తూరులోనూ ఉప ఎన్నికలు జరిగాయి ఈరెండింటా కాంగ్రెసే గతంలో నెగ్గింది ఆ గెలిచిన డాక్టర్ సుబ్బరాయనూ, శ్రీ అనంతశయనం అయ్యంగారూ గవర్నరు పదవులు పొందడంవల్ల యీ ఉప ఎన్నికలు వచ్చాయి ఈరెండింటా కాంగ్రెసు అభ్యర్థులు ఓడి పోగా ఒకచోట ద్రవిడమున్నేట్రకజగం, మరొకచోట స్వతంత్ర పార్టీ గెలుపొందాయి

కాంగ్రెసు తన అభివృద్ధి నిరోధక విధానాలను మార్చుకోకుండా వున్నందున ప్రజల్లోవచ్చిన అసంతృప్తిని అభివృద్ధి నిరోధకశక్తులు ఏవిధంగా వినియోగించుకుంటున్నాయో, పరిస్థితులెలా ప్రమాదకరమైనధోరణికి దిగజారుతున్నాయో ఈ ఎన్నికల ఫలితాలు రుజువు చేస్తున్నాయి

ఒక్క కమ్యూనిస్టుపార్టీయే గాక, కాంగ్రెసు లోపలా వెలుపలా, ఇతర పార్టీల్లోనూ వున్న అభ్యుదయ కాముకులు, సోషలిస్టు భావాలు కలవారూ అందరూ ఐక్యమై ప్రజలను అభ్యుదయ పంథా వైపు సమీకరించడానికీ, సంఘటిత పరచడానికీ ఎంతగా పూనుకోవాలో ఈ ఉప ఎన్నికల ఫలితాల వల్ల విదితమవుతోంది కాంగ్రెసు అనుసరించే ప్రజావ్యతిరేక విధానాలకు ప్రతికూలంగా ప్రజలను సమీకరించి, పోరాడి, ఆ విధానాలను మార్పించుకోవలసిన అవసరాన్ని యీ ఫలితాలు గుర్తింపుకు తెస్తున్నాయి

కేరళ మునిసిపల్ ఎన్నికలు

కాలికట్, ఆగస్టు 27

45 గురు సభ్యులుగల కాలికట్ మునిసిపల్ ఎన్నికలలో 188 మంది పోటీ చేయడానికి ఈ నాడు నామినేషన్లు దాఖలుచేశారు. ఇందులో ఒకరు ప్రస్తుత సభ్యురాలుకూడా ఉన్నారు

ఐక్యకూటమికి చెందిన కాంగ్రెసు, కమ్యూనిస్టు, ముస్లింలీగు సభ్యులంతా ఇండిపెండెంట్లుగా నామినేషన్లు వేశారు.

ఈ 29 న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది.

ఎర్నాకులం మున్సిపల్ కౌన్సిల్ కు గల 36 సీట్లకూ కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తున్నది

ముస్లింలీగ్ రెండు స్థానాలకు పోటీ చేస్తున్నట్టు స్థానిక శాఖ కార్యదర్శి ప్రకటించారు.

పాకిస్తాన్‌లో రైల్వే కార్మికయూనియన్ నాయకుడు అబ్దుల్ గఫార్ ఖాన్ నిరాహారదీక్ష సాగిస్తున్నారు. ఈయనకు సానుభూతి తెలియజేస్తూ ఆమరణ నిరాహార దీక్ష సాగిస్తామని రైల్వే కార్మికుల బాధ్యులు కొంతమంది ప్రకటించారు.

ప్రభుత్వ ఋణాలు

రచన:

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, యం. యల్. ఏ

భారత దేశాభివృద్ధికి రు.11,800 కోట్లవ్యయ అంచనాతో మూడవప్రణాళికను కేంద్ర ప్రభుత్వ ప్లానింగు కమిషను తయారు చేసింది ఈ 11800 కోట్ల వ్యయంలోనూ, నేషనల్ డెవలప్‌మెంటు కౌన్సిలు 1961 జనవరిలో ద్రవ్య వసతులు ఈ క్రింది విధంగా వుంటవని అంచనా వేశారు.

	ఆధారాలు	కేంద్రం	రాష్ట్రాలు	మొత్తం
1	1960-61 పన్నులమేరకు (కోట్లలో)	433	[illegible]	421
2.	రైల్వే విరాళాలు	71	—	71
3	ప్రభుత్వ సంస్థల నిధులు	300	149	449
4.	ప్రజలనుండి ఋణాలు	500	350	850
5	పొదుపు ఉద్యమం	208	377	585
6	ప్రావిడెంటు ఫండులు	170	79	249
7	ఉక్కు సమనిధి	160	—	160
8	ప్లానేతర పెట్టుబడులనిల్వలు	441	233	208
9	అదనపు పన్నులు, ప్రభుత్వ సంస్థల ఆదాయాల పెంపువల్ల	1100	610	1710
10.	విదేశీ సహాయంలో బడ్జెటుల ఆదా	2200	—	2200
11	లోటు బడ్జెటు	524	26	550
	మొత్తం	6107	1347	7458

మొదటి సంవత్సరం కొంత నడిచింది ఎన్నికలు అయిన తర్వాత ప్లాను రెండవ సంవత్సరంలో దాదాపు అన్ని రాష్ట్రాలూ పన్నుల్ని రెండింతలు పెంచి వేశాయి అన్ని రాష్ట్రాలలోనూ ఇవి ప్రజల ఆందోళనకు గురిఅయినవి ఇక పన్నుల తర్వాత వివిధ రాష్ట్రాలు ఈ విధంగా ఋణాలు ప్రకటించాయి.

రాజ్యం	[illegible]	[illegible]
ఆంధ్రప్రదేశ్	10	99 50
అస్సాం	3	99 50
బీహార్	4	99 50
గుజరాత్	6	100 00
కేరళ	4	99 50
మద్రాసు	12	99 75
మహారాష్ట్ర	12½	100.00
మైసూరు	6	99 75
ఒరిస్సా	7	99 50
రాజస్థాన్	4½	99 50
ఉత్తరప్రదేశ్	9	99 75
పశ్చిమబెంగాల్	7	99 75
పంజాబు	3½	99 50
మధ్యప్రదేశ్	5	99 50

మొత్తం రు 92½ కోట్లుగావున్న ఈ ఋణాలకు ఇదివరకటికన్న అధికంగా సంవత్సరానికి నూటికి నాలుగున్నర వడ్డీ నిర్ణయించా[రు]. ఈ వడ్డీ అధికమే అనవలసి వుంటుంది. ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ ప్రకటించిన ఋణాల వడ్డీ ఈ క్రింది విధంగా వుంది.

ఆంధ్రఋణాలు (లక్షలు)

గడువు సం॥	మొత్తం	వడ్డీశాతం
1965	250 00	4
1967	500.16	4
1968	656 15	4
19 9	935 51	4
1970	548.92	4½
—	900 00	4½
1974 నాటిది	1000.00	4½

అంతేకాకుండా ఋణం మొత్తం గుజరాత్, మహారాష్ట్రలు నూటికి నూరు ప్రకటించగా, పశ్చిమ బెంగాలు, ఉత్తరప్రదేశ్, మైసూరు, మద్రాసులు అసలు విలువలో నూటికి 25 నయాపైసలు తగ్గించుకొన్నవి ఇక ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, కేరళ, మధ్యప్రదేశ్, ఒరిస్సా, పంజాబు, రాజస్థాన్‌లు నూటికి 50 నయాపైసలు తగ్గించుకొన్నాయి ఇంత పెద్ద మొత్తం వడ్డీరేటు యివ్వడం యిదే ప్రథమం. వడ్డీరేటు అన్ని రాష్ట్రాలకు ఒకటిగానే వుండడంవల్ల మార్కెటు పోటీలో అంత పెద్దతేడా కనిపించకపోయినా తగ్గించుకున్న 25 నయాపైసలు, 50 నయాపైసలు ధనం దాచుకునే పెద్ద వ్యాపారులకు మంచి అవకాశం పెద్ద వడ్డీలు లభించని వారికి ఇది మంచిఅవకాశం ఈఋణాల వసూలు ఈ నెల (ఆగస్టు) 27వ తేదీతో ప్రారంభం అయి సెప్టెంబరు 1వ తేదీతో ముగింపు చేయబడతవి ఈ పైన ప్రకటించిన మొత్తాలు కాకుండా వచ్చిన దరఖాస్తుల నుండి నూటికి పది వంతులవరకు అధికంగా తీసుకొనే హక్కు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వుంచుకున్నాయి

ఈ ఋణాలసంగతిరిజర్వుబ్యాంకుకు తెలియజేసి కేంద్రప్రభుత్వం అనుమతి పొంది రాష్ట్రప్రభుత్వాలే ప్రకటించినవి.

ఈ ఋణంపేరు "4½ శాతం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఋణం 1974 99రూపాయల 50 నయాపైసలకే ఇవ్వబడునని, ఈ ఋణంవల్ల వచ్చే మొత్తాలు ఆంధ్రప్రదేశ్‌లోని తృతీయ పంచవర్ష ప్రణాళికలలో చేర్చబడిన అభివృద్ధి ప్రణాళికలకు అందు ముఖ్యంగా పెట్టుబడి స్వభావంగల వాటికి వ్యయంచేయబడునని ప్రకటించారు. ఈ ఋణం ఆంధ్రప్రదేశ్ (కన్‌సాలిడేటెడ్‌ఫండు) ద్రవ్యనిధి (సంచితనిధి) భారత రాజ్యాంగం 293 (1) సూత్రం ననుసరించి హామీగా యివ్వబడిందని, 293 (3) ఉపసూత్రాన్ని అనుసరించి కేంద్రప్రభుత్వం నుండి అంగీకారం పొందబడిందని, అదనంగా నూటికి పది వంతులు అంటే మొత్తం 11 కోట్ల వరకు ప్రజలనుండి తీసుకోబడుతుందని తెలియబరారు. ఈ ఋణం 12 సంవత్సరాలు అమలులో వుంటుందని అంటే 1974 సంవత్సరం ఆగస్టు 27వ తేదీకి తిరిగి చెల్లించబడుతుందనీ అన్నారు.

ఈ ఋణపత్రాలు అమ్మకం చేసే ఏజెంటులకు కమీషన్ క్రింద నూరు రూపాయల విలువకు ఒక అణా లేక ఆరు నయాపైసలు యిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ తృతీయ పంచవర్ష ప్రణాళికకు అవసరమైన ఆర్థిక వనరులు ఈవిధంగా చూపబడ్డాయి.

ఆంధ్రప్రదేశ్ ద్రవ్యాదారాలు

ఆధారం	([illegible])
1960-61 రేటులోపన్నులు	14 40
ప్రజలనుండి ఋణాలు	40 00
చిన్న మొత్తాల పొదుపులు	17 50
హామీ లేని అప్పులు	3 80
ఇతర పెట్టుబళ్ళనుండి ...	29 81
ప్రభుత్వ సంస్థలవల్ల అదనపు ఆదా	6 20
అదనపు పన్నులు	30 00
మొత్తం	89 60
కే: కోట్లు	90 00

రు 200 కోట్ల ప్లాను, కేంద్రం వత్తిడిచేస్తే చివరకు [illegible] సాధించుకుంటూమన్న 105 కోట్లను ఇప్పుడు 90కోట్లకే దిగజారినట్లు కన్పడుతోంది మరి మిగతా విషయంలో కేంద్రం మూకీభావం వహించింది. ఈపై మొత్తాలలో ప్రజలనుండి ఋణాలు ప్రకటిస్తామన్నారు. అన్నమాట నిలుపుకున్నారు

ఆర్థిక మంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి మద్రాసు నగరంలో మన ఋణాలకు సహాయం చేయవలసిందిగా అభ్యర్థించారు మనీ మార్కెట్టులో ఇప్పుడు డబ్బు కొల్లలుకొల్లలుగా వుందనీ, బ్యాంకులు [illegible] అప్పుగా యిచ్చుకొనే డబ్బు వడ్డీరేటు 1½ శాతంనుండి ½ శాతంకు తగ్గిపోవడమే ఇందుకు తార్కాణమని, కాబట్టి ఆంధ్ర ప్రభుత్వ ఋణం వసూలు విషయంలో అనుమానమేమీ లేదని సెంట్రల్ బ్యాంకు ఏజంటు శ్రీ డి యస్ శాస్త్రిగారు, అక్కడి పారిశ్రామికుల తరఫున శ్రీ [illegible] గారు.

ఆంధ్రప్రదేశ్‌లో మద్రాసు ఋణంవలె రు 100కి 100 లు చెల్లించవలసిన అవసరం లేకుండా 50 నయాపైసలు రాయితీ కూడా యిందుకు చాలా సహాయపడుతుంది ఈ సంవత్సరం ఋణాలపై వడ్డీ 4½ శాతం కావడం ధనం నిల్వ వుంచుకొని యెక్కడ దాచుదామని వీధివీధి తిరిగే వారికి చాలా ప్రోత్సాహకరంగావుంది.

అంతటితో సరిపుచుకుంటే మంచిదే కాని గ్రామాలలో, బస్తీలలో ఈనాడు జరుగుతున్నది, ఇందుకు చాలా వ్యతిరేకం. రెవెన్యూ బోర్డు నైజామునుండి, సేల్సుటాక్సు ఆఫీసరు వరకూ అన్నిరకాల ప్రభుత్వాధికారులకు ఋణాలు వసూలు చేయమని తాకీదులు పంపబడ్డాయి. వారింతా తమ పలుకుబడిని వుపయోగించి ఋణం పూర్తి చేయించి 27వ తేదీకల్లా 10 కోట్లు వసూలు చేయాలని హుకుం జారీ చేశా[రు]. తాహసుదార్లు వారిని బలవంతం చేసి రైతుల నా బ్యాంకులు ప్రామిసరీనోట్లు కొనక్కొ చేటట్టు చేయడం న్యాయమే. కాని గ్రామమునుల బద్దకపోయి, మీరు రెటూ యివి కొనలేరు కనుక మరికొంత కమిషను మీద బ్యాంకులకూ వ్యాపారస్థులకూ ఋణపత్రాలు అమ్మి పెడతామంటున్నారు. ఆ లేదంటే తేడా మొత్తాలు మీరు యిచ్చే యేబాధా లేకుండా పోతుందని వసూలు చేస్తున్నారు ఏ అధికారికి ఆ అధికారికి కోటా. అందుచే ఒక ఆసామిపై అనేక మంది అధికారుల పలుకుబడి తిప్పడంలేదు ఇందులో ఎవరికి ఎంత యివ్వాలని మరల అధికారులలో పోటీ. సేల్సుటాక్సు ఆఫీసరు వ్యాపారస్థులకు ముఖ్యం రైతులకు తహశీలుదారు ముఖ్యం ఋణాలు, కొత్తుల సబ్సిడీలు అవసరమైనవారికి బి. డి. వోలు ముఖ్యం. ఇందులో ఎవరిని కాదనేటట్లు? ఎవరికి ఎక్కువ యిచ్చేటట్లు?

రెండు నెలలు అయినా కాలేదు 8 కోట్ల కిస్తుల బకాయిలుంటె గోడ్లూడగొట్టి వసూలుచేశారు. ముఖ్యంగా యీ వాడు రైతాంగం వద్ద, చిన్న కారు జనం వద్ద వడ్డీ లేకుండా వసూలుచేసి బస్తీలలోనున్న వ్యాపారులకు యిచ్చి వారికి మరింత లాభం చేకూర్చే పద్ధతిలో బ్యాంకులను బతిమిలాడి వారిచేత కొనిపించి రైతులవద్ద వసూలు చేసింది జమకట్టడం న్యాయం కాదు.

ఒక్క గుంటూరుజిల్లాను తీసుకోండి. రెండు నెలల క్రితం వసూలుచేయబడిన రెవిన్యూ బకాయిలలో ఒక గుంటూరు జిల్లానుండే ఒకకోటి ఏబది లక్షలు వసూలు జరిగింది. ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించిన 10 కోట్ల ఋణంలో గుంటూరుజిల్లా కోటా ఒక కోటి ఏబది లక్షలుగా ప్రభుత్వం తాకీదు పంపింది. అవకాశం వున్నంతవరకు బాండులు కొనమనడం సబబే కాని ఊరూరా ప్రతి అధికారి తోచినంత వసూలు చేసి బస్తీవ్యాపారులకు అంటకట్టడం బ్యాంకులకు ముట్టచెప్పడం ఏమినీతి? (సశేషం)

స్వేచ్ఛగా ప్రొఫెసర్ హాల్డేన్ పరిశోధనలు

ఒరిస్సా ప్రభుత్వంతో ఒప్పందం

భువనేశ్వర్, ఆగస్టు 27

సుప్రసిద్ధ పరిశోధకుడు ప్రొఫెసర్ హాల్డేన్ ఒరిస్సా ప్రభుత్వ జనశాస్త్ర జీవశాస్త్ర పరిశోధనాలయంలో పరిశోధనలు జరపడానికి ఒప్పందం కుదిరింది. హాల్డేన్ ఈ పరిశోధనాలయ డైరెక్టరుగా ఉంటారు.

హాల్డేన్ పరిశోధనలలో ఎవరి జోక్యమూ ఉండదు పరిపూర్ణ స్వేచ్ఛ ఉంటుంది

అయిదు సంవత్సరాల కాలం ఈ పరిశోధనలు సాగుతాయి నెలకు వెయ్యి రూపాయలు హాల్డేన్ తీసుకుంటారు హాల్డేన్ సతీమణికి మరో వెయ్యిరూపాయలు ఎలవెన్సు యిస్తారు. ఆఫీసు సిబ్బందికి పరిశోధకుల జట్టుకు నెలకు రు 4,[illegible] యిస్తారు

గృహవసతి, లేబొరేటరీ సౌకర్యాలు కూడా కలిస్తారు

రాష్ట్ర ప్రభుత్వ వెటర్నరీ, పశుపోషణ కళాశాలలో హాల్డేన్, సంవత్సరానికి 30 ఉపన్యాసాలు యిస్తారు. ఆయన సిబ్బందిలోని పరిశోధకులు కూడా ఉపన్యాసాలు యిస్తారు.

వివాదం ఏదైనా వస్తే రాష్ట్ర ముఖ్యమంత్రినిర్ణయం తుది నిర్ణయం.

రాజ్యసభ విశేషాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 27

హిందూస్థాన్ మెషిన్ టూల్స్ ఫ్యాక్టరీలో ఉత్పత్తయ్యే మిల్లింగ్ మెషీనులూ, తితర సున్నిత పరికరాలు అమెరికాకు ఎగుమతి చేయడానికి యెంతవరకు అవకాశాలున్నాయో ఆ ఫ్యాక్టరీ పరిశీలిస్తున్నదని కేంద్ర ప్రభుత్వ భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం, ఈనాడు రాజ్యసభలో శ్రీ సూర్జిత్ సింగ్ [illegible] ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ఈ ఫ్యాక్టరీ ఇప్పటికి 21 మిల్లింగ్ యంత్రాలు, 26 సున్నిత పరికరాలను పశ్చిమ జర్మనీకి ఎగుమతి చేసిందని, స్విట్జర్లాండుకుకూడా ఎగుమతి చేయడానికి అన్ని ఏర్పాట్లు జరిగినాయని కూడా ఆయన తెలియజేశారు.

ఈ ఫ్యాక్టరీలో తయారయ్యే పరికరాలధరలు, మనం దిగుమతి చేసుకొనే ఇదే రకపు పరికరాల దిగుమతి ధరలకంటె 10 నుంచి 20 శాతం దాకా తక్కువగా ఉంటున్నాయనీ, అంచేత మన పరికరాల ధరలను తగ్గించవలసిన అవసరం తమకు కనిపించటంలేదనీ శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

పాకిస్తానీల అక్రమ ప్రవేశం

1961-62 లో తూర్పు పాకిస్తాన్ నుంచి మొత్తం 11,371 మంది పాకిస్తానీలు అస్సాం, పశ్చిమ బెంగాలు, త్రిపుర, మణిపూర్లలో అక్రమంగా ప్రవేశించినట్టుగా, కేంద్ర ప్రభుత్వ దేశీయ వ్యవహారాల సహాయ మంత్రి బి. యస్. దాతార్ ఈనాడు రాజ్యసభలో చెప్పారు.

ఈ అక్రమప్రవేశం నిరోధించడం కోసం కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటున్నదని కూడా ఆయన అన్నారు

దేశ విభజన సమయంలో అస్సాం రాష్ట్రం విడిచి పాకిస్తాన్ వెళ్ళి, తిరిగి మన దేశం వస్తున్న ఈ ప్రజల్లో అత్యధిక భాగం ముసిములే కా? అని శ్రీ తరీఖ్ ప్రశ్నించారు

ఈ అక్రమ ప్రవేశకులపై చర్యలు తీసుకొంటున్నామని కేంద్రప్రభుత్వం, అటు అస్సాం ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొంటున్నాయని కేంద్ర దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి శ్రీ తరీఖ్ ప్రశ్నకు జవాబుగ చెప్పారు

చమురు కర్మాగారం

పబ్లిక్ రంగంలో చమురును సున్నితంచేసే కర్మాగారం యేర్పాటు చేయడానికి నెదర్లాండ్సు, ఇటలీల్లోని ప్రయివేటు సంస్థలు పంపిన రిపోర్టులు ప్రభుత్వానికి అందినట్టుగా కేంద్ర ప్రభుత్వ గనులు, ఇంధనాల శాఖ మంత్రి ఈ నాడు రాజ్యసభలో శ్రీ బి. యస్. భార్గవా ప్రశ్నకు జవాబిచ్చారు.

వీటిని నూనె శుద్ధికర్మాగారానికి జతపర్చి గాని, లేదా ప్రత్యేకంగా గానీ ఏర్పాటు చేయవచ్చునని ఈ సంస్థలు తెలియజేసినట్లుగా కూడా ఆయన చెప్పారు

చిన్నకార్ల తయారీ

ఆటోమొబైల్ గుత్త పరిశ్రమాధిపతుల ఒత్తిడికి లొంగిపోయి ప్రభుత్వం చిన్న కార్ల ఉత్పత్తిని వాయిదా వేసినట్లు ఈ నాడు రాజ్యసభలో కొందరు సభ్యులు విమర్శించగా, కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం జవాబు చెబుతూ, ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల వల్లనే ఈ పథకం వాయిదా వేయబడింది కాని, సభ్యుల ఆరోపించినట్లు మాత్రం కాదన్నారు.

భవిష్యత్తులో ప్రభుత్వరంగంలోనే చిన్న కార్లను తయారు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని కూడా ఆయన చెప్పారు

ఆర్టుసిల్కు దారం దిగుమతుల కోత: మంత్రి శ్రీ మనూభాయ్‌షా వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 28

ఆర్టుసిల్కుదారం దిగుమతికోసం విదేశమారకద్రవ్యం అధికంగా ఖర్చు చేయదలచుకోలేదని, అంతర్జాతీయ వాణిజ్యవ్యవహారాలమంత్రి శ్రీ మనూభాయిషా ఈనాడు రాజ్యసభలో శ్రీ క సంతానం ప్రశ్నకు జవాబుగా చెప్పారు

ఆర్టుసిల్కు దారం దిగుమతులపై ప్రభుత్వం విధించిన ఆంక్షలవల్ల మద్రాసు రాష్ట్రంలోని చేనేత కార్మికులకు యిబ్బంది కలిగిందా? అని శ్రీ సంతానం ప్రశ్నించారు.

ప్రత్తినూలు నుపయోగించే చేనేత కార్మికులకు యిందువల్ల యేలాంటి ఇబ్బంది కలగలేదని, శ్రీ షా చెప్పారు

ఈయేడు రు 12 కోట్ల విలువగల ఆర్టుసిల్కు దారాన్ని దిగుమతి చేసుకోడానికి అనుమతి యివ్వబడిందనీ, ఈ దారంకోసం దేశంలో డిమాండు యెక్కువగా ఉందనీ, అయితే యీ డిమాండుకు తగినట్టుగా సప్లయిలేదనీ శ్రీ షా చెప్పారు.

ఈ నూలు దిగుమతుల తగ్గింపుపై ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందినాయని ఆయన అన్నారు.

లడక్‌లో టిబెట్ కాందిశీకులు

లడక్‌లో సుమారు 4 వేలమంది టిబెట్ కాందిశీకులున్నారనీ, వారికి సాధ్యమైనంతవరకు భూవసతులు కలిగించి వ్యవసాయదారులుగా మార్చడం కోసం కాశ్మీరు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వ విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ ఈనాడు రాజ్యసభలో శ్రీ మహావీర దాస్ ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

విదేశాల్లో భారత చిత్రాల రాబడి కొద్దిగా తగ్గుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 28

1960 సంవత్సరంతో పోలిస్తే 1961 వ సంవత్సరంలో విదేశాలకు ఎగుమతి చేసిన భారత సినిమా చిత్రాల ఆదాయం కొద్దిగా తగ్గిందని సమాచార బ్రాడ్‌కాస్టింగ్ ఉపమంత్రి శ్రీ షామ్ నాథ్ నేడు రాజ్యసభలో తెలిపారు.

ఆదాయం తగ్గుదల స్వల్పమైనదని, దానికి ప్రత్యేక కారణాలు ఏవీ ఉన్నట్లు కనిపించడం లేదని ఆయనొక ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు

రాయలసీమలో కరువు పరిస్థితులు

ఇటీవల స్వల్పవర్షాలవల్ల పరిస్థితి కొంత మెరుగైనట్లు మంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 28

ఇటీవల రాయలసీమ కరువు ప్రాంతాలలో కొద్దిగా వర్షాలు పడినందున అక్కడి పరిస్థితి కొంత మెరుగైందని, అయినప్పటికి కరువు నివారణ చర్యలను యథాప్రకారమే సాగించుతున్నామనీ ఇటీవలనే ఆ ప్రాంతాలలో పర్యటించి వచ్చిన రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ నూకలరామచంద్రారెడ్డి నేడు పత్రికల వారితో అన్నారు అయితే ఆహారోత్పత్తి దృష్ట్యా గత సంవత్సరం కంటె ఈసంవత్సరం పరిస్థితి గడ్డుగా నేఉందని మంత్రిఅన్నారు

శ్రీ రామచంద్రారెడ్డి ఇంకా ఇలా అన్నారు:

"రాయలసీమ కరువుప్రాంతాలలోను ముఖ్యంగా అనంతపురం జిల్లాలోను ఇటీవల 1 నుండి 4 అంగుళాల వరకు వర్షం పడింది. వల్ల కేగడి ప్రాంతాలలో ఇప్పుడు విత్తనాలు చల్లడానికి అనువైన పరిసితి ఏర్పడింది ఎర్రచెక్క నేలలో వేసిన సస్యాలు ఇదివరకే పాడవకపోతే నిలదొక్కుకునే అవకాశం ఏర్పడింది.

ఈవర్షాలవల్ల త్రాగునీరు,పశుగ్రాసం ఇబ్బంది తీరిపోలేదు అనంతపురం జిల్లాలో ప్రస్తుతం 500 చౌకడిపోలు ఉన్నాయి. అవసరమైతే మరో 25 డిపోలు నెలకొల్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

పక్కనే వున్న కర్ణాటక ప్రాంతం నుండి జొన్నలు, రాగులు వగైరా కొని సరఫరా చేయవలసిందిగా ఉద్యోగులను ఆదేశించాం ఇంతవరకు [illegible] లక్షల రూపాయలు, రోడ్లకు, రు 1 లక్ష 50 వేలు మైనర్ ఇరిగేషన్ పనులకు, మంచి టి బావులు లోతుచేయడానికి రు 50 వేలు మంజూరు చేయబడినాయి ఈనెల 18 వ తేదిన మంజూరు చేసినవికాక ఇవి అదనంగా యిచ్చినవి

1962-63 సంవత్సరానికి రు 4 లక్షల రూపాయల తక్కావీ ఋణాలు మంజూరు చేయబడినాయి.

అనంతపురం జిల్లాలో 1368 ఫసలీకి రు 4 లక్షల 89 వేల మేరకు భూమి శిస్తులు, బకాయీలు మాఫీ చేయబడినాయి.

కర్నూలు - కడపజిల్లాల్లో పరిసతి

కర్నూలు జిల్లా మార్కాపురం తాలూకాలో కూడా వర్షాభావం వల్ల చిక్కులు ఏర్పడ్డాయి. అక్కడకూడా కరువు నివారణకు తగుచర్యలు తీసుకున్నాము

కడపజిల్లా పులివెందుల, కమలాపురం తాలూకాలలోని కొన్ని గ్రామాలలో కరువు పరిసితులున్నాయి ఇక్కడ రు. 50 వేలు రోడ్లు పనులకు యివ్వబడినాయి."

మొత్తంమీద ఇటీవల వర్షాల వలన పరిస్థితి కొంత మెరుగైందని మంత్రి అన్నారు. ఏది ఏమైనప్పటికి ఆహారోత్పత్తి దృష్ట్యా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పరిస్థితి గడ్డుగానే ఉందని మంత్రి అన్నారు.

లడక్‌లో చైనా ఆక్రమిత ప్రాంతం నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 28

లడక్‌లో సుమారు పది పన్నెండు వేల చదరపు మైళ్ళ ప్రాంతం చైనా ఆక్రమణ క్రింద ఉందని నేడు ప్రధాని నెహ్రూ రాజ్యసభలో శ్రీ అర్జున్ అరోరా అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

ఉత్తరప్రదేశ్‌లోగాని ఈశాన్య ప్రాంతంలోగాని భారతభూభాగాన్ని చైనా ఎట్టి ఆక్రమణ చేయలేదని శ్రీ నెహ్రూ తెలియజేశారు. బారాహోతి ప్రాంతంలో మాత్రం పరస్పర అంగీకారంద్వారా ఆ మైళ్ళ ప్రాంతాన్ని నిసైన్యం చేశామన్నారు.

చైనా ఆక్రమిత ప్రాంతాన్ని రాబట్టుకోడానికి ఏమి చర్యలు తీసుకున్నారని అడిగిన ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానం చెబుతూ మన దేశరక్షణలను బలపరచుకోడానికి అన్ని ఏర్పాట్లూ చేస్తున్నామనీ అదేసమయంలో ఒప్పందానికి దారితీసే సంభాషణలకు ఏ అవకాశం లభించినా అటువంటి అవకాశాన్ని ఉపయోగించుకోడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

భారత ఓడలలో భారతీయుల నియామకం

నిర్బంధపూర్వకం చేయాలని ప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 28

భారత ఓడలలో భారతీయుల నియామకాన్ని నిర్బంధ పూర్వకం చేసేందుకు ఓడ రవాణా చట్టాన్ని సవరించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఓడ రవాణా మంత్రి శ్రీ రాజ్ బహదూర్ నేడు లోక్‌సభలో చెప్పారు

జయంతి షిప్పింగ్ కంపెనీ తమ "ఆది జయంతి" టాంకర్‌లో విదేశీ నావికుల స్థానంలో భారతీయులను నియమించడానికి అంగీకరించిందని ఆయన శ్రీ ఇంద్రజిత్ గుప్తా (కమ్యూనిస్టు) వేసినప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

చిత్తూరుజిల్లా గ్రామంలో నాటు బాంబులు: రైఫుల్ కాల్పులు

హైదరాబాద్ ఆగస్టు 27

చిత్తూరుజిల్లా మునిరెడిగారిపల్లె గ్రామంలో ఈ నెల 25 వ తేదిన ఇరుపక్షాల మధ్య జరిగిన కొట్లాట సందర్భంలో నాటుబాంబుల ప్రయోగం, రైఫుల్ కాల్పులు జరిగినట్లు ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వార్తనుబట్టి తెలుస్తుంది.

'ఉమ్మడిమార్కెట్ గుత్తపెట్టుబడి సంస్థల సామ్రాజ్యం'

మాస్కోలోని ప్రపంచ ఆర్థిక వ్యవహారాల సంస్థ డైరెక్టరు ప్రకటన

మాస్కో, ఆగస్టు 28

"కోటానుకోట్ల శ్రామిక ప్రజలను దోచుకొంటున్న కబంధులవంటి గుత్త పెట్టుబడి సంస్థల సామ్రాజ్యం" అని యూరోపు ఉమ్మడి మార్కెట్ ను మాస్కో లోని ప్రపంచ ఆర్థిక వ్యవహారాలసంస్థ డైరెక్టరు అకాడమీషియన్ అర్జుమన్యాన్ అన్నారు.

మార్క్సిస్టు - లెనినిస్టు సిద్ధాంత వేత్తల అంతర్జాతీయ సమావేశంలో శ్రీ అర్జుమన్యాన్ ప్రసంగించారు. సమావేశం నిన్న ప్రారంభమయింది

అర్జుమన్యాన్ ఇంకాఇలా అన్నారు:

"సుంకాలు తగ్గిన ఫలితంగా ధరలు తగ్గి వుండేవి కాని, అలా ధరలు తగ్గకుండా ఈ గుత్తపెట్టుబడిదారీ సంస్థలు నిరోధించాయి. అదే సమయంలో ఉమ్మడి మార్కెట్ దేశాలలో అన్నిటికన్నా పెద్దవయిన 85 గుత్త పెట్టుబడిదారీ సంస్థల (ట్రస్టుల) నికరాదాయం 1957-1961 మధ్యకాలంలో 170 శాతం పెరిగింది

పశ్చిమ యూరోపు దేశాలలో పోటీ హెచ్చినందువల్ల అమెరికా [illegible], ఎగుమతి గుమతుల్లోని తేడా వల్ల అక్కడ ఏర్పడిన పరిస్థితి మరింత అధ్వాన్నమయింది.

సామ్రాజ్యవాద దేశాల మధ్య వైరుధ్యాలు పెరిగాయి.

పెట్టుబడిదారీ వ్యవస్థలో గుత్త పెట్టుబడిదారీసంస్థలకైచేయి గుత్తాధిపత్యం మునుపెన్నడూలేనంత విపరీతంగా హెచ్చింది. పెట్టుబడిదారీ దేశాల్లోని మొత్తం పారిశ్రామికోత్పత్తిలో 82 పాయింటు నాల్గు శాతం 200 గుత్తపెట్టుబడిదారీ సంస్థల చేతుల్లో వుంగని ఈ సంస్థ చేసిన శోధనలవల్ల తేలింది.

లోక్‌సభ విశేషాలు

వ్యవసాయ రంగంలో విస్తృతమైన శిక్షణ

40 మందిని విదేశాలకు పంపడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

వ్యవసాయ రంగంలో విస్తృతమైన శిక్షణకోసం వచ్చేయేడు 40 మందిని విదేశాలకు పంపదలచినట్లుగా కేంద్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ రాంసుభగ్‌సింగ్ నేడు లోక్ సభలో శ్రీ బ్రజేశ్వర ప్రసాద్ ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

40 మందికి అయ్యే ప్రయాణాది ఖర్చుల్ని అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ వారి అమెరికా శాఖ భరిస్తుందని ఆయన తెలియజేశారు.

స్పోర్ట్సు వ్యవహారాలు

ఆటలు, వ్యాయామక్రీడల ప్రోత్సాహానికి గాను తంతి, తపాలాశాఖ కేంద్ర కార్యాలయంలో అసిస్టెంటు డైరెక్టరు జనరల్ ఉద్యోగం ఏర్పాటు చేయబడుతుందని, కేంద్ర రవాణా, రహదార్ల శాఖ ఉపమంత్రి లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా జవాబిచ్చారు

కాశ్మీరు సమస్యను బలప్రయోగంతో పరిష్కరించుకోవాలని పాకిస్తాన్ నిజామ్-ఎ-ఇస్లాం నాయకుడు మౌలానా అబ్దుల్ బాదూర్ అన్నారు.

అదనపు శిస్తు బిల్లు వ్యతిరేక వారం

సెప్టెంబరు 4 నుండి 11 వ తేదీవరకు నర్సాపురం తాలూకాలో జరపనిర్ణయం

పాలకొల్లు ఆగస్టు 24

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా అంతటా భూమిశిస్తు పెంపుదలకు వ్యతిరేకంగా గ్రామగ్రామాన రైతుసంఘాలు ఏర్పర్చాలని, సెప్టెంబరు 4వ తేదీనుండి 11వ తేదీవరకూ రైతు పెద్దలు, కార్యకర్తలతో కూడిన దళాలుగా బయలుదేరి ప్రచారం, ఆందోళన సాగించి సత్యాగ్రహానికి రైతాంగాన్ని ఆయత్తం చేయాలని నర్సాపురం తాలూకా అఖిలపక్ష రైతు సంఘ కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు.

సమావేశానికి శ్రీ కె. ఎస్. పి. భూపాలరావుగారు అధ్యక్షత వహించారు. సమావేశంలో భూమి శిస్తు పెంపుదలబిల్లును గూర్చి చర్చించారు.

కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణగారు ఈ నెల 10 తేదీన జిల్లా రైతుసంఘం సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వివరించారు.

రైతాంగంయొక్క తీవ్ర వ్యతిరేకతను, ఆందోళనను గుర్తించకుండా తమ మెజారిటీతో భూమిశిస్తు పెంపుదల బిల్లును చట్టం చేసిన ప్రభుత్వ చర్యను విమర్శిస్తూ, తీర్మానించారు.

ఈ బిల్లును ఉపసంహరించే వరకూ అన్ని విధాల ఆందోళన, పోరాటం సాగించవలసిందిగా తాలూకా రైతాంగానికి రైతు సంఘం విజ్ఞప్తి చేశారు.

నర్సాపురం కాల్వకు లక్ష్మీపాలెం లాకు వద్ద పట్టెన్న పోయినందున చాలా గ్రామాలు గోదావరి వరదముంపుకు గురియై వరిచేలు బాగా నష్టాన్ని పొందినందువల్ల [illegible] చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

[illegible] ప్రవాహం పూర్తి కానందువల్ల వందలాది ఎకరాల వరి పంట దెబ్బతింటున్నదని, కాబట్టి వచ్చే సీజను లోపైనా ప్రవాహం పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

హసన్‌పర్తి బ్లాక్ కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం

హనుమకొండ, ఆగస్టు 26

అధిక శిస్తు బిల్లు ఉపసంహరించుకోవాలని కోరుతూ, సెప్టెంబరు మొదటి వారమంతా ఆందోళన జరపాలనివరంగల్లుజిల్లా హసన్‌పర్తి బ్లాక్ కమ్యూనిస్టు సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశం ఆగస్టు 20 వ తేదీ ఆరేపల్లి గ్రామంలో శ్రీ ఆరేటి రాం నర్సయ్యగారి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి శాసనసభ్యులు శ్రీ ఎస్. మోహనరావుగారు, రైతునాయకులు శ్రీ పెండ్యాల రాఘవరావుగారు హాజరయ్యారు.

బ్లాక్‌లో వివిధచోట్ల బయలుదేరి వారంరోజులు గ్రామాల్లో సభలు జరిపి అధికశిస్తుబిల్లుకు వ్యతిరేకంగా ప్రచారం జరపాలని తీర్మానించారు.

సాయంత్రం రెండువేల మందితో బహిరంగసభ జరిగింది. ఎరుకల జిల్లా సమితిసభ్యులు శ్రీ శింజె రాజేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ పెండ్యాల రాఘవరావు, శ్రీ యస్. మోహనరావు (యం. యల్. ఏ), హసన్‌పర్తి బ్లాక్ కార్యదర్శి శ్రీ యల్. వెంకట్రామయ్య గారలు అధికశిస్తు బిల్లువల్ల ప్రజలకు కలిగే నష్టాన్ని వివరించారు.

బుర్రకథ, చిత్రవిచిత్ర వేషాలతో సభ ముగిసింది.

అదనపు శిస్తుబిల్లు వ్యతిరేకాందోళన

గుంటూరుజిల్లాలో జరిగిన కృషి సమీక్ష

గుంటూరు, ఆగస్టు 26

అదనపు శిస్తుబిల్లు, బెటర్మెంటు, మద్య నిషేధం సమస్యలపై ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా యింతవరకు గుంటూరు జిల్లాలో జరిగిన కృషిని సమీక్షచేసి భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయించుకొనే నిమిత్తం ఈ నెల 23వ తేదీ జిల్లాలోని అన్ని బ్లాకు కమ్యూనిస్టు కమిటీల సభ్యుల సంయుక్త సమావేశం తెనాలిలో జరిగింది. 210 మంది సభ్యులు హాజరైనారు. శ్రీ మాదాల నారాయణస్వామి (యం.పి.) సమావేశానికి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర కార్యవర్గం చేసిన నిర్ణయాన్ని జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ యల్. బి. గంగాధరరావు వివరించారు. తరువాత శ్రీ కొరటాల సత్యనారాయణ (యం. యల్. ఎ) శాసనసభలో అదనపుశిస్తుబిల్లుకువ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటననుగూర్చి చెప్పారు. అయినప్పటికీ ప్రజాఆందోళనను, శాసనసభలో తీవ్ర వ్యతిరేకతను అన్నింటినీ ప్రక్కకునెట్టి పాలకవర్గ పార్టీ మూర్ఖంగా తనకున్న మెజారిటీతో బిల్లును నెగ్గించుకున్నదని వివరించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో బిల్లు ఫలితంగా శిస్తులు ఏవిధంగా పెరిగేది వివరించి చెప్పారు.

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ మాకినేని బసవపున్నయ్య (యం. పి.) రాష్ట్రపార్టీ నిర్ణయాల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ప్రజల సమీకరణకు పూనుకోవాలని విజ్ఞప్తిచేశారు. ఇదేసందర్భంలో ఇటీవల సమావేశమైన జాతీయసమితి నిర్ణయాలనుకూడా వివరించారు.

వివిధ బ్లాకులనుండి హాజరైన సభ్యులు తమప్రాంతాల్లో ప్రజానీకం వెలిబుచ్చుతున్న తీవ్ర అసంతృప్తిని గూర్చి భవిష్యత్‌లో ఈ సమస్యలపై ఆందోళన కొనసాగించవలసిన అవసరాన్ని గూర్చి మాట్లాడారు. అంతేగాక బిల్లును ఉపసంహరింప చేయడానికి పెద్దపోరాటాన్ని నడుపవలసిన అవసరాన్ని చెప్పారు.

తరువాత వివిధగ్రామాల్లో బిల్లువల్ల శిస్తులు ఎలా పెరిగేది వివరిస్తూ అన్ని పక్షాల రైతులతో సభలు జరపాలని, నిర్ణయించారు. రాష్ట్ర అఖిలపక్ష సదస్సు నిర్ణయంప్రకారం ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి సన్నాహాలు జరపడానికి కార్యక్రమం వేసుకొన్నారు.

సెప్టెంబరు రెండోవారంలో జిల్లా అఖిలపక్ష సదస్సు ఏర్పాటుకు పూనుకోవాలని నిర్ణయించారు.

అధికశిస్తు నిరసన సభలు

నరసన్నపేట, ఆగస్టు 24

శ్రీకాకుళం జిల్లా స్వతంత్రపార్టీ ఆదేశానుసారం స్థానిక శాసన సభ్యులు శ్రీ శిమ్మ జగన్నాథం, జిల్లాస్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కొర్లహరి కృష్ణ చౌదరి, నారాయణదేవుగారలు నిన్నటిదినం ఏడు కేంద్రాలలో ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలలో, అధిక భూమిశిస్తులవల్ల రైతాంగానికి రానున్న ప్రమాదకర పరిస్థితుల గూర్చి ప్రసంగించారు.

జామిలో కమ్యూనిస్టు పార్టీ బహిరంగసభ

జామి, ఆగస్టు 25

తూర్పు గోదావరిజిల్లా శృంగవరపుకోటతాలూకా జామిలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన మొన్న సాయంకాలం బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ కె వి వి వల్లభరావుగారు అధ్యక్షత వహించారు.

శాసనసభ్యులు శ్రీ కె గోవిందరావుగారు మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం గ్రామీణ జీవితం ఎంత దుర్భరమైనదో వివరించుతూ సామాన్య ప్రజలపై పన్నుల భారం నానురాను పెరుగుతున్నదేగాని తగుటలేదని విమర్శించారు. ఈమధ్య భూమిపై శిస్తును పెంచే బిల్లు చర్చ సందర్భములో కమ్యూనిస్టుపార్టీ దానిని ఏ విధముగా ప్రతిఘటించినదో, ఏ విధమైన సూచనలు చేసినదో దానిని అధికారపార్టీ ఏ విధముగా తన సంఖ్యాబలంతో త్రోసిపుచ్చినదో తెలిపారు.

విశాఖజిల్లా అవసరాలను, కాంగ్రెసు పార్టీ గుర్తించకపోవడం శోచనీయమనీ, ఆ పార్టీకి చెందిన శాసన సభ్యులు మంత్రులపై ఒత్తిడి తెచ్చి జిల్లాలో అనేకచోట్ల చిన్నచిన్న కట్టడాలు, చెరువులు మరమ్మత్తులు మొదలైన నీటి సౌకర్యాలు చేకూర్చేటట్టు చేయాలని కోరారు.

తరువాత శ్రీ వల్లభరావుగారు ప్రసంగిస్తూ గెలుపు ఓటమితో నిమిత్తం లేకుండా కమ్యూనిస్టుపార్టీ గ్రామపంచాయతీలలోను, ప్రజా సామాన్యంలోను పనిచేస్తూనే ఉండగలదని వక్కాణించినారు.

సభకు చుట్టుపట్లనున్న 5, 6 గ్రామములనుండి ప్రజలు హాజరయ్యారు.

నరసరావుపేట మునిసిపల్ ఎన్నికలు

కార్యక్రమం ప్రకటన

నరసరావుపేట, ఆగస్టు 23

నరసరావుపేట మునిసిపల్ ఎన్నికల కార్యక్రమం దిగువ విధంగా ఉంది. ఎన్నికల నోటీసు ప్రకటన సెప్టెంబరు 4; నామినేషన్ల స్వీకారం సెప్టెంబరు 12, 13, 14 తేదీలు, నామినేషన్ల పరిశీలన. సెప్టెంబరు 15, అభ్యర్థుల ఉపసంహరణ సెప్టెంబరు 17-20, సరియైన నామినేషన్ల ప్రకటన: సెప్టెంబరు 19 - 25, పోలింగ్: అక్టోబరు 10, ఓట్ల లెక్కింపు: అక్టోబరు 11.

శ్రీ పమిడి పాముల వీరయ్యా స్మారకసభ

రేపల్లె, ఆగస్టు 22

రేపల్లె తాలూకా పమిడి మర్రు గ్రామవాస్తవ్యుడు, కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు అయిన శ్రీ పమిడిపాముల వీరయ్యా పదిహేనురోజులక్రితం చనిపోయారు. వీరు 15 సంవత్సరాలుగా కమ్యూనిస్టుపార్టీలోవుండి, పార్టీకి అవిరళ కృషి చేశారు. వ్యవసాయకూలీ సంఘం నిర్మించి కూలిరేట్లు పెంపుదల కోసం, సాంఘిక అసమానతలు తొలగించేదానికి కృషి చేశారు.

వీరికి జోహార్లర్పించే నిమిత్తం నిన్న పమిడిమర్రు గ్రామంలో సభ జరిగింది. సభలో తాలూకా కమ్యూనిస్టు నాయకుడు, రేపల్లె బ్లాక్ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ ముత్తిరెడ్డి, శ్రీ రాములు శ్రీ కొల్లి లక్ష్మణరావు, వ్యవసాయ కూలి నాయకులు శ్రీ యాస్ని గడ్డ భీమయ్య, శ్రీ కనపర్తి వెంకట సుబ్బయ్య, జిల్లా యువజన నాయకులు శ్రీ నర్రా వెంకటేశ్వరరావుగార్లు పాల్గొన్నారు. శ్రీ వీరయ్యకు జోహార్లర్పించారు.

శ్రీ నాగాబత్తుల శేషయ్యగారి మృతి

అంబాజీపేట, ఆగస్టు 24

అమలాపురం తాలూకా అంబాజీపేట గ్రామ కమ్యూనిస్టుశాఖ సభ్యుడు శ్రీ నాగాబత్తుల శేషయ్యగారు ఇటీవల కన్నుమూశారు. వీరు వడ్రంగం వృత్తి చేసుకుంటూ గత పదేళ్ళుగా పార్టీ కార్యక్రమాలన్నిటిలోను చురుగ్గా పాల్గొనేవారు. వీరికి జోహారులర్పిస్తూ తమ సానుభూతిని తెలుపుతూ స్థానికశాఖ తీర్మానం చేసింది. శ్రీ శేషయ్యగారిమృతికి సానుభూతి పూర్వకంగా వడ్రంగం కార్మికులు ఈ నెల 23న తమ పనులన్నీ బంద్ చేశారు.

శ్రీ రాపూరి అప్పారావు మృతి

ఏలూరు, ఆగస్టు 20

ప॥ గో॥ జిల్లాలో ప్రముఖ రైసుమిల్లర్, సంఘ సేవకులు శ్రీ రాపూరి అప్పారావుగారు ఈనెల 19వ తేదీ తాడేపల్లిగూడెంలో అకాలమరణం చెందారు. ఏలూరు రైసుమిల్లర్స్ అసోసియేషన్‌వారు వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానించారు. (వి వి.)

ముమ్మిడివరం సమితి ఎరువుల కొరత: ప్రజల అవస్థ

ముమ్మిడివరం, ఆగస్టు 24

తూర్పుగోదావరిజిల్లా అమలాపురం తాలూకా ముమ్మిడివరం పంచాయతీ సమితి ప్రాంతంలో ఎరువులు అమ్మే డిపోలు కేశనకుర్రు, మురమళ్ల, ముమ్మిడివరం, కేంద్రాలలో పైమూడు డిపోలు పనిచేస్తూ వున్నవి. ఈమధ్య రైతులకు ఎరువులు పొందుటకు భూమి విస్తీర్ణం తెల్పుతూ, ఎంతెంత ఎరువు వచ్చేదీ వ్రాస్తూ కార్డులు పంచారు. ఆ కార్డులు తీసుకొని రైతులు పై సొసైటీల వద్దకు వెళ్ళగా, ఆసొసైటీలు ఏమీ పని చేయుట లేదని తేలినది. ఈ విషయం పంచాయతీ సమితీ వారికి తెలియపర్చగా, పంచాయతీ సమితి డబ్బుతో తెచ్చుటకు వీలు లేదని పై అధికార్లకు తెలియజేస్తామని అంతకన్న మేము చేయగలిగింది లేదని చెప్పుచున్నారు. ఈ సీజనులో ముమ్మిడివరం సమితి ప్రాంతానికి జిల్లాపరిషత్ వారు కేటాయించిన కోటా ఎరువులు, అమోనియా,యూరియావగైరా 2000 బస్తాలనీ, దానినిఅమలాపురం మార్కెటింగ్ సొసైటీ వారు తీసుకు రావటం లేదనీ, డబ్బు లేదనే కారణం చెపుతున్నారనీ తెలుస్తుంది. ఈప్రాంతంలో వున్న డిపోకు బహుకొద్దిగా సరుకు వచ్చినట్లు కూడా తెలుస్తుంది. దానిని కూడా అమ్మేవారుడు లేక రైతులు నానాఇక్కట్లుపడుతున్నారు. పకాలంలో వచ్చిన కోటా తీసుకురాకపోవుటకు కారణం తాలూకాలో వున్న గ్రూపు లేనని రైతాంగం భావిస్తున్నారు. అరటి, చెరుకు, వరిచేలకు ఎరువులు కొందరు బ్లాక్ మార్కెట్టులో హెచ్చుధరలకు కొని వేస్తున్నారు. పేదరైతులు బ్లాక్ మార్కెట్టులో కొనలేక తీవ్రఅసంతృప్తి వెలిబుచ్చుతున్నారు.

పెండ్లికానుక

ఏలూరు, ఆగస్టు 24

ఏలూరు వాస్తవ్యులైన శ్రీ కనిగొళ్ళ పార్వతీరావు, శ్రీమతి సత్యవాణి వివాహసందర్భమున వరుడు కమ్యూనిస్టుపార్టీ నిధి రు 5/- కానుకనిచ్చారు. (వి వి.)

ఆడ కూలీలపై రైల్వే అసిస్టెంట్ ఇంజనీర్ హేయ ప్రవర్తన

రాజమండ్రి, ఆగస్టు 25

కొవ్వూరు - నిడదవోలు రైల్వే డబుల్ లైన్ అసిస్టెంట్ యింజనీర్ కూలీలపట్ల ముఖ్యంగా ఆడ కూలీలపట్ల అసహ్యంగా ప్రవర్తిండడంవల్ల నిరసనగా కూలీలు నిన్నటినుండి పనులలోకి పోకుండా, డబుల్ లైన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో మొర పెట్టుకొన్నారు.

కొవ్వూరునుండి నిడదవోలు వరకు డబుల్ లైను వేయుటానికి అనేకమంది కూలీలు పనిచేస్తున్నారు. వంతెనల నిర్మాణంలో పనిచేసే కూలీలు డిపార్టుమెంటుక్రింద పనిచేస్తున్నారు. జె శ్రీనివాసన్ అనే అసిస్టెంటు ఇంజనీరు పర్యవేక్షణక్రింద యీ పని సాగుతున్నది. సుమారు రెండువందలమంది స్త్రీ పురుషులు నిడదవోలు దగ్గరనున్న నెం. 229 2'0, 231 బ్రిడ్జీల నిర్మాణంలో వున్నారు. నిర్ణీతమైన పనిగంటలు లేకుండా, మధ్యాహ్నం సరియైన విశ్రాంతికూడ లేకుండా పని చేయిస్తున్నాడు. అంతటితో పోలేదు. కూలీలపైకి రాళ్లు విసరికొట్టటం, బూతులు తిట్టటం, నాగాలు మార్కు చేయడం కూడ చేస్తున్నాడు.

ఆగస్టు 21వ తేదీన కుర్రపాటి లక్ష్మీకాంతం అనే ఆడకూలి మరుగుకు వెళ్ళితే, [illegible] తన్ని, నానాబూతులు మాట్లాడి,పైగా నాగావేశాడు. చేతిగాజులు పగలగొట్టాడు. అదేరోజున బహిర్భూమికి వెళ్ళిన కొప్పా అక్కమ్మ అనే స్త్రీ కూలీని కూడ కాలితోతన్ని నానాబూతులు తిట్టాడు. అలాగే చాటుకువెళ్ళిన వర్ల పద్మావతి అనే కూలీని నానాబూతులు తిట్టాడు.

మర్రిపూడి కమల అనే 15, 16 ఏండ్ల అమ్మాయి మంచినీళ్ళు త్రాగటానికి వెళ్ళినస్తే, ఆమెను పిలిచి నానాబూతులుతిట్టి, చేతికర్రతో కొట్టగా గాజులు పగిలి పోయాయి.

ఈ అమానుష చర్యలవన్నిటికి కూలీలు విసుగెత్తిపోయి నిన్న నిడదవోలునుండి రాజమండ్రికివచ్చి,డబుల్ లైన్ ఎగ్జిక్యూటివు ఇంజనీరతో మొరపెట్టుకొన్నారు. వీరి ఫిర్యాదును విని, "తరువాత చూస్తానులే, మీరువెళ్ళి పనులు చేయండి" అని చెప్పి పంపేశాడు.

కూలీలువెవరూ పనలలోనికి వెళ్ళలేదు. విచారణ జరిపి, అసిస్టెంటు ఇంజనీరు మీద తగిన చర్యతీసుకొన్న తరువాతనే పనులలోనికి వెళ్ళుతామంటున్నారు.

ఈ వేళ ఉదయం యూనియన్ ప్రతినిధులు శ్రీ వి వి రమణయ్య, శ్రీ బి శ్రీరాములుగార్లు కూలీలను కలుసుకొని వారిచ్చిన రిపోర్టును తీసుకొన్నారు. అసిస్టెంటు ఇంజనీర్‌పై విచారణ జరిపి,, వెంటనే తగుచర్య తీసుకోవలసిందని కోరుతూ తీర్మానించబడింది. (వి వి.)

గుంటూరు విశేషాలు

తోడిమానవుల సేవలోనే పారమార్థికం

టాగూర్ 'గీతాంజలి'ని గూర్చి శ్రీ అమరేంద్ర ప్రసంగం

గుంటూరు, ఆగస్టు 26

గుంటూరు లైయన్సుక్లబ్ సమావేశం నిన్న సాయంత్రం రెడ్ కాన్ హోటలులో శ్రీ కె. ముత్తుస్వామిగారి అధ్యక్షతను జరిగినది. హిందూ కాలేజి అధ్యాపకులు శ్రీ అమరేంద్రగారు టాగూర్ రచించిన "గీతాంజలి"పై ప్రసంగించారు.

గీతాంజలి ద్వారా టాగూర్ మహాకవి, మానవుని దైవంగా ప్రేమించమని, భగవంతుడు దేవాలయాలలోను, చర్చీలలోను, మసీదులలోను లేడని, భూమిని దున్నే రైతులలోను, శ్రమించే కార్మికునిలోను వున్నాడని,ఆధ్యాత్మిక దృష్టి, చింతనగలవా , ఐహిక విషయాలను పరిత్యజించి పారిపోనవసరం లేదని, తోటి మానవుల సేవలోనే పారమార్థికమున్నదని ప్రబోధించినట్లు చెప్పారు. ప్రశాంత సమయాల్లో టాగూర్ హృదయంలో ఉద్భవించిన ప్రేమ కుసుమాలే యీ గీతాంజలిలోని గీతాలని చెప్పారు.

వయోజనవిద్యకై హిందూ కాలేజీ వారికి నూరు రూపాయలు, ప్రతిరూల కొరకు ఓంకార క్షేత్రంవారికి యాభై రూపాయలు చెక్కుల ద్వారా లైయన్సుక్లబ్ వారు ముట్టజెప్పారు.

యునైటెడ్ స్టేట్సు సమాచార కేంద్రంవారు, శ్రీమతి కెన్నెడీ భారతదేశ పర్యటన, జ్ఞాన సముపార్జన, అనే రెండు చిత్రాలను ప్రదర్శించారు.

ఎం. జి. హైస్కూలు విద్యార్థి ఎన్నికలు

గుంటూరు, ఆగస్టు 26

గుంటూరు శ్రీ మాశెట్టి గురవయ్య హైస్కూలు విద్యార్థి అసోసియేషన్ ఎన్నికలలో విద్యార్థి ఫెడరేషన్ బలపరచిన అభ్యర్థులు ఘన విజయం పొందారు.

శ్రీ కాలె ప్రసాదు (యస్. యస్. యల్. సి) ప్రత్యర్థులపై 240 ఓట్ల మెజారిటీతో నెగ్గారు. శ్రీ నంబూరు వేణుగోపాలకృష్ణమూర్తి, (10వ తరగతి) 100 ఓట్ల మెజారిటీతో కార్యదర్శిగా నెగ్గారు. శ్రీ పసుపులేటి సుబ్బారావు (9వ తరగతి) 9 ఓట్ల మెజారిటీతో ప్రథమ సంయుక్త కార్యదర్శిగా నెగ్గారు. శ్రీ బి శివశంకర గౌడ్ (8వ తరగతి) 40 ఓట్ల మెజారిటీతో ద్వితీయ సంయుక్త కార్యదర్శిగా నెగ్గారు.

వీరు నిన్నటి సమావేశంలో, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు తమ [illegible] తీసుకొని కృషి చేయాలని తీర్మానించారు. (వి. వి.)

బీడీ కార్మిక నాయకుని మృతికి సంతాపం

గుంటూరు, ఆగస్టు 28

గుంటూరుజిల్లా బీడీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. రవూఫ్ అకస్మాత్తుగా ఆగస్టు 20 న మరణించారు. విచార సూచకంగా గుంటూరు బీడీ ఫ్యాక్టరీ వర్కర్స్ అందరూ పని మానివేశారు. (వి. వి.)

ముస్లిం గరల్సు స్కూలులో 1 వ ఫారం సెక్షన్‌కు అనుమతి

గుంటూరు, ఆగస్టు 28

గుంటూరు శాసనసభ్యులు శ్రీ కె నాగయ్యగారు అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్‌తో ముస్లిం గరల్స్ సెకండరీ ట్రైనింగ్ స్కూలులో క్రొత్త 1వ ఫారం సెక్షన్ తెరచే సందర్భంలో మాట్లాడారు.

క్రొత్త సెక్షను యీ స్కూలులో తెరవడానికి ఆర్డర్లు పంపినామని డైరెక్టరు శ్రీ నాగయ్యగారితో చెప్పారు.

గుంటూరుజిల్లా యువజన కాంగ్రెస్ ఎన్నికలు

గుంటూరు, ఆగస్టు 26

గుంటూరుజిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్రీ గజే వెంకటరెడ్డి, కార్యదర్శులుగా శ్రీ వావిలాల రామలింగం, శ్రీ బి. వీరాంజనేయులు, ప్రదేశ్ యువజన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడుగా శ్రీ వావిలాల శ్రీరామమూర్తి, ఎ ఐ సి సి. యువజన కాంగ్రెస్ ప్రతినిధిగా శ్రీ గొట్టిపాటి రమణయ్య, ఎన్నికైనారు.

మూడు నెలలైనా మంజూరు కాని అప్పులు

గుత్తి ఆగస్టు 27

అనంతపురం పంచాయతీసమితిలో విత్తనాల గింజలకుగాను రు. 50 లకు అప్పు దరఖాస్తులు తీసుకొని యిప్పటికి 3 నెలలు అవుచున్నది ఇంతవరకు అతీగతీలేదు. బ్లాక్ అధికారులను కలుసుకొని అడుగగా అనంతపురం జిల్లా పరిషత్తునుండి శాంక్షన్ కాలేదంటున్నారు.

సభలు - సమావేశాలు

గుడివాడ తాలూకాలోని, మోటూరు, జొన్నపాడు, గుడివాడ, వెంట్రప్రగడబ్లాకు కమ్యూనిస్టు కమిటీల సంయుక్త సమావేశం, సెప్టెంబరు 2వ తేదీ ఉదయం 12 గంటలనుండి గుడివాడ విజయాలాడ్జి భవనంలో జరుగుతుంది. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పాటిబండ్ల కోదండరామయ్య గారు సమావేశానికి హాజరవుతారు.

ప్రభుత్వానికి రుణం ఇవ్వలేదని దౌర్జన్యం

పోలవరం తహశీల్దారుచర్యకు వ్యాపారుల నిరసన

జంగారెడ్డిగూడెం, ఆగస్టు 26

ప్రభుత్వానికి 4½ % రుణం ఇవ్వలేదని పోలవరం తహశీల్దారు జంగారెడ్డి గూడెంలో ఎనిమిదిమంది వ్యాపారులపై జరిపిన దౌర్జన్యాన్ని నిరసిస్తూ నిన్న స్థానిక మర్చెంట్సు అసోసియేషన్ అత్యవసర సమావేశంలో తీర్మానించారు.

విజయనగరం తాశీల్దారు ఆఫీసులో అక్రమాలు

విజయనగరం, ఆగస్టు 20

విజయనగరం - తాశీల్దార్ ఆఫీసునుండి ఆయా గ్రామాధికారులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయవలసినదని అచ్చువేసి పంపిన ఫారాలను అదికావలసిన గ్రామాధికార్లు కూడా ముడుపు చెల్లించనిదే యివ్వడంలేదని తెలుస్తున్నది. (వి వి.)

చినకోరుకొండిలో కమ్యూనిస్టుశాఖ ఏర్పాటు

ఖమ్మం, ఆగస్టు 24

ఖమ్మంజిల్లా మధిర తాలూకా చినకోరుకొండి గ్రామంలో నూతనంగా కమ్యూనిస్టుపార్టీ శాఖను ఏర్పాటు చేసుకొన్నారు. ప్రస్తుతం 16 మంది పార్టీ సభ్యులుగా చేరారు. కార్యదర్శిగా శ్రీ గుజ్జు చలందాసు, సహాయ కార్యదర్శిగా శ్రీ చలమల అప్పయ్య ఎన్నికైనారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి కల్లూరు బ్లాక్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చింతలపురి జగ్గయ్య, కట్టా వెంకటవరప్పయ్యగారలు హాజరయ్యారు. (వి. వి.)

గిరిజనులకు వడ్రంగి ఉత్పత్తి-శిక్షణ కేంద్రం

పోలవరం, ఆగస్టు 22

పోలవరం ఏజన్సీ బ్లాకులోని ఎగడపల్లిలో గిరిజనులకై స్థాపింపబడిన వడ్రంగి ఉత్పత్తి-శిక్షణ కేంద్రానికి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ వై. యం. సర్దారుఖానుగారు ఈనెల 18 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. మలకపల్లి గ్రామస్థులైన శ్రీ తూటుముక్కల జానకిరామయ్యగారు, వారి సోదరుడు ఈ కేంద్రానికి 25 సెంట్ల స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. ఈ స్థలంలో పరిశ్రమలశాఖ వారు రు 5,000 ల ఖర్చుతో ఒక పక్కా భవనం నిర్మించారు. ఈ సంవత్సరం 14 మందికి శిక్షణ యిస్తారు. తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో వడ్రంగి పనివారికి ప్రోత్సాహమివ్వడానికి ఈ కేంద్రం స్థాపించబడింది.

సామర్లకోట మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ వార్షికోత్సవం

సామర్లకోట, ఆగస్టు 20

సామర్లకోట మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ నాలుగవ వార్షికోత్సవం డి. యస్. ఎ. వర్కర్సు యూనియన్ ఆఫీసు ఆవరణలో శ్రీ బత్తుల వీరరాజుగారి అధ్యక్షతను నిన్న జరిగింది.

కార్యదర్శి శ్రీ గంధేటి వీరరాజు గారు 1961 - 62 జమాఖర్చులను ప్రవేశ పెట్టా.

పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ఎం సోమాచారి, డి ఎస్ ఎ వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ వి. నారాయణమూర్తి, శ్రీ పడాల రాజు, శ్రీ పొట్నూరి రాములు, శ్రీ పాగా సీతారామయ్య, శ్రీ పి జగ్గయ్య, శ్రీ ఆర్. జోగయ్యగార్లు కార్మికోద్యమం, దాని ఐక్యతావశ్యకతలపై మాట్లాడారు.

తదనంతరం టేనీటి విందు జరిగింది. ఫోటో తీయించుకున్నారు.

క్రింది క్రొత్త కార్యవర్గమును ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ పింగంపల్లి గంగులు, ఉపాధ్యక్షులు: శ్రీ పెదపూడి లచ్చన్న, కార్యదర్శి: శ్రీ గంధేటి వీరరాజు, సహాయ కార్యదర్శి: శ్రీమతి పి కృపమ్మ, కోశాధికారి శ్రీ పొట్లూరి రాములు. సభ్యులు, శ్రీయుతులు పల్లా రాములు, పిల్లా అప్పారావు, లంక నూకరాజు, తాతపూడి నూకయ్య, ఆకుకుర్తి అప్పన్న శ్రీమతి కసెరెకోట అప్పమ్మగార్లు

కాజ బుర్రకథ దళం

విజయవాడ, ఆగస్టు 28

కాజ కృష్ణబుర్రకథ దళం అల్లూరి సీతారామరాజు, రుద్రమదేవి, పల్నాటి యుద్ధం మొదలగు కథలు చెప్పటానికి సిద్ధంగావుంది - ప్రస్తుతం యీ దళం [illegible] పెదవోగిరాలలో కృష్ణాజిల్లా కమ్యూనిస్టుసమితి ఆధ్వర్యాన వుంటోంది- కావున ప్రోగ్రాములు కావలసినవారు జిల్లా ఆఫీసు ద్వారా గాని, శ్రీ పడవల శ్రీకృష్ణ, బుర్రకథదళం పెదవోగిరాల పోస్టు, కృష్ణాజిల్లా అడ్రసుకుగాని వ్రాయాలి.

ఐ. ఎల్. టి. డి. సిబ్బంది నల్లబ్యాడ్జీల ధారణ

అనపర్తి, ఆగస్టు 20

ప్రస్తుతం అమలులో వున్న ఒడంబడిక ప్రకారం "ఐ.ఎల్.టి.డి." ఉద్యోగులను ఖాయం చేయడానికి యజమానులు నిరాకరించడంవల్ల నేడు ఐ యల్. టి. డి. సిబ్బంది నల్లబాడ్జీలను ధరించి తమ నిరసనను తెలిపారు. కంపెనీ అన్ని బ్రాంచీలలోను ఒకవారం రోజులు ఈవిధంగా జరుగుతుంది.

'కార్మికశక్తి' నాటిక

ఏలూరు, ఆగస్టు 18

ఏలూరులోని కార్మిక సంఘాల్లో పనిచేసే యువకులు గురజాడ నాట్యకళాసమితిని స్థాపించి వైజ్ఞానిక ప్రదర్శనలకు పూనుకొన్నారు.

శ్రీయుతులు వానపల్లి ఆదినారాయణ, ఆర్నేపల్లి సూర్యనారాయణ గార్లు రచించిన 'కార్మికశక్తి' నాటికను ప్రదర్శించడానికి తర్ఫీదు పొందుతున్నారు. ఈ నాటికకు ఇతివృత్తం జూట్ పరిశ్రమ గోని కార్మికుల సమస్యలు. దీన్ని శ్రవ్య నాటికగా ఆకాశవాణి, విజయవాడ కేంద్రంవారు త్వరలో ప్రసారం చేయనున్నారని తెలియవచ్చింది. (వి వి.)

ఏలూరు హోటల్ వర్కర్సు యూనియన్

ఏలూరు, ఆగస్టు 18

ఏలూరులోని హోటల్ వర్కర్సును సమీకరించి, బలిష్టమైన సంఘాన్ని నిర్మించేందుకు శ్రీ ఎస్ గంగరాజు అధ్యక్షులుగా, శ్రీ ఎ వి సుబ్బారావు కార్యదర్శిగా, ఒక ఆర్గనైజింగ్ కమిటీని నియమిస్తూ ఏలూరు హోటల్ వర్కర్సు యూనియన్ తీర్మానించింది.

ఏలూరు పట్టణ హోటల్ వర్కర్సు యూనియన్ సమావేశం నిటి ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆఫీసులోజరిగింది. సభకు శ్రీ ఆకుల సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. ప్రభుత్వం ఇటీవల హోటల్ పనివారికి నిర్ణయించిన కనీస వేతనాలను పరిశీలించి, చర్చించిన తదుపరి నిర్ణయించిన కనీస వేతనాలు సంతృప్తికరంగా లేవని అభిప్రాయ పడ్డారు. వీటిని ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. (వి.వి.)

రాష్ట్ర బాడ్మింటన్ పోటీలు ఏర్పాటు

ఎంట్రీలు పంపించాలని కార్యదర్శి విజ్ఞప్తి

గుడివాడ, ఆగస్టు 16

అక్టోబరు 2 నుంచి అనంతపురం జిల్లా పెనుకొండలో జరిగే రెండవ జిల్లా బాడ్మింటన్ పోటీలకు ఐదుగురు చొప్పున పురుషుల, బాలుర (18 సం॥ లోపు) జట్టులనుపంపించాలని ఆంధ్ర బాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి, శ్రీ ఎ. రామమోహనరావు జిల్లా సంఘాలను కోరుతున్నారు.

8 వ జాతీయ బాడ్మింటన్ పోటీలకు అంతర్ జిల్లా జట్టులనుంచి మాత్రమే ఆటగాళ్ళను ఎన్నికచేస్తారు. పెనుకొండలో రాష్ట్రఛాంపియన్ షిప్ పోటీ కూడా జరుగుతాయి.

అన్ని జిల్లా సంఘాలు, క్లబ్బులు తమతమ ప్రవేశ దరఖాస్తులను సెప్టెంబరు 17 నాటికి క్రింది చిరునామాకు పంపించాలి "శ్రీ పి టి నారాయణాచారి, కార్యదర్శి, జిల్లా బాల్ బాడ్మింటన్ సంఘం, పెనుకొండ, అనంతపురం జిల్లా."

ఫుట్ బాల్ ఆటలపోటీలు

వాల్తేర్, ఆగస్టు 22

అఖిలభారత అంతర్విశ్వవిద్యాలయ బోర్డు ఈ సంవత్సరం మే నెల 24,25 తేదీలలో శ్రీనగర్‌లో సమావేశమై, వాల్తేరులో దక్షిణమండల ఫుట్ బాల్ టోర్నమెంటు, అఖిల భారత ఫైనల్స్ ఏర్పాటుచేసే బాధ్యతను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అప్పగించింది. వచ్చే నెలలో పోటీలు జరుగుతాయి.

అన్నామలై, ఆంధ్ర, బొంబాయి, బరోడా, గుజరాత్, కేరళ, కర్ణాటక, మద్రాసు, మైసూరు, మరాట్వాడా, నాగపూర్, ఉస్మానియా, పూనా ఉత్కళ్, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలు ఇందులో పాల్గొంటాయి.

అనంతపురంలో 'పెన్ ఫ్రెండ్‌షిప్ అసోషియేషన్'

అనంతపురం, ఆగస్టు 19

స్థానిక లలితకళా పరిషత్ భవనములో ఆహ్వానితులయిన రచయితలు, కళాకారులు, నవలా రచయితలు, గాయకులు మొదలగువారు శ్రీ పి ఎస్. శర్మగారి అధ్యక్షత క్రింద సమావేశమై 'కలంస్నేహితుల సంఘాన్ని' ఏర్పాటు చేశారు.

ఈ సంఘంలో సుప్రసిద్ధులైన 'ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా'సంపాదకులు శ్రీ ఎ. యస్. రామ్, 'మద్రాస్ మెయిల్' సహాయ సంపాదకులు శ్రీ కె. సత్యనారాయణ, 'ఆంధ్రజ్యోతి' సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, ఆలిండియా రేడియో మద్రాసుకు చెందిన శ్రీ సంధ్యావందనం శ్రీనివాసరావు, 'దక్కన్ హెరాల్డు' సంపాదకులు శ్రీ కృపానిధి గార్లను గౌరవ సభ్యులుగా తీసుకొన్నారు.

సమావేశకర్త శ్రీ చక్రవర్తి వేణుగోపాల్ గారు సంఘ కార్యదర్శిగా వ్యవహరిస్తారు. (వి. వి.)

అనంతపురం తాలూకా లోన్ అండ్ సేల్ సొసైటీ పాతడైరెక్టర్లపై కేసు

అనంతపురం, ఆగస్టు 25

తమ [illegible] డైరెక్టర్లు, ప్రెసిడెంటు (1957 - 58) ఎర్రగడ్డలు, ఎండు మిరప కాయల పర్చేజ్‌లవలన మూడున్నర లక్షల రూపాయల నష్టము చేసి దుర్వినియోగము చేసినందునను, సేల్స్‌టాక్సు అధికారులు రూ 8,754 - 80 లను పన్ను విధించినను, ఆ డబ్బు దుర్వినియోగమునకు కారకులైన వారిపై కోర్టులలో దావా వేయుటకు అనంతపురం తాలూకా కోఆపరేటివ్ లోన్ అండ్ సేల్ సొసైటీ డైరెక్టర్లు తీర్మానించారు.

సమావేశం శ్రీ వి వెంకట్రామయ్యగారి అధ్యక్షతను జరిగింది. కాని కార్యదర్శి శ్రీ చెన్నవరం నారాయణ రెడ్డి వ్యాజ్యము వేయుటకు నిరాకరించి ఎందున డైరెక్టర్ల అధ్యక్షుడు శ్రీ వి వెంకటరామయ్యకు వ్యాజ్యము వేయుటకు అధికారమిస్తూ తీర్మానించారు. కార్యదర్శి కాంగ్రెసువాది. (వి వి)

కావలిలో విశ్వోదయ ఆటల పోటీల ఫలితాలు

కావలి, ఆగస్టు 19

విశ్వోదయ టోర్నమెంటు కమిటీ వారు నిర్వహించిన బాడ్మింటన్ పోటీల ఫైనల్సులో రహంతుల్లా జట్టు కావలి పాత టౌన్ క్లబ్ 'బి' జట్టును ఓడించి శ్రీ కె వి రెడ్డినాయుడు ట్రోఫీని గెలుచుకుంది. డా॥ భాస్కర రెడ్డి బహుమతి ప్రదానం చేశారు.

బూరుగుపాలెంలో మాధ్యమికపాఠశాల

రోలుగుంట, ఆగస్టు 22

విశాఖజిల్లా రోలుగుంట పంచాయితీ సమితి ఏరియాలోని బూరుగుపాలెం గ్రామములో మాధ్యమిక పాఠశాలను విశాఖపట్టణం జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ రాజా సాగి సీతారామరాజు గారు ప్రారంభోత్సవం చేశారు. ఈ మాధ్యమిక పాఠశాల ప్రారంభోత్సవముతో ఈ ప్రాంతములోని 16 గ్రామములకు ఉన్నత విద్యావకాశము లభించింది. బూరుగుపాలెం గ్రామస్థుల తరపున మాధ్యమిక పాఠశాల కమిటీ అధ్యక్షులైన శ్రీ చాగంటి సూర్యనారాయణగారు జిల్లా పరిషత్ ఛైర్మన్‌కు విజ్ఞప్తిని సమర్పించారు.

రోలుగుంట పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ గొర్లె కృష్ణంనాయుడు, ఆ సమితి బి. డి. ఓ శ్రీ ఇ. వి. ప్రసాదరావుగార్లుకూడా ఈ సభలో ప్రసంగించారు.

ఈ సభలో రోలుగుంట పంచాయతీ సమితి ఏరియాలో ఉత్తమ పంచాయితీగా నిర్ణయించబడిన కొమరవోలు పంచాయితీ అధ్యక్షులు శ్రీగొర్లె కృష్ణంనాయుడు గారికి పరిషత్ ఛైర్మన్ రు. 1000 లను బహూకరించారు.

పాఠశాలకు రు.20 వేల భవన దానం

గణపవరం, ఆగస్టు 20

పశ్చిమ గోదావరిజిల్లా గణపవరం బ్లాక్ బువ్వనపల్లి జూనియర్ బేసిక్ స్కూలుకు అదనపు వసతి ఏర్పాటు చేయుటకుగాను కీర్తిశేషులు పంతం రామయ్యగారిచే నిర్మింపబడిన రు. 20 వేల విలువగల పెంకుటి చావడిని వారి అల్లుడు శ్రీ పుప్పాల పుండరీకాక్షుడుగారు పాఠశాలకు దానముగా యిచ్చారు. ఈ భవనానికి శ్రీ పుప్పాల రామమూర్తిగారు ప్రారంభోత్సవం చేశారు. అనంతరము గణపవరం బి.డి.వో సింహాచలరాజు గారధ్యక్షతను సభ జరిగింది. వక్తలు పుండరీకాక్ష దంపతుల త్యాగమును కొనియాడారు. తర్వాత అల్పాహారవిందు జరిగింది.

ప్రధానోపాధ్యాయులు శ్రీ పిళ్ళా సుబ్బారావుగారు అభినందనములు తెలిపారు.

సాలూరు ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం

సాలూరు, ఆగస్టు 20

సాలూరు పురపాలకసంఘ అధ్యక్షులు శ్రీ యల్ యన్. సన్యాసిరాజు ఎం ఎల్ ఏ, గారి అధ్యక్షతను జరిగిన ఉపాధ్యాయసభలో సాలూరు పట్టణ ప్రాథమిక ఉపాధ్యాయసంఘం మొన్న స్థాపించబడింది.

శ్రీ జె. సాంబమూర్తి సంఘ అధ్యక్షుడుగాను, శ్రీ వై రామచంద్రశర్మ ఉపాధ్యక్షుడుగాను, శ్రీ జి. పాపినాయుడు కార్యదర్శిగాను, శ్రీ పి. హెచ్. సత్యనారాయణ సహాయ కార్యదర్శిగాను, శ్రీ ఎస్. ఆదినారాయణ కోశాధికారిగాను మరికొందరు సభ్యులుగాను కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

జరజాపుపేట గ్రామ సేవా సంఘ గ్రంథాలయం

విజయనగరం, ఆగస్టు 24

విశాఖజిల్లా నెల్లిమర్ల జూట్ బ్లాకు జరజాపుపేట "గ్రామ సేవాసంఘం" గ్రంథాలయానికి శ్రీ పి. సాంబశివ రాజు (సమితి అధ్యక్షులు, లోకల్ లైబ్రరీ అథారిటీ విశాఖజిల్లా ఛైర్మన్) గారు అధ్యక్షతను ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ పిచ్చి సాంబశివరావు, గారు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సభలో శ్రీయుతులు ధవళ వెంకట లక్ష్మీనారాయణ, ఎ కామేశ్వరరావు ఆర్. ఎస్. జాన్, విశ్వనాథం, రామారావు,జగుమంతి రామలక్ష్మణమూర్తి, వి పార్వతీశం, ఎం. రాఘవయ్య మొదలగువారు ఉపన్యసించారు.

రాత్రి "శ్రీకృష్ణరాయబారం" అను బుర్రకథ చెప్పారు. (వి వి)

చెట్టుపల్లిలో బాల విహార కేంద్రం

రోలుగుంట, ఆగస్టు 23

విశాఖ జిల్లా, రోలగుంట పంచాయతీ సమితి ఏరియాలోని చెట్టుపల్లి గ్రామములో పంచాయతీ సమితిచే నెలకొల్పబడిన బాలవిహార కేంద్రమును జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ రాజా సాగి సీతారామరాజుగారు ఆగస్టు 16 న ప్రారంభోత్సవము జరిపారు.

సమితి అధ్యక్షులు శ్రీ గొర్లె కృష్ణం నాయుడుగారు ఉపన్యసించారు. రోలుగుంట బి. డి. ఓ శ్రీ ఇ. వి. ప్రసాదరావుగారు కేంద్ర నివేదికను సమర్పించారు. కేంద్రం రు. 5000/-లు ఎస్టిమేటుతో పూర్తి కాబడింది. ఈ కేంద్రమునకు కావలసిన 40 సెంట్ల భూమిని ప్రజలు ఉచితంగా ఇచ్చారు. ఈ కేంద్రంలో ప్రస్తుతం 43 మంది బాల - బాలికలు హాజరగుచున్నారు. వారికి ప్రజల విరాళంతో ఉచితంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయబడింది.

నాగా ప్రాంతంలో రక్షణ దళాలు జరిపిన కాల్పుల్లో ఒక నాగా తిరుగుబాటుదారుడు మరణించాడు. 25 మంది అరెస్టయ్యారు.

సత్తెనపల్లి నులక సహకార సంఘ

సత్తెనపల్లి, ఆగస్టు 16

సత్తెనపల్లి పట్టణ సుగాలీలు ఏర్పరచుకున్న నులక పనివారల సహకార సంఘ కార్యాలయానికి నిన్న శాసన సభ్యుడు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సత్తెనపల్లి పంచాయతీ సమితి బి.డి.ఓ. శ్రీ బి. నరసింహారావుగారు అధ్యక్షత వహించారు

సభ ఉద్దేశ్యాన్ని తెలియపరుస్తూ, శ్రీ పుటుంబాక వెంకటపతిగారు సభికుల నాహ్వానించారు.

నులక పనివారల సంఘం జయప్రదంగా పనిచేయాలని ఆశించుతూ అందుకు తగు సలహాల నిస్తూ, శ్రీయుతులు వావిలాల, సి. సీతారామశాస్త్రి, కాసుల తిరుమలయ్య, సంఘ అధ్యక్షులు శ్రీ రామావత్ కోటేశ్వరరావుగారలు ప్రసంగించారు.

సంఘ కార్యదర్శి శ్రీ బుల్లెల నరసింహంగారి కృతజ్ఞతాభి వందనములతో సభ ముగిసినది. (వి. వి.)

రేడియో

గురువారం, ఆగస్టు 30
శక 1884, భాద్రపద 8

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 శుభోదయం; 6-35 భక్తిరంజని, 6-55 ప్రసారతరంగిణి, 7-0 తె. వా, 7-15 సంగీత శిక్షణ; 7-30 బెల్లారి విఠల్ రావు: వేణువు, 8-0 ఆం. వా, 8-15 హిం. వా, 8-30 సమాప్తి.

మధ్యాహ్నం 11-30 రాష్ట్రగానము, 11-40 మా పాఠశాలలకు, 12-10 హై బి, 12-30 హై. బి, 1-0 బెల్లారి విఠల్ రావు: వేణువు, 1-30 గానసుధ, 1-50 తె. వా; 2-0 వాతావరణ సూచన, సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం. వా, 6-15 గ్రామస్థులకు, 7-0 తె. వా, 7-15 గ్రామస్థులకు, 7-30 హై. బి, 7-45 మ బి. బి 8-40 గీతమంజరి; 9-0 ఆం. వా 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 సమకాలీన సాహిత్య కార్యక్రమం – రేడియో మాగజైన్ (తెలుగు); 10-30 వాతావరణ సూచన, సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాత్, 6-35 బి బి, 6-55 కార్యక్రమవివరణ, 7-0 తె వా, 7-15 బి బి, 7-30 బి. వలె, 8-0 ఆం వా, 8-15 హిం. వా, 8-30 సంగీత పరిచయ కార్యక్రమం, 8-45 సమాప్తి

మధ్యాహ్నం: 11-40 బి. బి, 12-10 మా పాఠశాలలకు- (ఉర్దూ), 12-30 కార్మికులకు; 1-0 స్త్రీలకు - (ఉర్దూ), 1-30 రెంకిపాటలు, 1-50 తె. వా, 2-0 హై. బి. వలె, 2-10 ఉ వా, 2-30 సమాప్తి.

సాయంత్రం. 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వా, 6-15 ఉర్దూలో కార్యక్రమం; 7-0 తె. వా, 7-15 మరాటీ శ్రోతలకు, 7-45 మ. బి, 8 40 విరామ సంగీతం, 8-45 వాద్య సంగీత్; 8-55 టుడే ఇన్ పార్లమెంట్, 9-0 ఆం వా, 9-15 ఉ వా, 9-30 బి. బి, 10-30 వాతావరణ సూచన, సమాప్తి.

హైదరాబాద్ - బి

60 12 మీ (4990 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాత్, 7-45 సమాప్తి.

8-0 హై. ఎ. వలె, 8-45 సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 హై ఎ వలె; 12-10 షేక్ హుస్సేన్: క్లారినెట్, 12-30 హై ఎ. వలె, 1-0 కె వరలక్ష్మి, 1-30 హై ఎ.వలె, 2-0 వాతావరణ సూచన, కె వరలక్ష్మి; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-0 హై. ఎ వలె, 6-15 గ్రామస్థులకు, 7-0 తె వా, 7-15 గ్రామస్థులకు; 7-30 హై. ఎ వలె, 9-0 ఆం వా, 9-15 పద్య పఠనము ఉప్పల సత్యనారాయణమూర్తి, 9-30 హై ఎ వలె, 10-30 వాతావరణ సూచన, సమాప్తి.

మద్రాస్ - బి

ఉదయం: 6-45 మంగళగానం, 7-0 తె వా, 7-15 సంగీత మంజరి, 8-0 ఆం. వా, 8-15 సమాప్తి.

మధ్యాహ్నం 12-0 కార్మికులకు (తమిళం), 1-0 కదంబం, 1-30 ఆం. వా, 1-40 గీత మంజరి, 1-50 తె. వా; 2-0 మధుర గీతం, 2-40 సమాప్తి.

సాయంత్రం. 5-30 పాశ్చాత్య సంగీతం; 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6-0 ఆం. వా, 6-15 కార్యక్రమ వివరణ (తమి), 6-20 ఎస్. జయలక్ష్మి, 7-0 తె వా, 7-15 వీణ - వేణువు. నిలయ విద్వాంసులు; 7-45 రాగం, తానం, పల్లవి - ముడికొండాన్ వెంకట్రామ అయ్యర్, తిరుచ్చి బాలసుబ్బరాయులు: వయొలిన్ ఘటీంద్రం కృష్ణన్. మృదంగం, 8-30 శ్రోతలు కోరిన పాటలు, 9-0 ఆం. వా; 9-25 వాద్య సంగీతం; 9-30 బి బి, 10-30 సమాప్తి.

కల్వకుర్తి తాలూకాలో అనావృష్టి: పంటలకు దెబ్బ

చారకొండ, ఆగస్టు 28

మహబూబునగర్ జిల్లా కల్వకుర్తి తాలూకాలో రెండు నెలలనుండి సరియైన వర్షంలేదు మృగశిర కార్తెలో కొద్దిపాటి వర్షం కురువడంచేత దుబ్బ భూములు కొంత పునాస విత్తనాలు వేసినారు. చల్కభూములు సరియైన పదును లేక విత్తనాలు వేయలేదు వర్షాభావంవల్ల మిరప తదితర పంటలు దెబ్బతిన్నాయి. దుబ్బ భూములలో వేసిన సజ్జ, జొన్నకూడ వర్షంలేక ఎండిపోతున్నాయి ఈ తాలూకాలో ప్రధాన పంట అయిన ఆముదాలు యింతవరకు వేయలేదు.

దీనికితోడు మిడత, బొంత లెగిలి, పెట్టిన పైర్లు అన్ని నాశనమవుతున్నాయి. పశువుల మేతలు అయిపోయి రైతులు చాల అవస్థపడుతున్నారు. వ్యవసాయ కార్మికులకు పనులులేవు. తిండి బత్తెము అయిపోయి రైతులు చాల ఆందోళన పడుతున్నారు. ఇక ముందు వర్షాలు కురిసినప్పటికి పంటల అదును దాటిపోయినది.

మల్కాపురంలో రైతుసంఘ స్థాపన

శంకరంపేట, ఆగస్టు 18

మెదకుజిల్లా అందోల్ తాలూకా మల్కాపురం గ్రామంలో ఈ నెల 19 వ తేదీ రైతుసంఘ ఆధ్వర్యాన ఊరేగింపు జరిగింది. శ్రీ ఎస్. పుల్లయ్యగారు జెండా ప్రతిష్ఠాపన చేశారు ఆ తర్వాత తాలూకా రైతు సంఘాధ్యక్షుడు శ్రీ వెంకట రామేశ్వర జోషి గారి అధ్యక్షతన ప్రాథమిక సభ్యుల సమావేశం జరిగింది. ఈ క్రిందివారితో గ్రామ రైతుసంఘాన్ని స్థాపించారు.

శ్రీ ఎస్ మల్లయ్య అధ్యక్షుడు, శ్రీ నీలకంటి కిష్టయ్య ఉపాధ్యక్షుడు, శ్రీ నీలకంటి ఆగమయ్య కార్యదర్శి, శ్రీ వర్ల విఠల్ సహాయ కార్యదర్శి. కార్యవర్గసభ్యులు శ్రీయుతులు బూతుకూరి రాములు, సోమనగారి వెంకయ్య, గొల్ల లక్ష్మయ్య, సి హెచ్. ఆగమయ్య, చిన్న లచ్చయ్యగారి లచ్చయ్య.

మెదకు కమ్యూనిస్టు సమావేశం

మెదకు, ఆగస్టు 10

మెదకుపట్టణ కమ్యూనిస్టు పార్టీ సమావేశం ఈ నెల 6వ తేదీ శ్రీ బి. బాబయ్యగారి అధ్యక్షతన జరిగింది.

పట్టణ కమ్యూనిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. శ్రీరామరెడ్డిగారు నివేదిక ప్రవేశ పెట్టారు. కొన్ని సూచనలతో నివేదిక అంగీకరించబడింది.

తరువాత శ్రీ గంగ ఈశ్వరయ్యగారు (వైస్ ఛైర్మన్) మునిసిపల్ నివేదిక ప్రవేశ పెట్టినారు. శ్రీ ఆగమయ్య, శ్రీ బి కృష్ణాగార్ల సూచనలతో నివేదిక ఆమోదించబడింది. పిమ్మట దిగువ వారితో నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. శ్రీయుతులు కె. రామకృష్ణ, శ్రీ రామరెడ్డి, నరసింగరావు, నరసింహులు, ఆకుల నరసింహులు, సర్వరాజుఅలి.

పార్టీ ఆదేశానుసారం మున్సిపల్ కార్యక్రమాలను సమన్వయం చేయుడానికి శ్రీ ఆగమయ్యగారిని మునిసిపల్ కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శిగా శ్రీ రామిరెడ్డిగారిని, కోశాధిపతిగా శ్రీ ఆకుల నరసింహులుగారిని ఎన్నుకొన్నారు.

హైదరాబాద్‌లో ఉచిత హిందీ తరగతులు

హైదరాబాద్, ఆగస్టు 15

దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్రకు అనుబంధ సంస్థయైన హిందీ ప్రేమీ మండలి, హైదరాబాద్ వారి ఆధ్వర్యమున దిగువ నుదహరించిన కేంద్రాలలో ఉచిత హిందీ తరగతులు నడపబడుతున్నవి. 1963 ఫిబ్రవరిలో జరిగే ప్రాథమిక, మధ్యమ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుంది

శ్రీ వెంకటేశ్వర హిందీ మహా విద్యాలయం 31-2 ఆర్. టి. విజయనగర కాలనీ (ఇచట రాష్ట్రభాష, ప్రవేశిక, విశారద ప్రవీణ పరీక్షలకు కూడా శిక్షణ యివ్వబడుతుంది, ప్రభుత్వోన్నత పాఠశాల, యుగమందిల్, ప్రభుత్వ బాలుర ప్రాథమిక పాఠశాల, సనత్ నగర్ కాలనీ సమయం. 7 గంటల నుండి 9 గంటల వరకు, ప్రభుత్వోన్నత పాఠశాల, మలక్ పేట, సమయం ఉ 7 గంటలనుండి 9 వరకు, ప్రభుత్వోన్నత పాఠశాల, ముస్తయిదుపురం. సమయం సా॥ 5 గంటలనుండి 7 గంటలవరకు ఇంకా వివరములు కావలసిన "కార్యదర్శి, హిందీ ప్రేమీ మండలి, 31-2 ఆర్. టి) విజయనగర కాలనీ, హైదరాబాదు-28 నుండి పొందవచ్చు.

సాయంకాలీన ఉచిత హిందీ తరగతులు

హైదరాబాద్, ఆగస్టు 24

దక్షిణ భారత హిందీ ప్రచార సభ-ఆంధ్రవారి ఆధ్వర్యాన ఆగస్టు 20 వ తేదీ నుండి హుమ్మత్ గంజ్, సుల్తాన్ బజారులో నున్న మార్వాడీ హైస్కూలు భవనంలో కోటీవద్ద సాయంకాలీన ఉచిత హిందీ తరగతులు ప్రారంభించబడినవి. ప్రాథమిక నుండి ప్రవీణవరకు తరగతులు నడుస్తాయి. ఆయా తరగతులలో చేరగోరువారు ఆగస్టు నెలాఖరులోగా విద్యాలయ ప్రిన్సిపాలును కలుసుకొని వివరాలు తెలుసుకోవచ్చును.

వరంగల్లులో భీమా ఉద్యోగుల ప్రదర్శన

వరంగల్లు ఆగస్టు 24

స్థానిక జీవితభీమా కార్పొరేషన్ ఉద్యోగులు తమ కేంద్ర సంస్థ ఆదేశానుసారం 22 వ తేదీ మధ్యాహ్నం విరామ సమయంలో ప్రదర్శనలు జరిపారు. కేంద్ర యూనియన్ సమర్పించిన కోర్కెల పత్రాన్ని యజమానులు ఆమోదించాలని వారినినాదాలిచ్చారు.

కిళ్లీవర్తకుల సహకారసంఘం

వెయ్యి రూపాయిల పెట్టుబడితో స్థానిక కిళ్లీవర్తకులు ప్రారంభించిన సహకార సంఘానికి ప్రదేశ్ గుమాస్తాలసంఘ కార్యదర్శి శ్రీ ఎ కొమరయ్యగారు నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు

కల్లుగీత పారిశ్రామిక సమావేశం

వరంగల్లుజిల్లా కల్లుగీత పారిశ్రామికుల సహకారసంఘాల కార్యకర్తల సదస్సు యీ నెల 16వ తేదీన శ్రీ ఆరెల్లి బుచ్చయ్యగారి అధ్యక్షతన యిక్కడ జరిగింది

1961-62 సంవత్సరంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 1/4 శాతంపన్ను హెచ్చింపును తక్షణం నిలుపుదల చేయాలని తీర్మానించారు.

ప్రస్తుతంవున్న "హక్కు మాలికానా" పద్ధతివల్ల ప్రభుత్వానికి నష్టం కల్గుతున్నదనీ, తమ భూములలో చెట్లు కల్గిన పట్టాదార్లు గీత పనివారినుండి విపరీతంగా డబ్బు గుంజుతున్నారనీ, అందుకని యీ పద్ధతిని రద్దుచేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ వేరొక తీర్మానం చేశారు.

గతంలో అబ్కారీ మామూలను సహకార సంఘాలకు మాత్రమే యిచ్చేటందుకు చేసిన వాగ్దానాన్ని నిలుపుకోవాలని ఇంకో తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు. (వి. వి)

ముడివేములలో 320 ఎకరాల బంజరు పంపకం

మార్కాపురం, ఆగస్టు 24

కర్నూలుజిల్లా మార్కాపురం తాలూకా రైతు కార్యకర్తల సమావేశం ముడివేములలో 19 న జరిగింది ఆ సందర్భములో ముడివేములలో దాదాపు 70 కుటుంబాలకు శ్రీ పూల సుబ్బయ్య ఎం. ఎల్. ఎ. గారి నాయకత్వాన 320 ఎకరాల బంజరు భూమి పంపకం జరిగింది ఈ బంజర్ల పంపకమునకు ముడివేముల కమ్యూనిస్టు నాయకులు ఆదర్శంగా కృషి చేశారు.

తగరపువలస ఎయిడెడ్ స్కూలు స్వాధీనానికి స్థానిక ప్రజల ఆందోళన

తగరపువలస, ఆగస్టు 24

విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం తాలూకా తగరపువలసలో శ్రీ సరస్వతీ ఎయిడెడ్ సీనియర్ బేసిక్ స్కూలు మేనేజరు వర్గాలకు విసుగుకొన్న ప్రజలు ఈ స్కూలును యిప్పటికైనా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నారు. మేనేజరు అధికారులను వశపరచుకొన్నవారు గనుక ఏ లోటు బయటకు రాకుండా వుంటున్నది. కొందరు స్థానిక పెద్దలు హైస్కూలు స్థాపనకు, హైస్కూలు కమిటీగా ఏర్పడి ప్రయత్నిస్తున్నారు. (వి వి)

కొత్తా స్టీల్ ప్రొడక్ట్స్ మజ్దూర్ సంఘ్ నూతన కార్యవర్గం

విజయవాడ, ఆగస్టు 24

కొత్తా స్టీలు ప్రొడక్ట్సు మజ్దూర్ సంఘ్ (రామవరప్పాడు) కు నూతన సంవత్సరమునకు అధ్యక్షులుగా శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఎం.ఎల్.ఏ, ఉపాధ్యక్షులుగా శ్రీ పట్టపు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వెల్లంకి సుబ్బారావు, సహాయ కార్యదర్శిగా శ్రీ సి హెచ్. రాయప్ప, కోశాధికారిగా శ్రీ తుమ్మల వెంకటేశ్వరరావుగార్లను ఇటీవల ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు. 10 మంది కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నికయ్యారు

బిడా పెట్టుబడిదారుడు శ్రీ జె. ఆర్. డి. టాటాను అణుశక్తి కమిషన్‌లో సభ్యునిగా రాష్ట్రపతి నియమించారు.

కన్సీలియేషన్ ఆఫీసరు శ్రీ మహీపతికి వీడ్కోలు

విశాఖపట్నం, ఆగస్టు 24

విశాఖపట్నంలోని కేంద్ర ప్రభుత్వ కార్మికశాఖలో కన్సీలియేషన్ ఆఫీసర్ గా యింతకాలంవుంటూన్న శ్రీ ఓ. మహీపతిగారు ధన్‌బాద్‌కు ప్రాంతీయ లేబర్ కమీషనర్ గా ప్రమోట్ అయి వెడుతున్న సందర్భంలో పలుసంస్థలు వారికి వీడ్కోలిచ్చాయి శ్రీ మహీపతిగారు విశాఖ నౌకాశ్రయంలోని డాక్ లేబర్ బోర్డులో సభ్యులుకూడా.

విశాఖపట్నం నౌకాశ్రయంలని హార్బర్ అండ్ పోర్టు కార్మిక సంఘం, పోర్టు యస్. జి. ఓ ల అసోసియేషన్, డాక్ వర్కర్స్ యూనియన్, పోర్టు కళాసీల యూనియన్ సంయుక్తంగా 20న హోటల్ ఊటీలో యేర్పర్చిన అల్పాహార విందు అనంతరం జరిగిన సన్మానసభకు రిటైర్డు లేబర్ అప్పిలేట్ ట్రిబ్యునల్ జడ్జి శ్రీ వి యస్. దీక్షితులు గారు అధ్యక్షత వహించారు హార్బర్, పోర్టు కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. భద్రమూర్తి శర్మగారి స్వాగత వచనాల పిమ్మట, డాక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ బి జి. యం. ఎ నరసింగరావు, పోర్టుకళాసీల యూనియన్ అధ్యక్షు, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు చెందిన శ్రీ పి మంగపాత్రయ్యనాయుడు, హార్బర్, పోర్టు కార్మిక సంఘం అధ్యక్షుడు, కమ్యూనిస్టు నాయకులు శ్రీ యం. వి భద్రంగార్లు, శ్రీ మహీపతి విశాఖ రేవు కార్మికుల స్థితి గతుల్ని క్రమబద్ధం చేయడానికై చేసిన సేవను ప్రస్తుతిస్తూ ప్రసంగించారు. సభకు పలువురు కార్మిక నాయకులు హాజరయ్యారు. శ్రీ మహీపతి గారు తమకృతజ్ఞతను ప్రకటిస్తూ ఉచితరీతిని సమాధానమిచ్చారు

శాసనమండలి సభ్యులు శ్రీ నిమ్మల సోమయాజులుగారు వందన సమర్పణ చేశారు

అంతకుముందు 18 న రాత్రి డాక్ వర్కర్స్ యూనియన్ వారు విడిగా యేర్పర్చిన విందులో పోర్టు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ సి. ఆర్. రెడ్డిగారు కూడా ప్రసంగించారు. ఇంకా పలు సంస్థలు వారికి వీడ్కోలు విందు జరిపి సన్మానించారు.

విజయనగరం ఫ్యాక్టరీలో 14 గం॥ పని

విజయనగరం, ఆగస్టు 24

విజయనగరం హిందూమాతా బిస్కట్ ఫేక్టరీలో ఉదయం 7 గం॥ మొదలు, రాత్రి 7 గం॥ వరకు పని చేయిస్తున్నారు. మధ్యాహ్నం భోజనం కంపెనీలోనే చేయాలి. ఆ వెంటనే విశ్రాంతి లేకుండా పనిలో ప్రవేశించాలి రోజుకు 14 గంటలు పనిచేయిస్తున్నా లేబరు డిపార్టుమెంటువారి పట్టింపున్నట్లు లేదు.

పోలియోమందు పంపకం

విజయనగరంలో పురపాలకసంఘం ఆరోగ్యశాఖవారు సోవియట్ యూనియన్ సరఫరాచేసిన "పోలియో" మోతాదులు 21-8-62 తేదీన 5 వందల మోతాదులు పంచారు. ఈ మోతాదులు చాలనందువలన అనేక వందల మంది నిరాశతో పోవలసివచ్చింది.

యువజన యూనియన్

విజయనగరం యువజన యూనియన్ సర్వసభ్య సమావేశం ఆగస్టు 22 న జరిగింది ఈ దిగువవారిని నూతన సంవత్సరానికి కార్యవర్గంగా ఎన్నుకొన్నారు.

శ్రీ వై నారాయణమూర్తి (అధ్యక్షుడు), శ్రీ సి హెచ్ పైడితల్లి (ఉపాధ్యక్షుడు), శ్రీ కె. యస్. నాయుడు (కార్యదర్శి), శ్రీ వై అప్పారావు (సహ కార్యదర్శి), శ్రీ కె సత్యం (కోశాధికారి), ఇంకానలుగురుసభ్యులు. (వి. వి)

గుడివాడ క్షౌరశాలల సంఘం

గుడివాడ, ఆగస్టు 1

గుడివాడ పట్టణ క్షౌరశాలల వారు ఈ నెల 10 వ తేదీన సమావేశమై, పట్టణ క్షౌరశాలల సంఘం స్థాపించుకున్నారు ఈ క్రింది వారిని కమిటీగా ఎన్నుకున్నారు

అధ్యక్షుడు. శ్రీ రాయపూడి వీర రాఘవులు, ఉపాధ్యక్షులు: శ్రీ గుంటుమెడ రాఘవయ్య, కార్యదర్శి శ్రీ చుండు సీతాస్వామి, సహాయ కార్యదర్శి శ్రీ విశ్వమూర్తి అంకమరావు మరికొందరు సభ్యులు.

ఆజంజాహి మిల్లు ఎన్నికలపై ఒప్పందం

వరంగల్లు, ఆగస్టు 23

వరంగల్లులోని ఆజాంజాహి మిల్లు వర్కర్సు యూనియన్ ఎన్నికలకు సంబంధించి యేర్పడిన వివాదం సందర్భంలో ప్రదేశ్ లేబర్ కమిషనర్ శ్రీ ఇ వి. రామిరెడ్డిగారి సమక్షంలో మొన్న ఒక ఒడంబడిక కుదిరింది,

పూర్వాధ్యక్షుడు శ్రీ అడవాల సత్యనారాయణగారు నూతన అధ్యక్షునికి చార్జీ యివ్వ నిరాకరించడం, మిల్లు యజమానులు శ్రీ నాగభూషణరావుగారి నాయకత్వాన్ని గుర్తించ నిరాకరిస్తుండటంతో యీ వివాదం తలెత్తింది.

శ్రీ అడవాల సత్యనారాయణగారు యూనియన్ ఎన్నికల మొత్తం కార్యక్రమాన్ని లేబర్ డిపార్టుమెంటుకు అప్పగించాలనీ, వారు గతంలో జర్పిన ఎన్నికల కమిటీని రద్దు చేయాలనీ, నూతన అధ్యక్షులు శ్రీ బి. నాగభూషణరావుగారు, వారి నాయకత్వాన జరిగిన ఎన్నికల కార్యక్రమం రద్దయినట్లు ప్రకటన చేయాలనీ ఈ ఒప్పందం విశేషాలు.

ఇది జరిగిన అనంతరం లేబర్ డిపార్టుమెంటువారు స్వయంగా యూనియన్ ఎన్నిక జరిపించుతారు. (వి. వి.)

ఇంటూరు కమ్యూనిస్టు శాఖ కార్యదర్శి తొలగింపు

ఇంటూరు, ఆగస్టు 22

తెనాలితాలూకా ఇంటూరు గ్రామ కమ్యూనిస్టుశాఖ సర్వసభ్య సమావేశం ఆగస్టు 16 న అమృతలూరు బ్లాకు కమ్యూనిస్టుపార్టీ కమిటీసభ్యులు శ్రీ మల్లంపాటి కోటయ్యగారి అధ్యక్షతను జరిగింది.

గ్రామ కమ్యూనిస్టు శాఖా కార్యదర్శిగా వుంటూవుండిన శ్రీ బోడుగడ్డ దేవదాసు ప్రవర్తన, పార్టీ ప్రతిష్ఠకు, నిబంధనలకు వ్యతిరేకంగావుండుట చేతను, బాధ్యతలను తృణీకరించుట వలనను కార్యదర్శి పదవి నుండేగాక, పార్టీ ప్రాథమిక సభ్యత్వంనుండికూడా తొలగిస్తూ తీర్మానించారు.

మదనపల్లె తాలూకా కమ్యూనిస్టుపార్టీనుండి బహిష్కరణలు

మదనపల్లె, ఆగస్టు 24

చిత్తూరు జిల్లా మదనపల్లె తాలూకా కమ్యూనిస్టుపార్టీ నుండి గత రెండు నెలలకు పూర్వమే పార్టీ క్రమశిక్షణను అతిక్రమించినందులకు క్రిందకనపరిచిన వారు పార్టీనుంచి బహిష్కరించబడినారని తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. రాధాకృష్ణగారు తెలుపుతున్నారు. తొలగించ బడిన వారి పేర్లు:

కె. చినపరెడ్డి, వై. రాజారెడ్డి, కె. రామోజీరావు, కె. ఓబన్న, చంద్రగిరి కిష్టన్న, ఆర్. సిద్దారెడ్డి, బండి రామన్న. డి. వెంకటస్వామి. కేస గోపాలు,

వడకొండ పంచాయతీకి షీల్డు బహుమానం

వడకొండ, ఆగస్టు 24

వరంగల్లు జిల్లా జనగామ తాలూకా వడ్లకొండ గ్రామ పంచాయతీ వార్షికోత్సవం ఆగస్టు 20 న జరిగింది. గ్రామ కమ్యూనిస్టుపార్టీ, యువజన సంఘం, విద్యార్థి యూనియన్, శ్రీ కె ఎమ్ మునీరొద్దిన్ (వి.యల్ డబ్ల్యు) నాయకత్వాన శ్రమదానం చేశారు

వీరు వర్షంవల్ల ఏర్పడిన గండ్లను పూడిచేశారు కంపోస్టు గుంతలు తీసి, చెట్లు నాటారు. గ్రామ వీధులను వివిధ రంగుల తోరణాలతో అలంకరించారు ఉదయం ఆటల పోటీలు జరుపబడ్డాయి. జనగామ బ్లాకులో కంపోస్టు గుంతలు త్రవ్వటములో మొదటి గ్రామంగా వచ్చినందుకు వ్యవసాయ శాఖ బహూకరించిన షీల్డును ఊరేగింపులో ప్రదర్శించారు.

జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీ గులామ్ అహ్మద్ షరీఫ్ అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ డి. నరహరి (సమితి అధ్యక్షులుకూడా), ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీ ఎ అంజయ్య (జనగామ బ్లాకు బి.డి.వో), గ్రామ కమ్యూనిస్టు శాఖ కార్యదర్శి శ్రీ జి యాదగిరి ఉపన్యసించారు. బాలికలచే నృత్య ప్రదర్శనల అనంతరం అధ్యక్షులు గ్రామపంచాయతీకి షీల్డును బహూకరించారు. రు. 25/- ల ప్రైజు బాండ్లను వి. యల్. డబ్ల్యు. శ్రీ మునీరొద్దిన్ బహూకరించారు. ఆటల పోటీలో గెలుపొందిన వారికి గ్రామ పంచాయతీ వారు బహుమతులిచ్చారు.

ఏలూరు వెండి, బంగారు వర్తకసంఘ కార్యవర్గం

ఏలూరు, ఆగస్టు 20

ఏలూరు వెండి, బంగారు వర్తక సంఘ సర్వసభ్యసమావేశం ఆగస్టు 15న జరిగింది.

రాబోవు మూడు సంవత్సరములకు క్రిందికమిటీని ఎన్నుకొన్నారు.

శ్రీ కొత్తమాసు శ్రీమన్నారాయణ మూర్తి అధ్యక్షులు, శ్రీ చక్కా వీర వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షు, శ్రీ పొట్టి సుబ్బారావు కార్యదర్శి, శ్రీ చిక్కాలగడ్డ గోపాలరాజు సహాయ కార్యదర్శి, శ్రీ శీరం జనార్ధనరావు కోశాధికారి, శ్రీయుతులు హేమరాజ్ మంచాలాల్, రతన్ చంద్ మంచాజీ కొనకళ్ళ సుబ్రహ్మణ్యం, కంది నాగేశ్వరరావు, మాచేపల్లి రాములింగం, శ్రీ మాజేటి సత్యనారాయణ గుడిమెట్ల శ్రీ రామమూర్తిగార్లు సభ్యులు.



లేఖలు

దివిసీమలో ఎరువులసప్లయిలో అవకతవకలు

ఆర్యా,

గత సంవత్సరము రైతుల ఆదోళనమునబట్టి ఈ సంవత్సరము అమోనియా సల్ఫేట్, నైట్రేట్, యూరియాలను కోటాలతో నిమిత్తము లేకుండా, కార్డుమీద రైతులకు అవసరమైనంత సప్లయి చేయగలమని జిల్లా వ్యవసాయ శాఖవారు ప్రకటించియున్నారు. ఆచరణలో అవనిగడ్డ పంచాయతీ సమితి ప్రాంతంలో, కాంగ్రెసుపార్టీకి అనుకూలముగా యున్న సొసైటీలకు మాత్రమే యెరువుల సంపిణీలు యిచ్చి మిగతా సొసైటీలకు రదు చేసినారు పంచాయతీ సమితి వారు నిర్ణయించిన సొసైటీలు ఆర్థికముగా డబ్బులేక అదనపు లాభము ప్రధానముగా చూసుకొని ఎరువులు తగినన్ని తెచ్చుటలేదు ఉదా! కోడూరు సొసైటీ ప్రాంతంలోని, కోడూరు, లింగారెడ్డిపాలెం, ఉల్లిపాలెము, గొల్లపాలెము గ్రామాలకు కలిపి 13384 ఎకరములకు 338 టన్నుల 350 కిలోగ్రాములు. ఇది కాక ప్యాకేజి స్కీము క్రింద 300 ఎకరములకు 20 టన్నులు, మొత్తము 358 టన్నుల ఎరువు కోటాగా నిర్ణయింపబడింది. ఈ కోటా మేరకు రసాయనిక ఎరువుల సప్లయి కావలసియున్నది ఈకోటాలో ఇప్పటికి కోడూరు సొసైటీవారు రెండు లారీలు మాత్రము తెచ్చినారు (సుమారు 10 టన్నులు) ఈ ఎరువులు కంట్రోలు రేటుకుమించి అదనముగా చిన్న బస్తా ఒకటికి రెండు రూపాయలు, పెద్ద బస్తా ఒకటికి రూ 3-8-0 వసూలు చేయుచున్నారు. రైతులు బిల్లు ప్రకారము డబ్బు చెల్లిస్తాము అంటే, అలా అయితే అసలు ఎరువులే యివ్వమని అదనపు డబ్బు చెల్లించిన వారికే ఎరువులు ఇస్తున్నారు. ఈ ప్రకారము వసూలు చేస్తున్నయెడల, అదనముగా వసూలుచేసిన డబ్బు ఒక్క కోడూరు సొసైటీలోనే సుమారు 12 వేలరూపాయలు అవుతుంది ఈసొసైటీ కోటా మొత్తము తేవలయునంటే మా వద్ద డబ్బులేదని చెప్పుచున్నారు. ఈ ప్రకారము తడవకు రెండు లారీల చొప్పున సప్లయి చేసినఎడల భూములలో ఎరువులు వేయవలసిన తరుణము పోయి నప్పటికి, ఈ సొసైటీవారికి, లాభము మినహా బాధ ఏమియులేదు. అవనిగడ్డ, వికొత్తపాలెము, చినపోలంక, భావదేవరపల్లి, నాగాయిలంక సొసైటీకూడా అదనపు సొమ్ము వసూలుచేస్తూ రైతులను యిబ్బందికి గురిచేస్తున్నారు రైతులకు ఎరువులు సకాలములో సప్లయి కానందున భూములకు ఉపయోగము లేకుండా పోవుచున్నది. కనుక జిల్లా వ్యవసాయశాఖవారు వెంటనే తగిన చర్యతీసుకొని పై సొసైటీవార అదనంగా వసూలు చేయుచున్న పద్ధతిని అరికట్టవలసినదిగానూ, దివిసీమలోని అన్ని భూములకు ఎరువులు సకాలములో సప్లయి అవుటకుగాను కృష్ణా కో-ఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ వారిచే బ్రాంచీలు తెరిపించి, రైతులకు సకాలంలో కంట్రోలు ధరలకు ఎరువులు పంపిణీ అయ్యే విధముగా చేయవలసిందిగాను కోరుచున్నాను.

బల్లపల్లి శ్రీనివాసరావు,
అధ్యక్షుడు,
కోడూరు పంచాయతీ

స్కూళ్ళ డిప్యూటీఇన్‌స్పెక్టర్ల జీతాల నిర్ణయంలో లోటు

ఆర్యా,

నేటి పంచాయతీ రాజ్యంలో అందరు విస్తరణాధికార్లకంటే స్కూళ్ళ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లకు అదనపు బాధ్యతలు, నిర్వహణమైన కార్యక్రమాలు చాలా ఎక్కువగావున్నాయి. ఆనాటి డి॥ ఇన్‌స్పెక్టర్లకు స్కూళ్ల తనిఖీలు, ప్రభుత్వ పరీక్షల్లో పర్యవేక్షణ మొదలగు పరిమితమగు పనియుండేది నేడు ప్రాథమికవిద్య సమితులచేతుల్లో పడడంవలన డి॥ ఇన్‌స్పెక్టర్లకు జవాబుదారీ ఎక్కువైనది. పరీక్షా కార్యక్రమం గాక యీనాడు నిర్బంధవిద్య, మధ్యాహ్న భోజనములు, వయోజన విద్య, పాల పొడి సరఫరా, ప్రణాళికా సంబంధమగు వివరముల సేకరణ, సమితిస్థాయీ సంఘములకు అజెండాలు, సంక్షిప్త సమాచారములు వ్రాయుట మొదలగు యెన్నిరకాల అదనపు బాధ్యతలు నెత్తిపై బడినవి. పాఠ్యగ్రంథాల అమ్మకం కూడా అప్పగింపబడినది.

ఈనాటి సమాజ వికాస కార్యక్రమాల్లో ప్రాథమిక విద్యకు ప్రధాన స్థానం యివ్వబడినది. నిత్యనిరంతర కార్యభారంతో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు పాఠశాలలు 'విజిట్లు' పాలుసరి పరీక్షలు నిర్ణీత వ్యవధిలో ముగింపలేకున్నారు. సమితి అధ్యక్షులచే నియమింపబడిన తాత్కాలిక గుమాస్తాలు పని తెలియక, పని చేయక నూరింట 75 పాళ్లు గుమాస్తాపనులను డి॥ ఇన్‌స్పెక్టర్లే స్వయముగా చేసికొనవలసి వచ్చుచున్నది.

సమితి బృందంలో యింతటి కార్యభారాన్ని నిర్వహిస్తూ వున్న డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ల జీతము కొత్తస్కేలు ప్రకారం రూ. 130 /-లుగా నిర్ణయించటం వేతన నిర్ణయంలోని ప్రాథమిక సూత్రాలకే భంగకరముగా నున్నది. పరిమితమైన పనిగల యితర విస్తరణాధి కార్లకు రూ. 150 /-లు మొదట 220 /-ల వరకూ నిర్ణయించి ఊపిరి సలుపని పనిలో నిమగ్నమయే డి॥ఇన్‌స్పెక్టర్లకు కేవలం రూ.130/-లు మాత్రం యివ్వటం న్యాయ విరుద్ధం.

పోతే మొన్న మొన్నటివరకు డి॥ ఇన్‌స్పెక్టర్లు ఆంధ్ర టి. ఎ రూల్సు ప్రకారం ప్రయాణభత్యాలనుపొందగా ఆ పద్ధతి న్యాయవిరుద్ధమని, అందరి విస్తరణాధికార్లకు వలెనే వీరికికూడా ఎఫ్. టి. ఎ. మాత్రమే యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

టి. ఎ యివ్వటానికి న్యాయసూత్రాల్ని వల్లించే ప్రభుత్వం జీతాల విషయంలో కూడా న్యాయాన్ని మనస్సులో నుంచుకొని కష్టమునుబట్టి, బాధ్యతలనుబట్టి జీతములను నిర్ణయించటం చాలా సమంజసం.

"ఒక బాధితుడు"

విద్యాశాఖాధికార్ల జాప్యం

ఆర్యా,

"ఆశపడి ఆకులంకణాలు చేస్తే ఆ రోజు జొన్నకూడే" అనే సామ్యం సార్థకత పొందుతున్నట్లు కన్పిస్తూంది

పాఠశాలలు ప్రభుత్వం తీసికొంటుంగా అని వినగానే ఒక్కుమ్మడి గంతేసింది ఉపాధ్యాయలోకం. తీరా చదివిమాస్తే అన్నీ బాధలే ముఖ్యంగా ఒక్క విషయం. మేనేజర్ల అవకతవకలవల్ల కొన్ని పాఠశాలల రికగ్నిషన్లు రద్దు పరచింది ప్రభుత్వం. ఉపాధ్యాయులు మాత్రం అదే పాఠశాలను సక్రమంగా నడుపుతూ ఉన్నారు. కొంత కాలానికి జిల్లా పరిషత్తువారు ఆ పాఠశాలను ఆఉపాధ్యాయులతో సహా తీసుకొని పరిపాలించ సాగారు. మరి రికగ్నిషన్లు రద్దు కాబడి జిల్లా పరిషత్తువారు తీసికొనే మధ్యకాలం గతి ఏమిటి? దీనిని తీర్చేదెవరు? ఏ విద్యాశాఖాధికారిని అడిగినా "పైకి వ్రాశాం" యింకా ఆర్డర్లు రాలేదంటారు. పే ఫిక్సేషన్ సంగతి అడిగితే, మీ బ్రేక్ పిరియడు సంగతి తేలువరకు అంతే అంటారు పరిషత్తువారు. అలాంటి చిన్న చిన్న విషయాలను కాలక్షేపణ చేయక త్వరలో తేలగలరని మనవి ఇట్లు

ఒక ఉపాధ్యాయుడు.

బుగ్గవాగుడాం కార్మికుల ఇక్కట్లు

ఆర్యా,

నాగార్జున సాగర్ కుడి కాల్వ పనిలో "బుగ్గవాగుడాం"ను కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నారు ఈ బుగ్గవాగుడాం మాచెర్లకు 8 మైళ్ళ దూరంలో వున్న మంచికల్లు గ్రామ సమీపంలో నిర్మిస్తున్నారు. అక్కడ వర్కుచార్జిడ్, ఎన్. ఎం. ఆర్ పనవారు సుమారు నాలుగు వందలమంది పనిచేస్తున్నారు ఆ ప్రదేశంలో రోడ్డు రహదారిగాని, ఆస్పత్రిగాని జీవితావసర సరుకుల దుకాణాలుగాని లేవు డిపార్టుమెంటులో పనిజేస్తున్న వర్కుచార్జిడ్‌పనివారికి తడికలతో నావీ కాలని యిళ్ళను నిర్మించారు. ఈ పనివారంతా సరుకులు కొనుక్కోడానికి ఇతర అవసరాలకు మాచెర్లకే వెళవలసి ఉంటుంది వర్షాకాలంలో జీపులుతప్ప యింకేబండ్లుగూడ తిరగడానికి వీలుపడదు.

ఈ పనివారు తమ కష్టాలను అధికారులకు మనవి చేసుకొన్నప్పటి "చూస్తాము, చేస్తాము" అని మూడు సంవత్సరాలనుండి కాలయాపన చేస్తున్నారు.

ఇప్పుడైనా పనివారికి ఈక్రిందే సదుపాయాలు కల్గింప గోరుతున్నాను.

కారంపూడిలోని డాక్టరును బుగ్గవాగుకు మార్చాలి, నిత్యజీవితావసరవస్తువులకుగాను సహకార స్టోర్సును యేర్పాటు చేయాలి. బుగ్గవాగు కాలనీ నుండి కంభంపాడు వంతెనవరకు మెటల్ రోడ్డును నిర్మించాలి. కాలనీలో పాకీదొడ్లను సక్రమ పద్ధతిలో నిర్మించాలి. ఇండ్లకు వేసిన కరెంటు పన్ను కార్మికులనుండి వసూలు చేయకూడదు ప్రతి గదికి కనీసం ఒకబల్బు ఏర్పాటు చేయాలి.

అత్యవసర పరిస్థితులలో కార్మికులు మాచెర్ల వెళ్ళడానికి ప్రతిరోజూ ఒక లారీ ఏర్పాటు చేయాలి ఇట్లు

కె. సుబ్బారావు

గిడ్డంగి భవనానికి శంకుస్థాపన

పోలవరం, ఆగస్టు 22

సాంద్ర వ్యవసాయ పథకం క్రింద పోలవరం ఏజన్సీబ్లాకు కేపల్లెవాడ సహకార సంఘ గిడ్డంగి భవనానికి ఈ నెల 18 వ తేదీన జిల్లా కలెక్టరు శంకుస్థాపన చేశారు. ప్రగడపల్లి గ్రామస్థులు 25 సెంట్లస్థలాన్ని విరాళంగా ఇచ్చారు.

కమ్యూనిస్టుపార్టీకి విరాళాల వసూలు

బోగోలు ఆగస్టు 24

మొన్న దక్షిణనెల్లూరుజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ బసవారెడ్డి శంకరయ్య, తాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యులు శ్రీ అల్లంపాటి రామచంద్రారెడ్డి, శ్రీ యన్నాబత్తుల బలరామయ్య, గ్రామ కమ్యూనిస్టుశాఖసభ్యులు శ్రీ మెతుకు వెంకయ్యగార్లు కలిసి దళంగా కమ్యూనిస్టుపార్టీ విరాళములు వసూలు ప్రారంభించారు 15 మంది వద్ద రు. 44 అప్పటికప్పుడే వసూలు అయింది మరొక రు. 35-50 వరకూ పైసలు వాగ్దానాలు వచ్చాయి

బంగారు వెండి ధరలు

విజయవాడ, ఆగస్టు 28
[మధ్యాహ్నం 1 గంట]

మేలిమి పాళ్ళా 10 గ్రా.	రు. 137-00
మూస 10 గ్రాములు	రు. 137-00
సవరను 8 గ్రాములు	రు. 100-00
వెండి 1 కిలోగ్రాం	రు 214-00
వెండి 10 గ్రాములు	రు. 2-25

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, ఆగస్టు 28

విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసరు గారు అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకుధరలు. (ఒక క్వింటాల్: 100కిలోగ్రాములు లేక 220½ పౌనులు)

ధాన్యం

సంబర్లు	విజయవాడ	45-00
,,	కాకినాడ	43-78
అక్కుళ్ళు	విజయవాడ	38-00
,,	తాడేపల్లిగూడెం	37-50
,,	కాకినాడ	38-97
,,	ఆముదాలవలస	38-66
సన్న కృష్ణ కాటుకలు:		
	తాడేపల్లిగూడెం	40-13
పన్నాలు:	ఆముదాలవలస	40-00
ములగోలుకులు:	నెల్లూరు	48-53

మిల్లు బియ్యం

పన్నాలు	విజయవాడ	64-19
,,	ఆముదాలవలస	63-63
అక్కుళ్ళు:	విజయవాడ	58-50
	తాడేపల్లిగూడెం	58-11
,,	కాకినాడ	58-60
,,	ఆముదాలవలస	59-09
సన్నకృష్ణ కాటుకలు.		
,,	తాడేపల్లిగూడెం	64-19
సంబర్లు	కాకినాడ	69-66
,,	చిత్తూరు	72-29
మొలగొలుకులు	నెల్లూరు	70-00

వేరుశనగ

కాయలు	విజయవాడ	62-00
,,	నంద్యాల	69-38
,,	ఆదోని	69-45
,,	విజయనగరం	58-62
పప్పు	విజయవాడ	86-00
,,	నంద్యాల	92-50
,,	ఆదోని	90-00
,,	విజయనగరం	90-67
నూనె	విజయవాడ	187-00
,,	నంద్యాల	181-20
,,	ఆదోని	188-50
,,	విజయనగరం	186-67

అపరాలు

కందులు	విజయవాడ	56-00
,,	గుంటూరు	54-00
,,	ఆముదాలవలస	44-08
మినుములు	విజయవాడ	86-00
,,	గుంటూరు	90-00
,,	ఆముదాలవలస	73-13
పెసలు	విజయవాడ	54-00
,,	గుంటూరు	48-00
,,	ఆముదాలవలస	54-50
శనగలు	విజయవాడ	47-50

బెల్లం

మొదటిరకం, అనకాపల్లి	70-00
మూడవరకం అనకాపల్లి	62-50
మొదటిరకం, చిత్తూరు	59-00
మూడవరకం ,,	51-66

జీడిపప్పు

వేటపాలెంలో.

	అమెరికన్‌రకం	454-54
,,	దేశవాళీ	409-09
,,	బద్దలు	400-00
,,	ముక్కలు	309-09

మిర్చి

దేశవాళీ	గుంటూరులో	225-00
జె 2రకం	,,	215-00
చిన్న రకం	,,	225-00

నెయ్యి

గుంటూరులో	610-00

నిమ్మకాయలు

విజయవాడలో, 1,000 కి
రు 6-00 నుంచి రు 15-00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు 152-50
	కాయ్యాను	1ʹ4-37
కడపలో,	కొమ్ములు	రు 164-00
	దుంపలు	151-50

జనపనార

మొదటిరకం:	విజయనగరం	57-61
	ఆముదాలవలస	49-33
రెండవరకం:	విజయనగరం	54-93
	ఆముదాలవలస	48-00
మూడవరకం:	విజయనగరం	50-98
	ఆముదాలవలస	46-66

కొబ్బరికాయలు

1 000 కి	కొత్తవి.	పాతవి
విజయవాడ	195-00	210-00
రాజమండ్రి	145-00	185-00
పాలకొల్లు:	145-00	185-00

ప్రభుత్వ సంస్థల పార్లమెంటు కమిటీ

రాజ్యసభ నుండి అసోసియేట్ సభ్యులను నియమించడంపై సభ్యుల అభ్యంతరం

న్యూఢిల్లీ, ఆగస్టు 27

ప్రభుత్వరంగంలోని సంస్థల పార్లమెంటు కమిటీకి రాజ్యసభనుండి కొంతమంది అసోసియేట్ సభ్యులను నియమించాలనే ప్రభుత్వసూచనకు రాజ్యసభలోని ప్రతిపక్షనాయకులు, కొంతమంది కాంగ్రెసుసభ్యులు తమ అభ్యంతరాలను తెలియజేశారు.

పరిశ్రమలమంత్రి శ్రీ కె. సి. రెడ్డి, ప్రభుత్వ రంగంలోని సంస్థల పార్లమెంటు కమిటీ నియామకం కోసరం తీర్మాన ప్రతిపాదన నోటీసు యిచ్చారని, రాజ్యసభ హక్కులు, అదనపు సదుపాయాల సమస్య యీ ప్రతిపాదనలో ఏర్పడుతున్నవని ప్రతిపక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా స్పీకరుకు తెలియపరచారు.

లోక్‌సభనుండి ఎన్నుకున్న పదిమంది సభ్యులను, అసోసియేటు సభ్యులుగా రాజ్యసభనుండి అయిదుగురిని నామినేటు చేయటానికి రాజ్యసభ అంగీకరించాలని ఆ ప్రతిపాదనలో ఉందని శ్రీ భూపేష్ తెలియజేశారు.

ఈ కమిటీకి రాజ్యసభ నుండి నామినేట్ చేయటంద్వారా, యీ సభ సభ్యులను, కమిటీలో రెండవతరగతికి చెందిన సభ్యులుగా చూడాలని ప్రభుత్వం తలుస్తోందన్నారు.

అందువల్ల "ఈ సభ యీ సూచనకు తమ తీవ్ర అభ్యంతరాన్ని తెలియజేస్తోందనీ, పరస్పర సంప్రతింపులు జరిగి, ఒక అంగీకార ఒడంబడికకు వచ్చేవరకు యీ ప్రతిపాదనను చర్చించకూడద"ని లోక్‌సభ స్పీకరుకు తెలియజేయుమని అధ్యక్షుణ్ణి కోరారు.

నాథ్‌సాహి తమదన్న నేపాల్ కోర్కె

పరిశీలనలో గలదని ప్రధాని నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 27

బీహార్‌లో చాంపరాన్ జిల్లాలోని నాథ్‌సాహి అడవులలో భాగంపై నేపాల్ కోరుతున్న హక్కు విషయంలో నేపాల ప్రభుత్వంతో కేంద్రప్రభుత్వం సంప్రతింపులు జరుపుతోందనీ, యీ విషయం యింకా పరిశీలనలో ఉందనీ ప్రధాని నెహ్రూ నేడు శ్రీ భక్తదర్శన్‌కు యిచ్చిన వ్రాతమూలక సమాధానంలో తెలియజేశారు.

ఆ అడవి ప్రాంతం ప్రస్తుతం ఎవరి స్వాధీనంలో ఉంది అని వచ్చిన ప్రశ్నకు శ్రీ నెహ్రూ జవాబిస్తూ, నేపాల్ ప్రభుత్వం చెట్లను వేలం వేయటం, కొంత అడవి సంపదను తీసుకుపోవడం మినహా, ఆ ప్రాంతం స్వాధీనం చేసుకున్నట్లు యింతవరకు చెప్పలేదన్నారు. ఆ ప్రాంతంపై బీహార్ ప్రభుత్వం, రెవిన్యూ, పోలీసు, జనరల్ పరిపాలన వ్యవహారాలలో పూర్తి అధికారం చెలాయిస్తోంది అని కూడా తెలియజేశా.

విజయవాడలో మునిసిపల్ ఎన్నికలు ముగింపు

విజయవాడ, ఆగస్టు 27

విజయవాడ మునిసిపల్ ఎన్నికలు టి రెండు ఘటనలు మినహా డు ప్రశాంతంగా ముగిశాయి. అన్ని ర్డులలోనూ సగటున అరవై అయిదు ండి డెబ్బై అయిదు శాతం ఓట్లు లయ్యాయి

ఉదయం 8-9 గంటలమధ్య వర్షం రాటం వలన ఉదయం పోలింగు ందంగా సాగింది.

మధ్యాహ్నం వాతావరణం బాగుం టవలన పోలింగు కొంచెం ము గా సాగింది

సమితి అభ్యర్థిపై హత్యా ప్రయత్నమా?

18వ వార్డు సమితి అభ్యర్థి శ్రీ స్తగిరిని ఉదయం విందిపేటలో ంటూరు రాడి అనే రహిమాన్ తితో పొడవబోగా, పట్టుకొని రెండవ లీసు స్టేషన్ డిటెక్టివ్ సబిన్‌స్పెక్టరుకు తో సహా అప్పగించారు.

రహిమాన్‌ను అరెస్టు చేశారు.

రెండవ వార్డులో చిన్న గలాటా గినట్లు, ఇద్దరికి స్వల్పగాయాలు తగిలి ట్లు తెలుస్తోంది.

ఓట్లలెక్కింపు బుధవారం ఉదయం ంటలకు ప్రారంభమౌతుంది (వి వి)

నెల్లూరులో బావుటాబీడీ ఫ్యాక్టరీ మూసివేత

నెల్లూరు, ఆగస్టు 27

ల్లూరులోని బావుటాబీడీ ఫ్యాక్టరీ జమాని 28 వ తేదీరాత్రి అకస్మా ఫ్యాక్టరీని మూసివేసి ఎక్కడికో వెళ్ళిపోయాడు ఆయన తెలియడంలేదు 150 మంది కార్మికులు పనిలేకుండా ఉన్నారు కార్మిక సంఘం కలెక్టరుకు ఈ విషయాన్ని తెలియజేసింది. కార్మికులు ఆందోళన చెందుతున్నారు.

సోవియట్ చే మరో అణు పరీక్ష

స్టాక్‌హోమ్, ఆగస్టు 27

సోవియట్ నేడు మరో కొత్త అణుపరీక్ష జరిపినట్లు స్టాక్‌హోమ్‌లోని భూగర్భ పరిశోధన యంత్రాలు కనుగొన్నాయి

లావోస్ ప్రభుత్వ అధికారం మిశ్రమ మంత్రివర్గ అధీనం

వియంతియాన్, ఆగస్టు 72

రెండు నెలల నాడు ఏర్పడిన లావోస్ మిశ్రమ మంత్రివర్గం, మితవాద వర్గ నాయకుడు బౌనోం ఆధిపత్యాన గల ప్రభుత్వం నుండి నేడు లాంఛన ప్రాయంగా అధికారాన్ని స్వీకరించింది.

ఈ మితవాద వర్గంలో ప్రముఖుడు జనరల్ ఫౌమినోసవాన్ తన రక్షణశాఖను ప్రధాని సౌవన్నా ఫౌమాకు అప్పగించి తన కార్యాలయాన్ని విడిచి పోయారు.

అమలాపురం విద్యార్థుల సమ్మె విరమణ

అమలాపురం ఆగస్టు 27

ఆరు రోజులనుండి సాగిస్తున్న సమ్మెను, అమలాపురం విద్యార్థులు నేడు ముగించారు

రెండు రోజులనుండి ముగ్గురు విద్యార్థులు శ్రీయుతులు ఎం. ఎ. సుబ్బారావు, ప్రభాకర నారాయణమూర్తి, బి. విశ్వేశ్వరరావుగార్లు నిరాహారదీక్ష వహించి ఉన్నారు వారుకూడ, తమ దీక్షను నేడు విరమించారు

కళాశాల అనుబంధాన్ని ఎందుకు రద్దుచేయకూడదో కారణం తెలుపవలసిందిగా అమలాపురం కళాశాలకు ఆంధ్ర విశ్వవిద్యాలయం నోటీసు జారీ చేసింది ఆ సందర్భంలో విద్యార్థులు సమ్మె ప్రారంభించారు.

కళాశాలను ప్రభుత్వంస్వాధీనం చేసుకొనవలసినదిగా కూడ విద్యార్థులు డిమాండ్ చేశారు.

కళాశాల కమిటీలోని ముఠాతగాదాలను రాజీపరిష్కారానికై రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు, జిల్లా మునిసిఫ్ ప్రయత్నించారు.

విశ్వవిద్యాలయం ప్రతిపాదించిన పరిష్కార మార్గానికి అంగీకరించడమైంది. పాత కమిటీయే పనిచేస్తూ ఉంటుంది. శ్రీరామ భద్రరాజుగారే అధ్యక్షుడుగా ఉంటారు అయితే ఏ నిర్ణయాలకైనా మూడింట రెండు వంతుల మెజారిటీ రావాలని అంగీకరించారు. (వి. వి)

ఆవడి భారీ వాహనాల ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, ఆగస్టు 27

ఆవడిలో ప్రభుత్వం నిర్మించడానికి నిర్ణయించుకున్న భారీ వాహనాల ఫ్యాక్టరీకి 16 కోట్లు ఖర్చవుతుందని, ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించడానికి పూనుకొన్న నాటినుండి మూడేళ్ళలో నాటికి 85 పాళ్లు స్వయంపోషకం కాగలదని రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు

మువత్తు పూజా మునిసిపల్ ఎన్నికలు

బహిష్కరించాలని జిల్లా కాంగ్రెస్ నిర్ణయం

ఎర్నాకులం, ఆగస్టు 27

ఎర్నాకులం జిల్లాలోని మువత్తుపూజా మునిసిపల్ ఎన్నికలను బహిష్కరించడానికి జిల్లా కాంగ్రెస్ యించింది.

కమ్యూనిస్టు మంత్రివర్గం అధికారంలో ఉండగా మువత్తుపూజా పంచాయతీని మునిసిపాలిటీగా మార్చిందనే సాకుతో తాము బహిష్కరించడానికి మని జిల్లా కాంగ్రెస్ ప్రతినిధి తెలియజేశారు మునిసిపాలిటీని రద్దుచేసి పంచాయితీ ఏర్పాటు చేసేవరకు ఆందోళన చేస్తామనికూడా తెలియజేశారు.

గుడివాడలో అఖిలపక్ష సదస్సు

అదనపు భూమిశిస్తు బిల్లుకు వ్యతిరేకాందోళన

గుడివాడ, ఆగస్టు 27

అదనపు భూమిశిస్తుబిల్లుకు వ్యతిరేకాందోళన సాగించేందుకై కృష్ణాజిల్లా అఖిలపక్షసదస్సు సెప్టెంబరు 4 వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు గుడివాడలో జరుగుతుంది.

సదస్సు అనంతరం 6గంటలకు బహిరంగ సభ జరుగుతుంది.

సభలో శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం (ఆంధ్ర ప్రజాపార్టీ అధ్యక్షులు), వై. వి. కృష్ణారావు(ఆం. రైతు సంఘ అధ్యక్షులు), నండూరి ప్రసాదరావు (అఖిలభారత రైతునాయకులు), వెల్లంకి విశ్వేశ్వరరావు (ఎం. ఎల్. ఎ, జిల్లారైతుసంఘ అధ్యక్షులు), పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (యం. యల్. ఎ), గంజి రామారావు (యం. యల్. ఎ), తుమ్మల చౌదరి (ఆంధ్ర సోషలిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులు), పెద్యోటి వెంకట్రావు (కృష్ణాజిల్లా జనసంఘ్ అధ్యక్షులు), డాక్టర్ టి. వెంకటేశ్వరరావు, గుంటూరు బాపనయ్య (యం. యల్. ఎ), పెదసింగు లక్ష్మణరావు (యం. యల్. ఎ) గార్లు ప్రసంగిస్తారు.

గ్రామ ప్రజలంతా నిరాహారదీక్ష

మదురై, ఆగస్టు 27

మద్రాసు రాష్ట్రంలోని రామనాద్ జిల్లా మిలాగనూరు గ్రామస్థులంతా నిన్న ఒక్కనాడు నిరహారదీక్ష పూనారు.

వైగైనది రిజర్వాయరు నీటిని పొరుగూరి రైతులు ఉపయోగించుకొంటున్నందుకు నిరసనగా ఆ అంశాన్ని ప్రభుత్వదృష్టికి తెచ్చేందుకు ఈ నిరాహారదీక్షను గ్రామసులు పూనారు.

గోదావరి కాలువల ప్రాజెక్టు: తిరిగి సవరించాలని రాష్ట్రానికి కేంద్రంతాఖీదు

న్యూఢిల్లీ, ఆగస్టు 28

పోచంపాడు ప్రాజెక్టును గోదావరి కాలువల ప్రాజెక్టుగా సవరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిందని, సాంకేతికరీత్యా ఆ ప్రాజెక్టును కేంద్ర జల విద్యుత్ కమిషన్, అడ్వైజరీ కమిటీ పరిశీలించాయని లోక్‌సభలో ఇరిగేషన్ ఉపమంత్రి శ్రీ అలగేశన్ చెప్పారు.

ఈ ప్రాజెక్టును తిరిగి సవరించాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరామనీ, వారి నివేదిక కోసం ఎదురుచూస్తున్నామనీ మంత్రి శ్రీ పి. వెంకటసుబ్బయ్య ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

కొత్త ప్రభుత్వ ప్రెస్సుల నిర్మాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

కేరళలోని కొరట్టివద్ద ప్రింటింగ్ ప్రెస్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదించిందని రాజ్యసభలో నేడు వర్క్సు డిప్యూటీ మంత్రి శ్రీ నాస్కర్ ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు సంత్రగాచి, (కలకత్తా), నజఫ్‌గర్ రోడ్డు (ఢిల్లీ) లో మరిరెండు ప్రెస్సుల నిర్మాణానికి పథకాలు తయారవుతున్నాయని తెలిపారు.

కలకత్తా ప్రెస్సులో అనేక యంత్రాలు మూలపడిఉన్నాయని, విద్యుత్‌కొరత ఇందుకు కారణమని అన్నారు ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని మంత్రి అన్నారు.

సింహళంలోని భారతీయులు భారతదేశ పౌరసత్వం స్వీకరించే విషయంలో సింహళ ప్రభుత్వం ఇవ్వదలపెట్టిన ప్రోత్సాహ పద్ధతులు వివరిస్తూ ఆ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలను విదేశ వ్యవహారాల సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ స్థూలంగా వివరించారు.

ఆసియా ఆటల పోటీలు

మిల్ఖాసింగ్ విజయం

400 మీటర్ల పరుగు పందెంలో

జకార్తా, ఆగస్టు 27

ఆసియా ఆటలపోటీల్లో 4 వందల మీటర్ల పరుగు పందెంలో భారత క్రీడాకారుడు మిల్ఖాసింగ్ నేడు గెలుపొందాడు

4 వందల మీటర్ల పరుగుపందెంలో ద్వితీయస్థానాన్ని కూడ భారతదేశమే గెలుచుకొన్నది. మిల్ఖాసింగ్ తర్వాత మఖన్‌సింగ్ వచ్చారు కనుక మరో రజతపతకం భారతదేశానికి లభించింది.

కంచుపతకం జపాన్‌కు వెళ్ళింది.

5 వేల మీటర్ల పందెంలో పాక్ గెలుపు

ఐదువేల మీటర్ల పరుగుపందెంలో పాకిస్తాన్ క్రీడాకారుడు ముబారక్ షా ప్రథముడుగా వచ్చి బంగారు పతకాన్ని గెలుచుకొన్నాడు. ఆసియా ఆటల పోటీల్లో ఆయన కొత్తరికార్డును కూడ స్థాపించాడు.

10 వేల మీటర్ల పరుగులో బంగారు పతకాన్ని పొందిన భారతీయుడు తరలోక్‌సింగ్‌కు ఈ పందెంలో [illegible] పతకం లభించింది వెండిపతకాన్ని జపాన్ గెల్చుకొన్నది

మూడు కొత్తరికార్డులు

మూడు ఈవెంట్సులో నేడిక్కడ కొత్త రికార్డులు స్థాపించబడ్డాయి

హేమర్ త్రోలో జపాన్ క్రీడాకారుడు ఓకామోటో బంగారు పతకాన్ని గెల్చుకొని కొత్త రికార్డును స్థాపించాడు.

స్త్రీల హైజంప్‌లో జపాన్ యువతి కుమారి కీనుకోనుత్సూమి కొత్త రికార్డు స్థాపించింది.

110 మీటర్ల హర్డిల్సు పందెంలో ఇండొనీసియా క్రీడాకారుడు ముహమ్మద్ సారెంగత్ కొత్తరికార్డు సృష్టించాడు.

కాంబోడియాపై ఇండియా గెలుపు

వాలీబాల్ పోటీలో

జకార్తా, ఆగస్టు 27

ఆసియా ఆటల పోటీల్లో వాలీబాల్ పోటీలో కాంబోడియాపై భారతదేశం నేడు గెలుపొందింది

భారతదేశం వరుసగా మూడు గేములు గెలుచుకొన్నది.

కొరియాకు బంగారు పతకం

3 వందల మీటర్ల రైఫిల్ షూటింగ్‌లో కొరియా ప్రథమ స్థానాన్ని పొంది బంగారు పతకాన్ని గెల్చుకొన్నది.

భారతదేశం ద్వితీయ స్థానాన్ని పొంది వెండిపతకాన్ని గెల్చుకొన్నది

థాయ్‌లాండ్ మూడో స్థానం పొందింది

గత రెండు ఆసియా ఆటల పోటీల్లో ఇందులో ఫిలిప్పైన్సు గెలుపొందింది.

ఇండియాకు నాల్గో బంగారు పతకం

కుస్తీ పోటీలో

జకార్తా, ఆగస్టు 27

ఆసియా ఆటలపోటీలో గ్రీక్-రోమన్ స్టయిల్ కుస్తీపోటీల్లో భారతీయుడు "హింద్ కేసరి" గణపతి అండాల్కర్ నేడు బంగారు పతకాన్ని గెలుచుకొన్నాడు

ఈ విజయంతో భారత దేశానికి ఇంతవరకు నాలుగు బంగారు పతకాలు లభించాయి

ఈ పోటీలో రజత పతకం పాకిస్తాన్‌కు, కంచు పతకం జపాన్‌కు వెళ్ళాయి

అలాంటి మరో పోటీలో భారతీయ పహిల్వాన్ మారుతీమణి రజత పతకాన్ని గెలుచుకొన్నాడు

కుస్తీపోటీలలో భారత వస్తాదుల విజృంభణ

జకార్తా, ఆగస్టు 27

గ్రీక్-రోమన్ పద్ధతి కుస్తీపోటీలలో భారత వస్తాదులు మొత్తం రెండు స్వర్ణపతకాలను, మూడు రజితపతకాలను ఒక కాంస్య పతకాన్ని సంపాదించారు. ఆసియా ఆటల పోటీలలో గ్రీక్-రోమన్ స్టయిలు కుస్తీ పోటీలలో భారతీయులు పాల్గొనడం ఇదే మొదటిసారి

ఈ పోటీలలో మొదట స్వర్ణ పతకాన్ని ఫ్లైయి వెయిట్ తరగతిలో మాల్వా సంపాదించాడు. రెండవ స్వర్ణపతకాన్ని గణపత్ అండాల్కర్ హెవీవెయిట్ తరగతిలో గెలుచుకొన్నాడు.

లైట్ హెవీవెయిట్ తరగతిలో మారుతీమాళి, మిడిల్ వెయిట్ తరగతిలో సజ్జన్‌సింగ్, లైట్ వెయిట్ తరగతిలో ఉదయచంద్ రజిత పతకాలు పొందారు. బాంటమ్‌వెయిట్ తరగతిలో నారాయణ్ ఘూమే కంచు పతకం సంపాదించాడు

పతకాల సంఖ్యలో భారత దేశానికి ద్వితీయ స్థానం

జకార్తా, ఆగస్టు 27

ఆసియా క్రీడోత్సవంలో మొదటి మూడురోజులలోను జరిగిన పోటీలలో భారతదేశం నాలుగు స్వర్ణపతకాలను, ఆరు రజిత పతకాలను, రెండు కంచు పతకాలను గెలుచుకొన్నది. పతకాల సంఖ్యలో జపాను అగ్రస్థానం, భారతదేశం ద్వితీయస్థానం వహిస్తున్నాయి.

పతకాల వివరాలు.

	బంగారు	వెండి	కంచు
జపాను	16	10	6
భారతదేశం	4	6	2
ఇండొనీషియా	4	0	6
పాకిస్తాన్	3	6	3
థాయిలెండు	1	2	2
ద. కొరియా	1	1	2
మలయా	0	2	3
ఫిలిప్పైన్సు	0	1	2
బర్మా	0	1	0
సింహళం	0	1	0

ఆఫ్ఘనిస్తాన్, కాంబోడియా, హాంకాంగ్, ఉత్తర బోర్నియో, సారవాక్, సింగపూర్, దక్షిణవియత్నాంలకు ఇంతవరకు ఒక్క పతకంకూడా లభించలేదు.

1500 మీటర్ల హీట్సులో భారత ఆటగాళ్ల గెలుపు

జకార్తా, ఆగస్టు 27

నేడు జరిగిన 1500 మీటర్ల పరుగు పందెం హీట్సు రెండింటిలో భారత క్రీడాకారులు అమృత్ పాల్, మొహిందర్ సింగ్‌లు ప్రథములుగా వచ్చారు. రేపు ఫైనల్సు జరుగుతాయి.

శుక్రుని వైపుకు అమెరికా పంపిన రాకెట్

సరిగానే పనిచేస్తున్నదని ప్రకటన

పసడీనా, (కాలిఫోర్నియా) ఆగస్టు 28

అమెరికా శాస్త్రజ్ఞులు నిన్న శుక్రగ్రహం వైపు ప్రయోగించిన మారినర్-2 రకం రాకెట్ సరిగానే పని చేస్తున్నదని, ప్రయోగం జరిగిన అయిదు గంటల తరువాత ప్రకటించారు.

తాజా అంచనాలనుబట్టి ఈ రాకెట్ ప్రయోగం జయప్రదం కాగలదని తాము అనుకొంటున్నామని వారు ప్రకటించారు.

మారినర్‌లోని పరిస్థితులనుబట్టి దీని గమ్యమార్గంనిర్ణీతమార్గానికి 2,50,000 మైళ్ళ దూరంలో వుంటుందని జెట్ చోదకయంత్ర పరిశోధనాగార ప్రతినిధి అన్నారు.

కాని, సెప్టెంబరు 4న తాము మారినర్‌లో మరో చిన్న రాకెట్ మోటారును పనిచేయించటం ద్వారా దీన్ని మళ్ళీ నిర్ణీత మార్గంలోనికి మళ్ళించగలమని ఆయన అన్నారు.

ఇప్పటికి 1,60,000 మైళ్ళు పయనించినదని ప్రకటన

తాము ప్రయోగించిన రాకెట్ 17 గంటలలో 1,60,000 మైళ్లు పయనించినదని అమెరికా శాస్త్రజ్ఞులు ప్రకటించారు.

ఇది శుక్రునికి 25 వేల మైళ్లదూరంలోకి వెళ్ళితే ఎంతో ఉపయోగకరమయిన సమాచారం అందివ్వగలదని వీరన్నారు

కొంతగురి తప్పినా, మొదట నిర్ణయించినట్లు శుక్రునికి పదివేల మైళ్ళ దూరాన ఈరాకెట్ పయనించగలదనే ఆశాభావం వీరు వ్యక్తం చేశారు.

ఎగువ సీలేరు ప్రాజెక్టు వివాదం

తాము కలుగజేసుకోవలసిన అవసరం లేదని కేంద్ర మంత్రి జవాబు

న్యూఢిల్లీ, ఆగస్టు 28

ఎగువ సీలేరు ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ఆంధ్ర, ఒరిస్సా ప్రభుత్వాలమధ్య ఏర్పడిన వివాదంలో కలుగచేసుకోనవలసిన అవసరం ఉన్నట్లుగా తాము ఇంతవరకు భావించలేదని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖా ఉపమంత్రి శ్రీ అలగేశన్, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కొల్లా వెంకయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

ఈ సమస్యపై ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులూ సమావేశమై చర్చలు జరిపారనీ, ఈ చర్చలు ఇంకా కొనసాగుతున్నాయనీ మంత్రి తెలియజేశారు.

ఉత్తర ప్రదేశ్‌లో వరదలు

21 జిల్లాలు దెబ్బతిన్నట్లు మంత్రి ప్రకటన

లక్నో, ఆగస్టు 27

వరదలు, నీరు నిల్వ ఉండటంవల్ల ఉత్తరప్రదేశ్‌లోని 21 జిల్లాలు దెబ్బతిన్నాయని రాష్ట్ర శాసన సభలో రెవిన్యూ మంత్రి హుకుంసింగ్ నేడు చెప్పారు

20 మంది మరణించారనికూడ ఆయన అన్నారు. 6 వేల 8 వందల 95 గ్రామాలు, 16 లక్షల 94 వేల మంది ప్రజలు వరదలవల్ల నష్టపోయారన్నారు

4½ లక్షల ఎకరాల భూమి దెబ్బతిన్నది రెండువేలకు పైగా గృహాలుపూర్తిగా నాశనమైపోయాయి.

పశ్చిమ రాజ్యాల ప్రతిపాదనలకు ఇండియా హర్షం

జెనీవా, ఆగస్టు 27

భూగర్భపరీక్షలను మినహాయించటూ అణుపరీక్షల నిషేధంపై ఒప్పందం కుదిరితే భూగర్భంలో కూడ పరీక్షలు స్వచ్ఛందంగా జరపకుండా ఉండవచ్చునని జెనీవా నిరాయుధీకరణ సభలో భారత ప్రతినిధి శ్రీ అర్థలాల్ నేడన్నారు.

అలాంటి ప్రతిపాదనను అమెరికా, బ్రిటన్లు చేయగా సోవియట్ యూనియన్ నిరాకరించింది.

స్వచ్ఛందంగా పరీక్షలు నిలపడం కష్టమేనని భారతదేశానికి తెలుసునని శ్రీ లాల్ చెప్పారు.

పరిమిత ఒప్పందానికై ముసాయిదాను ప్రతిపాదించి సంప్రతింపులకు పశ్చిమ దేశాలు సిద్ధపడటం హర్షించదగిందన్నారు. 1961 నవంబరు వైఖరికంటె పశ్చిమ రాజ్యాలు మరికొంత ముందుకు పోయాయన్నారు.

ప్రపంచ క్షేమంపట్ల ఆందోళన చెందుతున్నామన్న దేశాలే అణు పరీక్షలు జరపడం విచారకరమన్నారు. పశ్చిమ దేశాల ప్రతిపాదన హర్షించదగిందన్నారు.

……

సోవియట్ నిరాకరణ

జెనీవా, ఆగస్టు 27

తనిఖీ అవసరం లేకుండా అణు పరీక్షలను నిషేధిస్తూ పరిమిత ఒప్పందం చేసుకోవచ్చునన్న అమెరికా, బ్రిటన్ల ప్రతిపాదనను సోవియట్ యూనియన్ నేడు నిరాకరించింది

వాతావరణంలోను, ఆకాశంలోను, నీటిలోను మాత్రమే అణుపరీక్షలను నిషేధించాలన్న ఒప్పందాన్ని పరిపుష్టం చేయాలంటే భూగర్భ పరీక్షలుకూడ నిషేధించాలని ఇక్కడి నిరాయుధీకరణ సభలో సోవియట్ ప్రతినిధి కుజ్నెట్సోవ్ అన్నారు.

అమెరికా, బ్రిటన్లు ప్రతిపాదించిన ముసాయిదా ఒడంబడిక తటస్థరాజ్యాల పథకాన్ని పూర్తిగా త్రోసిరాజంటున్నదన్నారు

అన్నిరకాల పరీక్షలు ఆపివేయాలనేది సోవియట్ లక్ష్యమన్నారు. భూగర్భ పరీక్షలను నిషేధించకుండా ఒప్పందాలుకుదుర్చుకొంటే ఆ పరీక్షలను ఆమోదించినట్లే అవుతుందని, అణుయుద్ధానికిది దోహదకారి కాగలదని కుజ్నెట్సోవ్ చెప్పారు

భూగర్భ పరీక్షలనుకూడ నిషేధించే పక్షంలో ఆ ప్రతిపాదనను సోవియట్ యూనియన్ పరిశీలిస్తుందన్నారు.

ఆసియాక్రీడోత్సవం పేరు మార్చాలట

భారత ప్రతినిధి వింతవైఖరి

జకార్తా. ఆగస్టు 27

తైవాన్, ఇజ్రాయెల్ పాల్గొనడం లేదు కనుక, ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న పోటీలను నాల్గవ ఆసియా ఆటల పోటీలుగా పిలవరాదని ఆసియా గేమ్స్ ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు ఐదుగురు నేడొక ప్రకటన చేశారు.

ప్రకటన చేసినవారిలో భారత ప్రతినిధి శ్రీ జి. డి. సోంధి, జపాను, హాంకాంగ్, ఫిలిప్పైన్సు ప్రతినిధులు ఉన్నారు. ఈ నలుగురు ప్రతినిధులు గత రాత్రి సమావేశమై పై ప్రకటన చేశారు తమ సమావేశానికి కార్యవర్గ అధ్యక్ష కార్యదర్శులను పిలిచినా వారు రాలేదని శ్రీ సోంధి అన్నారు

ఆసియా గేమ్స్ ఫెడరేషన్ కౌన్సిలు రేపు సమావేశమై ఆటల పోటీల 'పేరు' సమస్యను చర్చిస్తుందని తెలుస్తున్నది.

అంతర్జాతీయ మత్స్య పరికరాల మహాసభ

కాకినాడ, ఆగస్టు 28

కాకినాడ మత్స్య శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. నాగరాజారావు భారతదేశ ప్రతినిధిగా అంతర్జాతీయ మత్స్య పరికరాల మహాసభలో పాల్గొనే నిమిత్తం మాస్కోకు బయలుదేరి వెళ్ళారు.

లోక్ సభలో నందా ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

లక్ష్యాలను సాధించాలంటే విదేశాలనుంచి యంత్రసామగ్రిని దిగుమతి చేసుకొనక తప్పదు కొద్దికాలంలో పెద్ద పెద్ద యంత్రాలను ఇతర వస్తువులను తయారు చేసుకోనగల సామర్థ్యాన్ని సంపాదించుకొని, విదేశీ సాయాన్ని క్రమక్రమంగా విసర్జించడమే ప్రణాళిక వ్యూహం.

దిగుమతుల విలువను ఎక్కువగాను, ఎగుమతుల విలువను తక్కువగాను వర్తకులు లెక్కలు చూపిస్తున్నారని సభ్యులు విమర్శించారు. ఈ సమస్య ఉన్నదని నేను అంగీకరిస్తాను ఇలాంటి పనులు చేసేవారిని కఠినంగా శిక్షించాలి. ఈ పద్ధతులు చేపట్టడమంటే దేశద్రోహం చేయడమే

ప్రైవేటు రంగంలోని పరిశ్రమలకు మార్చి నెల ఆఖరుకు మొత్తం 207 కోట్ల విదేశీమారకద్రవ్యం కేటాయించబడింది. భారీ రసాయనిక పరిశ్రమ, సిమెంటు, కాగితం, మందులు, ప్లాస్టిక్కు, మోటార్లు అనేక చిన్నరకం ఇంజనీరింగ్ పరిశ్రమలు విదేశీమారకం పొందినవాటిల్లో ఉన్నాయి"

ప్రణాళికలు గడుస్తున్న కొద్దీ సంపద కొద్దిమంది చేతుల్లో పోగుపడుతున్నదని చేసిన విమర్శను ప్రస్తావించి ఆయనిలా అన్నారు

"ఈ విషయమై నియమించిన మహాలనోబిస్ కమిటీ నివేదిక కోసం ప్రభుత్వం ఎదురుచూస్తున్నది దేశం అభివృద్ధి చెందినంత మాత్రాన పేదరికం దానంతట అది తొలగిపోదు ప్రణాళిక ఫలితాలు వివిధ తరగతులకు సక్రమంగా పంపిణీ కావాలంటే ప్రత్యేక చర్యలను తీసుకొనవలసి ఉంటుంది.

ఆర్థికాభివృద్ధి వేగం చాలమందకొడిగా ఉన్నదని సభ్యులు విమర్శించారు. పొదుపు చేయడం వంటి అనేక అంశాలపై ఆర్థికాభివృద్ధి ఆధారపడి ఉంది. భారతదేశంలో పొదుపు చేయడం చాలా తక్కువ మనదేశంలో ముఖ్యమైనవన్నీ ఆధార పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి వినియోగిస్తున్నాం. కాని ఇతర దేశాల్లో వాడకపు వస్తువులను తయారుచేసే పరిశ్రమలకు వినియోగిస్తారు. మన అభివృద్ధివేగం తక్కువగా ఉండడానికి ఇదొక కారణం అతి త్వరలో భారతదేశం సత్ఫలితాలను చూపడం తథ్యం

గతంలో జాతీయాదాయం పెరుగుదల ఒకేరీతిగాలేదు వ్యవసాయ ఉత్పత్తిలో హెచ్చుతగ్గులు ఉండడమే ఇందుకు కారణం" అని శ్రీ నందా అన్నారు.

"ప్రణాళిక కుదించబోము"

అంతకుముందు ప్రసంగిస్తూ, అనేక ఇబ్బందులున్నప్పటికీ మూడో పంచవర్ష ప్రణాళికను కుదించబోవటంలేదని కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ నందా నేడు లోక్‌సభలో ప్రకటించారు.

వివిధ రంగాలకు కేటాయించిన ధనాన్ని సర్దుబాట్లు చేయవలసిన అవసరం ఉన్నప్పటికి ప్రణాళికలో నిర్దేశించిన ప్రధాన లక్ష్యాలు నెరవేరతాయని శ్రీ నందా అన్నారు

ప్రణాళికనమలు జరపడంలో వచ్చే ఇబ్బందులు, కొరతలపైన రెండు రోజులుగా జరిగిన చర్చకు జవాబుచెబుతూ శ్రీ నందా ఇంకా ఇలా అన్నారు:

"ప్రణాళిక నమలు పరచటానికి అవసరమైన స్వదేశీ, విదేశీ వనరులు సేకరించగలమన్న విశ్వాసం నాకున్నది"

ఆగస్టులో టోకువస్తువుల ధర పెరగడంపట్ల ప్రణాళికామంత్రి ఆందోళన వ్యక్తపరిచారు.

"ఇటీవల ప్రబలిన ఈ ధోరణులను గురించి ప్రభుత్వం బాగా పరిశీలించుతున్నది.

నిత్యావసర వస్తువుల ధరలను సక్రైన అదుపులో వుంచటానికి అవసరమైన చర్యలు తీసుకొనడానికి ప్రభుత్వం వెనకాడదు.

గోధుమ, వరి, నూనెవిత్తనాలు, పత్తి మొదలైన వ్యవసాయకవస్తువుల ధరలను గురించికూడ ప్రభుత్వం పరిశీలించుతున్నది. అలాగే వస్త్రాలు, కిరసనాయిలు, పంచదార, మందులు మొదలైనవికూడ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

అందరూ వినియోగించుకొనే వస్తువుల ధరలు స్థిరంగాను, సరసంగాను ఉండడం అవసరం. ప్రణాళికా విజయానికి తప్పనిసరిగా అవసరం ఉత్పత్తిదారుడి, వినియోగదారుడి న్యాయమైన ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలి.

ధరల విధానం సక్రమంగా అమలు జరగాలంటే ప్రజాక్షేమం దృష్ట్యా పని చేసే పరిపాలన యంత్రాంగం దేశమంతటా ఉండటం అవసరం

చట్ట వ్యాపారం చేసి లాభాలు సంపాదించే వారు సాంఘిక వ్యతిరేక శక్తులు. వారిని గట్టిగా ఎదుర్కోవాలి. వారి చర్యలు దేశ ఆర్థికాభివృద్ధికి వ్యతిరేకం ప్రణాళికాభివృద్ధి ఫలితాలను సామాన్యమానవుడి కందకుండా చేస్తున్నారు. అందువల్ల సభవారు ప్రభుత్వవర్గాలకు పూర్తి సహకార మివ్వాలని కోరుతున్నాను" అని శ్రీ నందా అన్నారు.

మూడవ ప్రణాళికలో లక్ష్యాలసాధనలో తీవ్రంగా వెనుకబడివుండడాన్ని సభవారు గమనించారన్న శ్రీ నాద్‌పాయి తీర్మానం మూజువాణీవోటుతో ఓడిపోయింది.

ప్రణాళికను విజయవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలను ఆమోదించే శ్రీ మొరార్కా (కాం) తీర్మానాన్ని సభ ఆమోదించింది.

ప్రణాళికపై లోక్ సభ చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 27

మూడవప్రణాళికపై నేడులోక్‌సభలో జరిగిన చర్చలో పాల్గొంటు శ్రీ హేం బారువా (పి. యస్. పి) విదేశీ మారక సంక్షోభాన్ని, దేశ వనరులను సక్రమంగా వినియోగించడంద్వారా ఎదుర్కొనవచ్చునని అన్నారు. ప్రణాళిక పురోభివృద్ధి నాలుగు గోడలమధ్య జరిగిన అభివృద్ధిలా ఉన్నదని అన్నారు

శ్రీమతి రామ్‌దులారీసిన్హా (కాం), ప్రణాళికా లక్ష్యాల సాధనలో వెనకబడి వుండడానికి కారణం ప్రభుత్వ కార్మిక విధానమే. ప్రణాళికాబద్ధకృషి వలన పెరిగిన సంపదలో కార్మికులకు న్యాయమైన వాటా లభించలేదు

శ్రీ పి. ఆర్. చక్రవర్తి (కాం): నిరుద్యోగ సమస్యను గట్టిగా పరిష్కరించాలి.

శ్రీ పి. జి. కరుతిరుమన్ (కాం): ప్రణాళికలో గ్రామీణ ప్రాంతాల కు ఎక్కువశ్రద్ధ అవసరం ఆహారోత్పత్తిని పెంచడానికి చర్యలు తీసుకోవాలి

శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్ (ఇండి): దేశం ఎదుర్కొంటున్న దుస్థితులకు కారణం అధికాధికంగా విదేశీ సహాయంపై ఆధారపడడమే. మహాత్మాగాంధీ బోధించిన "స్వదేశీ" సూత్రాన్ని తృణీకరించడం వల్లనే కష్టాలు దాపురించాయి

శ్రీ గోపాల్‌దత్ మేంగా (జాతీయ మహాసభ): యాంత్రిక సహకార సేద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆహార లక్ష్యాలను సాధించలేము.

డా॥ పి. డి. శైలోండే (నామినేటెడ్): జనాభా అభివృద్ధిని అరికట్టనిదే ప్రణాళిక విజయానికి కావించే కృషి నిష్ప్రయోజనమవుతుంది. సంతాననిరోధాన్ని ప్రచారం చేయడానికి, గర్భస్రావాన్ని చట్టబద్ధం చేయడానికి చర్యలు తీసుకోవాలి

శ్రీ ఎ. పి. శర్మ: బొగ్గు ఉత్పత్తి అనుగుణ్యంగా రైల్వే, తదితర రవాణా మార్గాలను అభివృద్ధి చేయాలి

శ్రీ కిషన్ పట్నాయక్ (పి. యస్. పి): ప్రణాళికల ఫలితంగా పెరిగిన సంపద ప్రజలపరం కాలేదని మహాలనోబిస్ కమిటీ దర్యాప్తు తేల్చితే ప్రణాళిక ప్రాతిపదికను ప్రభుత్వం మార్చివేయాలి

శ్రీ లలిత్ సేన్ (కాం): గ్రామీణ ప్రాంతాలలో పరపతిసౌకర్యాలను విస్తరించాలి. భూమిని సాగుకు లాయకీ చేసేందుకు ఇతోధిక కృషి అవసరం

శ్రీ రవీంద్రవర్మ (కాం): సంపదను సమానంగా పంపిణీ చేయాలి. అలా చేసినప్పుడే ప్రణాళికకోసం ప్రజలు త్యాగం చేయడానికి సిద్ధపడతారు.

శ్రీ పి. కె. వాసుదేవన్ నాయర్ (కమ్యూ): రాష్ట్రాలలో భూసంస్కరణలు సక్రమంగా అమలుజరిపేందుకు ప్రణాళికాసంఘం, భారతప్రభుత్వం ధైర్యంగా పూనుకోవాలి

శ్రీ భగవత్ ఝా ఆజాద్ (కాం): కొద్దిమంది చేతుల్లో ఆర్థిక శక్తి కేంద్రీకృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి.

శ్రీ ఆర్. ఎస్. మల్లిక్ (కాం): అస్పృశ్యతా నివారణ ప్రచారానికి అధికంగా నిధులు కేటాయించాలి.

శ్రీ రామేశ్వర్ తాంతియా (కాం.): కొద్దిమంది బడా పెట్టుబడిదారుల ప్రాబల్యాన్ని తొలగించనిదే ప్రణాళిక ఎన్నడూ పూర్తిగా విజయవంతం కాదు.

శ్రీ కర్ణిసింగ్ (ఇండి). కుటుంబ నియంత్రణకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి.

శ్రీ పి. ముత్తయ్య (కాం). వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలంటే ఎరువులను అధికంగా సరఫరా చేయాలి.

శ్రీ డి. యస్. తివారి (కాం): దుర్వ్యయాన్ని అరికట్టడానికి, వివిధ పథకాలను సకాలంలో అమలు చేయడానికి వీలుగా పరిపాలనాయంత్రాంగాన్ని సంస్కరించాలి.

విముక్తి అనంతరం గోవాలో నిరుద్యోగం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

పోర్చుగీస్ ప్రభుత్వ కాలంలో సైన్యం, పోలీసు, రేడియో మున్నగు శాఖలలో పనిచేస్తున్న సుమారు మూడువేల మంది గోవన్లు, విముక్తి అనంతరం నిరుద్యోగులయ్యారని రాజ్యసభలో శ్రీ కృష్ణచంద్ర నేడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, విదేశాంగ శాఖ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలియజేశారు. వీరిలో కొందరికి తిరిగి ఉద్యోగం లభించిందని అన్నారు.

మరో 14 పరిశ్రమల్లో అప్రెంటిస్ కోర్సు

వచ్చేయేటినుంచి ప్రవేశపెట్టడానికి కేంద్ర అప్రెంటిస్ షిప్ కౌన్సిల్ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 24

వచ్చే జనవరినుంచి 14 పరిశ్రమలలో "అప్రెంటిస్సుల చట్టం" క్రింద అప్రెంటిస్ కోర్సులో శిక్షణ యివ్వడానికి కేంద్ర అప్రెంటిస్ షిప్ కౌన్సిల్ ఇటీవల ఇక్కడ తన మొదటి సమావేశంలో నిర్ణయించింది

ఈ శిక్షణ కవసరమైన సిలబస్సు, [illegible]లనుకూడా కౌన్సిల్ సిద్ధం చేసింది.

మొత్తం 50 పరిశ్రమలలో స్వల్ప వ్యవధి, పూర్తి కోర్సులు రెండింటిలోను శిక్షణ యివ్వడానికి ఈ సమితి నిర్ణయించింది.

మొదట ఫిట్టర్, గ్రైండర్, మిల్లర్, టర్నర్ మొదలైన మెకానిక్ పరిశ్రమలు, విద్యుచ్ఛక్తిశాఖకు సంబంధించిన లైన్‌మన్, వైర్‌మన్ల పరిశ్రమలు, కమ్మరం, వెల్డింగ్ మొదలైన మొత్తం 14 పరిశ్రమల్లో ఈ శిక్షణ ప్రారంభించబడుతుంది. ఇంతకుక్రితం ఇంజనీరింగు, ఎలెక్ట్రికల్స్, కెమికల్ ఇంజనీరింగ్, ఆటోమొబైల్స్, భారీ యంత్రాల పరిశ్రమల్లో ఈ శిక్షణ యివ్వబడుతోంది.

ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ సంస్థల్లో 18 మాసాల శిక్షణ పొందిన వ్యక్తులకు యీ స్వల్ప వ్యవధికోర్సులో ఆరు నెలపాటు శిక్షణ ఇవ్వబడుతుంది అనంతరం వారికి నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్లు యివ్వబడతాయి.

పూర్తి కోర్సు అప్రెంటిస్సులకు 3 సంవత్సరాలు శిక్షణ యిస్తారు. శిక్షణ వ్యవహారం అంతా ఆయా పరిశ్రమలే నిర్వహిస్తాయి. ప్రభుత్వం ఈ శిక్షణలకు సంబంధించిన విధులు, నిబంధనలు రూపొందిస్తుంది.

మొదటిసంవత్సరం అప్రెంటిసు లకు రు 25లు, 2వ సంవత్సరం వారికి రు 50/-లు, మూడవ సంవత్సరంవారికి రు. 60/-లు స్టైపెండు ఇవ్వబడుతుంది.

సంవత్సరంలో రెండుపార్లు-జనవరి జూలై నెల్లో- ఈ కోర్సుల్లో శిక్షణ పొందగోరేవారిని చేర్చుకొంటారని తెలుస్తోంది

ఫిలిం పోస్టర్లపై సెన్సారు బోర్డు పర్యవేక్షణ

శ్రీ గోపాలరెడ్డి సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 27

ఫిలింపోస్టర్లనుకూడా ఫిలిం సెన్సారు బోర్డు ఆధిపత్యం క్రిందకు తీసుకురావడానికి ప్రస్తుత చట్టాన్ని ప్రభుత్వం సవరించవచ్చునని, లోక్ సభలో సమాచార మంత్రి శ్రీ గోపాలరెడ్డి సూచించారు

ఫిలిం పోస్టర్ల సమస్యపై సభ్యులు వేసిన ఉప ప్రశ్నల పరంపరకు సమాధానమిస్తూ, అవసరమైతే తాము చట్టాన్ని సవరిస్తామని ఆయన అన్నారు పోస్టర్ల సమస్యపై వేసిన కమిటీ నివేదిక కోసం ఎదురు చూస్తున్నామని అన్నారు. ప్రస్తుత చట్టంక్రింద అసభ్యంగా ఉండే పోస్టర్లపై చర్య తీసుకొనే అధికారం కేంద్ర సెన్సారు బోర్డుకు లేదన్నారు

పోస్టర్లపై కమిటీ వేయడంతో ప్రభుత్వ బాధ్యత తీరిపోయిందా అని శ్రీ భక్తదర్శన్ ప్రశ్నించగా ఈ కమిటీ ఇప్పటికే నాలుగు సమావేశాలు జరిపిందని, దానికి సమర్పించిన ఆరు సినిమాపోస్టర్లను పరిశీలించిందని అన్నారు. ఆ ఆరు పోస్టర్లు కమిటీకి ఆమోదయోగ్యంగా కనిపించాయని చెప్పారు.

బస్తరురాజా ఎస్టేటు

తిరిగి ఇచ్చివేసే ఉద్దేశం లేదని మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 27

బస్తరు మాజీపాలకుడు శ్రీ ప్రవీర్ చంద్రభంజ్ దేవ్ ఎస్టేటు 1953 నుంచి "కోర్టు ఆఫ్ వార్డ్సు" అధీనంలో ఉన్నదని, దానిని శ్రీ భంజ్ దేవ్ పరం చేసే ఉద్దేశం ప్రస్తుతానికి లేదని హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు

శ్రీ భంజ్ దేవ్‌ను పాలకునిగా గుర్తింపు రద్దుచేసినందువల్ల అతడు సామాన్యపౌరుడయ్యాడని, అందుచేత ఈ విషయాన్ని పునః పరిశీలిస్తారా అని శ్రీ ఎ. డి. మణి ప్రశ్నించారు ఈ విషయమై మధ్యప్రదేశ్ ప్రభుత్వం తమకేమీ వ్రాయలేదని, వారు ఏమైనా ప్రస్తావిస్తే పరిశీలిస్తామని శ్రీ శాస్త్రి అన్నారు. కాని పునః పరిశీలించవలసిన అవసరం లేదనే మధ్య ప్రదేశ్ ప్రభుత్వం కూడా భావిస్తున్నదని అన్నారు తన ఎస్టేటు వ్యవహారాలను చూసుకోగల సామర్థ్యం శ్రీ భంజ్ దేవుకు లేదనే కారణంతోనే "కోర్టు ఆఫ్ వార్డ్సు"కు అతని ఎస్టేటు అప్పగించబడిందని అంతకుముందు శ్రీ శాస్త్రి చెప్పారు.

ఆంధ్రప్రభుత్వ రూ. 10 కోట్ల రుణ సేకరణ

నిన్న సాయంత్రంతో పూర్తి

హైద్రాబాద్, ఆగస్టు 28

ఆంధ్రప్రభుత్వం ప్రకటించిన రు 10 కోట్ల రుణం నిన్న సాయంత్రంతో సేకరణ పూర్తి అయింది. 1972 లో తిరిగి చెల్లించే ఈ మొత్తాలమీద వడ్డీ 4½ శాతం యిస్తారు.

ANDHRA UNIVERSITY

The next Convocation for conferring Degrees, Titles and Post-Graduate Diplomas will be hold on Saturday, the 8th December 1962 at 5 P M., in the University Campus, Waltair. Candidates intending to take their Degrees or Titles or Post-Graduate Diplomas at this Convocation, either in person or in absentia, should send their applications in the prescribed form together with a chalan for the prescribed fee to the Registrar on or before 16th November 1962. Printed Application Forms for the purpose can be had from the University Office

K. V. Gopalaswamy,
Registrar 24—8—62.

ఈ పరస్పర వైరుధ్యాలన్నిటి

పెన్నుపై సిరా ఎప్పుడు ఆరిపోదు
కాగితంపై త్వరగా ఆరిపోవును

మృదువైన రంగుల
తేలికగా ప్రవహించును

కాగితంమీద ఎన్నడూ చెరిగిపోదు
పెన్నును శుభ్రంగా వుంచుతుంది

సంయమఫలితం

Sulekha
FOUNTAIN PEN INK

మరియు ఇతర సిరాల కన్న మంచిది
కనుకనే సులేఖా అమ్మకంలో
మిక్కిలి పెద్ద స్థానము కలిగియున్నది.

SULEKHA WORKS LTD
CALCUTTA • DELHI • BOMBAY • MADRAS

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షాఫలితాలు

స్పెషల్ లాంగ్వేజి పరీక్షలు

హైద్రాబాద్, ఆగస్టు 28

1962 జూన్‌లో జరిగిన పరీక్షలలో ఈక్రిందివారు ఉత్తీర్ణులైనారు

హిందీ

12401 12576-ఎ 12579 13551 13681 13682 13682-ఎ 14015-ఎ 14016 14 87

ఉర్దూ

13009

తెలుగు

లేరు.

విజయనగరం తాలూకా సిమెంటు ఫ్యాక్టరీకి రైల్వేలైను

న్యూఢిల్లీ, ఆగస్టు 28

విశాఖపట్టణంజిల్లాలో విజయనగరం తాలూకాలో ఏర్పాటుచేయ దలపెట్టిన సిమెంటు ఫ్యాక్టరీకి మెయిన్ లైనును కలుపుతూ రైలుమార్గం వేయాలన్న ప్రతిపాదన ఏదీ కేంద్ర ప్రభుత్వానికి చేరలేదని, రైల్వే శాఖ ఉపమంత్రి శ్రీ యస్ వి రామస్వామి ఈనాడు లోక్ సభలో చెప్పారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎల్లమందారెడ్డి వేసిన ప్రశ్నకు జవాబుగా శ్రీ రామస్వామి ఈ విషయం తెలియజేశారు.

మద్రాసులో స్త్రీలకు పాలిటెక్నిక్

మద్రాసు, ఆగస్టు 27

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే మొట్టమొదటి పాలిటెక్నిక్ సెప్టెంబరు 1వ తేదీనుండి మద్రాసులో ప్రారంభమవుతుంది ప్రతి సంవత్సరం ఈ పాలిటెక్నిక్‌లో 100 మంది విద్యార్థినులను చేర్చుకుంటారు. సివిల్ ఇంజనీరింగ్, డ్రాఫ్ట్స్‌మన్ షిప్ (రెండుసంవత్సరాల కోర్సు) ఎలక్ట్రానిక్స్ (మూడేళ్ల కోర్సు) దుస్తులు, కాస్ట్యూమ్సు (మూడేళ్ల కోర్సు) సెక్రెటేరియట్ కోర్సు (రెండేళ్ళు) చెబుతారు.

సాధ్యమైనంతవరకు అధ్యాపకులుగా మహిళలే ఉంటారు ట్యూషన్ ఫీజు ఏమీ ఉండదు. తర్వాత ఆర్థిక పరిస్థితినిబట్టి నూటికి 25మందికి సంవత్సరానికి రు 500 చొప్పున స్కాలర్ షిప్పులు యిస్తారు ఈ పాలిటెక్నిక్‌కు ప్రభుత్వం 12 లక్షల 80 వేలు ఏకదఫా గ్రాంటును, రు 6 లక్షలు ఏటేటా గ్రాంటును రాష్ట్రప్రభుత్వం జారీ చేసింది.

పాకిస్తాన్ ఆక్రమణలోని భారతదేశ గ్రామం

న్యూఢిల్లీ, ఆగస్టు 27

పాకిస్తాన్ ప్రభుత్వంచే అక్రమంగా ఆక్రమించుకోబడి వున్న అస్సాం ప్రాంతంలోని బొరిజుబొరి గ్రామం విషయమై నచ్చచెప్పడానికి భారత ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఇంతవరకు విఫలమయ్యాయని ప్రధానమంత్రి నెహ్రూ నేడు లోక్ సభలో శ్రీ ఎస్ ఆర్. దాస్కర్‌కు అందచేసిన లిఖిత పూర్వక సమాధానంలో అన్నారు.

దేశ విభజన జరిగినప్పటినుండి ఆ గ్రామం అక్రమంగా ఆక్రమించుకోబడి వున్నదనే వాస్తవాన్ని పాకిస్తాన్ ఏనాడు వివాదం పెట్టలేదు భారతదేశం పంపిన పత్రాలకు పాకిస్తాన్ జవాబులే ఇవ్వలేదు కొన్ని పత్రాలు మాత్రం అందినట్లు తెలియజేశారు.

కేరళ మంత్రివర్గానికి కేంద్ర హోంమంత్రి సూచనలు

రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుల ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఆగస్టు 27

'అస్థిరత్వం'లోవున్న కేరళ మంత్రివర్గానికి కేంద్రహోంశాఖ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఏమి సూచనలు ఇచ్చారో తెలుపవలసిందిగా రాజ్యసభలోని కమ్యూనిస్టు సభ్యులు కోరారు. అందుపై శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇలా తెలిపారు.

"జూలైలో నేను కేరళ వెళ్ళినప్పుడు ముఖ్యమంత్రితోను, ఇతరులతోను కొన్ని 'పరిపాలనా సంబంధమైన, రాజ్యాంగ సంబంధమైన వ్యవహారాలను మాట్లాడాను."

కేరళ పర్యటన తరువాత తాను యిచ్చిన ప్రకటన చూడవలసిందిగా మంత్రి తెలియజేశారు.

ప్రశ్న: మీ సమాచారం అసలు జరిపారా?

జవాబు: నేను చేసిన సూచనలను సానుకూలంగా ఆమోదించారన్న విషయం మాత్రం తెలుసును.

జిల్లా కలెక్టర్ల సమావేశం

హైద్రాబాద్, ఆగస్టు 28

వచ్చేనెల 10,11,12 తేదీలలో ఇక్కడ జిల్లా కలెక్టర్ల సమావేశం జరుగుతుంది.

శ్రీ కామినేని ఈశ్వరరావు ఆసియా ఆటల పోటీలలో పాల్గొనేందుకై జకార్తాకు వెళ్ళే సందర్భంలో విజయవాడలో వారి శిష్యబృందం వీడ్కోలు ఇస్తున్న దృశ్యం

చైనా-రష్యాల మధ్య వ్యాపార ఒడంబడిక

మాస్కో, ఆగస్టు 28

పరస్పరం సరకులుమార్పిడిపద్ధతిపై వ్యాపారం సాగించే ఒక ఒడంబడిక పత్రంపై సోవియట్ విదేశాంగ శాఖ ఉపమంత్రి కుజ్‌మిక్ చైనా విదేశాంగ శాఖ ఉపమంత్రి లీచువాంగ్ నిన్న సంతకాలు చేశారు.

వరదల శాశ్వత నిరోధానికి నిపుణుల కమిటీ

అస్సాం రాష్ట్రానికి ప్రత్యేకంగా ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 27

అస్సాం రాష్ట్రంలో వరదలు-భూములకోత మొదలగు విషయాలను పరిశీలించి, వాటి శాశ్వత పరిష్కారానికి తగు సలహాలివ్వడానికిగాను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిపుణుల కమిటీని నియమించనున్నదని తెలుస్తున్నది.

అస్సాం పార్లమెంటు సభ్యుల ప్రతినిధివర్గంవారు గత శనివారంనాడు కేంద్రప్రభుత్వ నీటిపారుదలశాఖమంత్రి శ్రీ మహమ్మద్ ఇబ్రాహీం, సహాయ మంత్రి శ్రీ అలగేశన్‌లను కలుసుకొని, రాష్ట్రంలో వరదల పరిస్థితిని గురించి వివరించి చెప్పారని, ఆ సందర్భంగా మంత్రులు పై హామీయిచ్చినట్లు గానూ తెలుస్తున్నది.

ఈ ప్రతినిధివర్గంలో రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ భగవతికూడా ఉన్నారు

శ్రీ లీలాధర్ కోటోకి, మరో ఏడుగురు పార్లమెంటు సభ్యులు తనకు వ్రాసిన లేఖకు, శ్రీ నెహ్రూ జవాబు పంపుతూ, అస్సాంలో వరదల పరిస్థితి తనకు చాల బాధకలిగించిందనీ, వరదల ప్రమాదంనుంచి ఈ రాష్ట్రాన్ని కాపాడటం అతిముఖ్యమైనదనీ తెలియజేశారని తెలుస్తోంది.

అస్సాంలో వరద బాధితుల సహాయార్థం ప్రధానమంత్రి జాతీయనిధి నుండి రు 1,25,000 లు పంపుతున్నట్లు గాకూడా శ్రీ నెహ్రూ ఆ లేఖలో తెలియజేశారు

అస్సాం రాష్ట్రంలో 48 మంది మృతి

వరదల ఫలితంగా

గౌహతి, ఆగస్టు 27

ఇటీవల వచ్చిన వరదలవల్ల అస్సాం రాష్ట్రంలో 48 మంది మరణించారని ఇక్కడికి అందిన తాజా వార్తలను బట్టి తెలుస్తున్నది.

నైవేలి థర్మల్ విద్యుత్

మూడో ప్రణాళికాంతానికి సరఫరా

న్యూఢిల్లీ, ఆగస్టు 27

నైవేలి విద్యుచ్ఛక్తి కేంద్రంలో మొదటి విద్యుదుత్పాదక యంత్రంవల్ల ఉత్పత్తి కాబడిన 50 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిలో 28 వేల కిలోవాట్లను మద్రాసురాష్ట్ర ఎలెక్ట్రిసిటీ గ్రిడ్‌కు సప్లయి చేయబడిందనీ, మిగతాది నైవేలి ప్రాజెక్టులోని పారిశ్రామిక యూనిట్లు, నైవేలీపట్టణం అవసరాలకు ఉపయోగించబడుతున్నదని కేంద్ర ప్రభుత్వ గనులు ఇంధనాల శాఖ మంత్రి ఈనాడు రాజ్యసభలో శ్రీ బి. యస్ భార్గవా ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

మూడవ ప్రణాళిక అంతానికి నైవేలి థర్మల్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయినప్పుడు, అక్కడ ఉత్పత్తయ్యే 4 లక్షల కిలోవాట్ల విద్యుత్తులో 1 లక్ష 71 వేల నుంచి 2 లక్షల 21 వేల కిలోవాట్లు విద్యుచ్ఛక్తి మద్రాసు ఎలక్ట్రిసిటీ గ్రిడ్‌కు సప్లయి చేయబడుతుందని ఆయన తెలియజేశారు.

హుబ్లీ వైద్య కళాశాల విద్యార్థుల సమ్మె

హుబ్లీ, ఆగస్టు 27

ఇక్కడ ఉన్న [illegible] వైద్య కళాశాల విద్యార్థులు 500 మంది తమ కోర్కెలకోసం నేడు అయిదు రోజుల సమ్మెను ప్రారంభించారు ఈ వైద్య కళాశాలను ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వెంటనే గుర్తించాలనీ, వైద్య కళాశాలాధ్యక్షుల స్థానాలు ఖాళీగా ఉన్న వాటిని భర్తీచేయాలనీ, స్కాలర్ షిప్పు క్రమంగా యివ్వాలనీ వారు కోరుతున్నారు

ఆచార్య వినోబా పాకిస్తాన్ యాత్ర

ఎట్టి నిషేధాలులేవని ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 28

ఆచార్య వినోబా భావే, పాకిస్తాన్‌లో సెప్టెంబర్ [illegible] తేదిన అడుగు పెడతారని తెలుస్తోంది

రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా ప్రధాని నెహ్రూ ఈవిషయం తెలియజేశారు వినోబాజీ యాత్రపై పాకిస్తాన్ యేలాంటి నిషేధాలు పెట్టినట్లు తనకు తెలియదని ప్రధాని అన్నారు.

'విదేశమారకద్రవ్యం కొరతైనా ఉత్పత్తి అంచనాలు సాధిస్తాం'!

62-63 బొగ్గు ఉత్పత్తిపై కేంద్రానికి సింగరేణి కంపెనీ హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 28

1962-63 సంవత్సరానికి సింగరేణి బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తికిగాను 3 కోట్ల 42 లక్షల 15 వేలు విదేశ మారకద్రవ్యం కావాలని గనుల యాజమాన్యం కోరగా, మొదటి ఆరు మాసాలకు (ఏప్రిల్ నుంచి సెప్టెంబరు దాకా) రు 1 కోటి 75 లక్షల 75 వేల రూపాయలు మంజూరు చేయబడింది, నిర్ణయించుకొన్న అంచనాల మేరకు ఈ సంవత్సరంలో 82 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయగలుగుతామని కంపెనీ అధికారులు కేంద్రప్రభుత్వానికి హామీయిచ్చినట్లుగా గనుల, ఇంధనాలశాఖ మంత్రి శ్రీ కె. డి. మాళవియా నేడు రాజ్యసభలో చెప్పారు.

కమ్యూనిస్టు సభ్యుడు డాక్టర్ ఎ సుబ్బారావు, 1962-63 సంవత్సరానికి కంపెనీ కోరిన విదేశీ మారక ద్రవ్యం ఎంత? అని ప్రశ్నించారు.

విదేశ మారకద్రవ్యం కొరతగా వున్నది గనుక 1962-63 లో నిర్ణయించుకొన్న అంచనాల ప్రకారంగా 82 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయుటం సాధ్యమా? అని కూడా శ్రీ సుబ్బారావు ప్రశ్నించారు

ఈ ప్రశ్నలకు జవాబుగా మంత్రి శ్రీ మాళవీయా పైవిషయాలు తెలియజేశారు

• అంతకుముందు శ్రీ సుబ్బారావు 1961-62 సంవత్సరానికి కంపెనీ అధికారులు రు. 1 కోటి 45 లక్షల విదేశీ మారకద్రవ్యం కావాలని కోరగా కేవలం రు 14 లక్షల 26 వేలు మాత్రమే మంజూరు చేసినమాట వాస్తవమా అని ప్రశ్నించారు.

దీనికి శ్రీ మాళవీయా జవాబు చెబుతూ, కంపెని కోరిన రు 145 లక్షల్లో రు 131. 50 లక్షలు మంజూరు చేయబడిందని తెలియజేశారు

శ్రీ సుబ్బారావు ఇంకా క్రింది ప్రశ్నలు కూడా వేశారు

(ఎ) భూగర్భంలో బొగ్గు త్రవ్వకం విషయాన్ని కంపెనీ అధికారులు పరిశీలించటం పూర్తయిందా?

(బి) అయితే, కంపెనీ చేసననిర్ణయం ఏంటి?

(సి) భూగర్భంలో బొగ్గు త్రవ్వకం ద్వారా 10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి కావలసిన రూ. 8 కోట్లను ప్లానింగ్ కమిషన్ మంజూరుచేసిందా?

పై ప్రశ్నలకు శ్రీ మాళవీయా సమాధానమిస్తూ భూగర్భ త్రవ్వకాల ద్వారా 10 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తిచేసే విషయం ఇంకా పరిశీలించలేదని చెప్పారు.

మూడో ప్రణాళికలో ఈ గనుల్లో బొగ్గు ఉత్పత్తికిగాను 20 కోట్లు కేటాయించబడిందనీ, పై కార్యక్రమ నిర్వహణకు కావలసిన రు 8 కోట్లు కూడా ఈ మొత్తంలోనే [illegible] ఆయన చెప్పారు.

ప్యాకేజి జనరేటర్లు

18 నుంచి 20 వేల కిలోవాట్ల శక్తిగల ప్యాకేజీ జెనరేటర్ సెట్లుకొనడానికి సింగరేణి బొగ్గు గనుల కంపెనీకి అనుమతి ఇవ్వబడ్డదను మాట నిజమేనా? అని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి కె. కుమారన్ ప్రశ్నించారు.

ప్రస్తుత విద్యుచ్ఛక్తి కొరతను ఎదుర్కొనేందుకుగాను, కంపెనీ అధికారులు ప్యాకేజి సెట్లుకొనడానికి సంకల్పించారని మంత్రి శ్రీ మాళవియా జవాబిచ్చారు

ఈ ప్యాకేజి సెట్లు కొనుగోలుకు రు 2½ కోట్లు ఖర్చవుతుందనీ, ఇందు నిమిత్తం కంపెనీ ప్రకటనపై అనేక దేశాలనుంచి టెండర్లు వచ్చాయనీ, అవి పరిశీలనలో ఉన్నాయని ఆయన శ్రీ కుమారన్ ప్రశ్నలకు జవాబుగా చెప్పారు

రక్షణ సమస్యపై చర్చకు అదుపు కూడదని కాంగ్రెస్‌పార్లమెంటరీ పార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 28

రక్షణ వ్యవహారాలపై పార్లమెంటు చర్చలను అదుపు చేయరాదని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నిర్ణయించింది.

శ్రీ నెహ్రూ అధ్యక్షతను ఈ సమావేశం జరిగింది. 'సభ్యులెవరైనా రక్షణ విషయాలపై చర్చ జరపాలని కోరితే సభాధ్యక్షునితో సంప్రతించి రక్షణమంత్రి నిర్ణయం చేయవచ్చుననే సంప్రదాయాన్ని అనుసరించాలని ప్రధాని నెహ్రూ సూచించారు.

నామకరణోత్సవ కానుక

తొత్తరమూడి, ఆగస్టు 18

అమలాపురం తాలూకా తొత్తరమూడి గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖ సభ్యులు శ్రీ బళ్ళ శేషగిరిగారు తన కుమారుడు పుట్టిన సందర్భంలో గ్రామ కమ్యూనిస్టుపార్టీకి రు. 5 లు విరాళం యిచ్చినారు.

చైనాకు అణు విచ్ఛేదక సాధనాలు

సంవత్సరానికిగాని లభించవని అమెరికా

వాషింగ్టన్, ఆగస్టు 28

అణు విచ్ఛేదక సాధనాల్ని నిర్మించే శక్తి చైనాకు ఒక సంవత్సరానికి గాని చేకూరదని ఒక అమెరికా అధికారి అన్నాడు అమెరికా ఆయుధాల కంట్రోలు, నిరాయుధీకరణ సంస్థ ప్రతినిధి [illegible]

చైనా కొన్ని నెలలలో అణువును ప్రేల్చగలదని అంతకుముందు ఆ అధికారి ప్రకటన చేశారు కాని ఆ ప్రకటనకు ఆయన తిరిగి వివరణ యిస్తూ చైనా ఒక సంవత్సరానికి గాని అణువు ప్రేల్చలేదని చెప్పడమే తన ఉద్దేశమని అన్నారట

ఈ అధికారి మొదటచేసిన ప్రకటనలో ఇంకా ఇలా వుంది

"చైనా కొన్ని నెల్లలో అణువును ప్రేల్చగల శక్తి సంపాదిస్తుంది అయితే అస్త్రాయుధాలు నిర్మించడానికి ఆ దేశానికి ఇంకా కొన్ని సంవత్సరాలు పట్టవచ్చు.

గతంలో సోవియట్ యూనియన్ చైనాకు చేసిన సాంకేతిక సహాయం వలనే బహుశా చైనా ఈ శక్తి సంపాదించగలిగిందని అమెరికా అధికారి ప్రకటనలో వున్నది.

శ్రీ కామినేని ఈశ్వరరావుగారికి శ్రీ హనుమాన్ వ్యాయామశాల అధ్యక్షులు శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు వెయ్యినూట పదహార్ల రూపాయల పర్సు సమర్పిస్తున్న దృశ్యం.

విజయవాడ-శ్రీ లీలామహల్‌లో
విజయవంతమైన 5 వ వారం
కొలంబియా పిక్చర్స్ చిత్రం:
నవరోన్ ఫిరంగులు
(కలర్ మరియు సినిమాస్కోప్)

ఇపుడే చూడండి-వదులుకోవద్దు!
పోటిలేని అద్భుత సాహస సన్నివేశాలతో కూడిన చిత్రం! ప్రచండ తుఫాను! నౌకా విధ్వంసము!
ఎత్తైన కొండచరియలనుండి తప్పించుకొని పారిపోవడము! రాడార్ చే పేల్చబడు ఫిరంగులు! పర్వతశిఖరాగ్రమునుండి కొట్టప్రేల్చబడి, కూలిపోవు దృశ్యం!
రోజూ 3 ఆటలు



తన సామ్రాజ్యాన్ని కన్యాకుమారి పర్యంతం విస్తరింపజేయాలనే ఆకాంక్షతో, తాను సూర్యవంశ సంజాతుడినని గర్విస్తూ - రాయలను దాసీపుత్రుడని నిందిస్తూ - మహా శూరుడైన రాయలను మట్టుపెట్టేందుకు అనేక పథకాలను వేసి చివరకు తన కుమార్తెను రాయలకిచ్చి వివాహం చేసి - ఆమెనే రాయలను [illegible] ఉద్బోధించిన ప్రతాపరుద్ర గజపతి, ప్రతాపవంతుడా?
కన్నకుమార్తె ఎడ, తండ్రి చూపవలసిన ప్రేమ ఇదేనా??
అతని దురహంకారం చివరకెట్లా పరిణమించినదో-
గౌతమీవారి
మహామంత్రి
తిమ్మరుసు
చూడండి!!!



లాభదాయకమైన లఘు పరిశ్రమ ప్రారంభించండి

"అధునాతన కుటీర పరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో లాభదాయకమైన వివిధ పరిశ్రమలు వున్నాయి ఈ పరిశ్రమలలో వున్నవారు తక్కువ లాభాలను ఆర్జిస్తున్నారు ప్రతి పరిశ్రమనుగూర్చి సంక్షిప్తమైన వివరాలు, ముడిపదార్థాలు లభించేచోట్లు, ముడిపదార్థాల కొనుగోలుకు, వాయిదాల పద్ధతిన యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం యిచ్చే సహాయం యిందులో వున్నాయి లఘుపరిశ్రమలు ప్రారంభించదలచుకున్న వ్యక్తుల సమస్యలకు తగిన పరిష్కారమార్గాలు యిందులో వున్నాయి పుటలు 878, సుమారు 300 బొమ్మలు, వెల రూ. 13. తపాలా రుసుము రూ. 1-81.

COTTAGE INDUSTRY, (V. N. 41)
P. B. 1262; Jamuna Road, Delhi-6. Phone: 229835

సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు), కొల్లగస్త రాజగోపాలరావు. ఏటుకూరి బలరామమూర్తి. విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కొల్లగస్త రాజగోపాలరావు, స్వతంత్ర అప్త ప్రింటర్సు, విజయవాడ-4